ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకాశితము — ౧౩.

శ్రీరస్తు.

శివతత్త్వసారము.

24-/9

ఇది

మల్లికార్జునపండితారాధ్యవిరచితము.

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రికనుండి
పునర్ముద్రితము.

మొదటికూర్పు ౫౦౦ ప్రతులు.

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడినది.

చెన్నపురి:
బ్రిటిష్ మాడెల్ ముద్రాక్షరశాల.

౧౯౨౨.

వెల, ౧౨ అణాలు.

All rights reserved.

విషయసూచిక.

విషయములు.	పుటలు.
1. పీఠిక	
2. ఉపోద్ఘాతము	
3. పద్యోపోద్ఘాతము	౧
4. పశుపాశపతిజ్ఞానము	౨
5. అద్వైతమతఖండనము	౩
6. జగత్కర్తృత్వవిచారము	౬
7. భవాదిశబ్దవివృతి	౭
8. జగత్కర్తృలక్షణము	౭
9. శివభక్తివివరణము	౮
10. భక్తులమహిమ	౧౦
11. శివనిర్మాల్యము	౧౭
12. శివదీక్షితుఁడు	౧౮
13. శివభక్తుఁడుకానిపతి	౧౯
14. భక్తిలేక ముక్తిలేదు	౨౦
15. బాహ్యపూజ చేయవలయును	౨౧
16. శివనిందకులం జంపవచ్చును	౨౨
17. చచ్చినశివభక్తులకుఁ బరలోకవిభూతులు వలదు	౨౩
18. శివాపచారులకు శిక్ష	౨౩
19. దక్షాధ్వరధ్వంసము	౨౪
20. ప్రళయవర్ణనము - గణాధిపుల యాటలు	౨౬
21. శివగణవర్ణనము	౨౮
22. సద్భక్తుల మహిమ	౩౦
23. తన్ను గణములలోఁ జేర్పుమని కవిప్రార్థన	౩౧
24. కొందఱుభక్తులచరిత్రము	౩౧
25. భక్తిమహిమ	౩౫
26. లఘుటీక	౩౯

పీఠిక.

ఈకావ్యము నన్నయభట్టునకు రమారమి నూఱుసంవత్సరములు తరువాతను దిక్కనసోమయాజికి రమారమి నూఱుసంవత్సరములు పూర్వమును రచింపఁబడినది గనుక యాంధ్రవాఙ్మయచరిత్రమును దెలిసికొనఁగోరువారి కుపయోగకర మగుమంచిసాధన మని యెంచి, యిది గొప్పప్రబంధము గాకపోయినను, మతసంబంధ మయిన చిన్నశతకమయినను బ్రకటించితిని. ఇదియుఁ గాక నన్నయకును దిక్కనకును నడిమికాలములోఁ బుట్టిన దని నిశ్చయముగ రచనాకాలము తెలిసినగ్రంథ మిది యొక్కటియే. ఈవిషయము ముపోద్ఘాతము నందుఁ జేయఁబడిన కవికాలనిర్ణయమునుబట్టి స్పష్టపడఁగలదు. నన్నెచోడుఁడు నీకాలమువాఁడే కావచ్చునుగాని యాతనికాల మింకను గొంతవఱకు వివాదములోనే యున్నది. కావునఁ బురాతనత్వమునందు నిది యద్వితీయము గాకపోయినను, ద్వితీయ మని చెప్పవచ్చును. అందుచే దీని నాంధ్రలోకమునకు సమర్పింప సాహసించితిని.

నాకు దొరకినప్రతి.[1]

నా కీగ్రంథము ప్రతి యొక్కటియే దొరకినది. అది నరసాపురమందలి శ్రీయుత చదువుల రామలింగయ్యగా రనుజంగమదేవర సంగ్రహములోనిది. ఇది తాటాకుగ్రంథము. ఈసంపుటములో నాలుగుగ్రంథములు గలవు. సంపుటమునందు మొత్తముమీఁద ౧౭౮ కమ్మ లున్నవి. ౧-౨ కమ్మలలోఁ జిల్లర పద్యములు కలవు. ఈపుట లీసంపుటములోనివి కా వేమో. ౩ మొదలు ౨౯ వఱకుఁ గమ్మలు లేవు. ౩౦-౬౭ వఱకు శివతత్త్వసారమును, ౬౮-౧౩౦ వఱకుఁ బాలకురికి సోమనాథకృత చతుర్వేదసార మనఁబడు బసవలింగశతకమును, ౧౩౧లో రెండవవైపును ౧౩౨-౧౭౮ వఱకును భూమికొల్త శ్లోకములును,

[1] ఈ గ్రంథమును మొదటఁ గనిపెట్టిన శ్రేయస్సు గవర్నమెంటు ఓరియంటల్ లైబ్రరి వారిది. వారి ప్రతిని జూచి దీనిని బ్రకటించుట యావశ్యక మని తలంచి తాటాకుగ్రంథమును నేను దెప్పించితిని. కొంతకాలము క్రిందట నరసాపురమునందు తహశ్శీలుదారుగా నున్న మ.రా.రా.శ్రీ. తణుకు సుబ్రహ్మణ్యము పంతులు గారిమూలమున నాకుఁ దాటాకుగ్రంథము లభించినది. వారియెడఁ గృతజ్ఞుఁడను.

౧౩౫-౧౫౫ వఱకు లింగయ్యచే రచింపఁబడిన ద్విపదసానందచరిత్రయు, ౧౫౬-౧౭౪ వఱకు భారద్వాజగోత్ర మహాదేవకుమారుఁ డైనజగ్గుభట్ట రచిత సురాభాండేశ్వర మనఁబడు యక్షగానమును గలవు. వీని కన్నిటికి లేఖకుఁడు అద్దాల వీరన్న. ౧౩౦-వ కమ్మ చివర లేఖకుఁ డిట్లు వ్రాసెను. "స్వస్తి శ్రీజయాభ్యుదయ శాలివాహన వరుషంబులు . . . . పింగళనామసంవత్సర కార్తిక బ॥౧౩ గురు॥ సర్కి ప్రతినున్న క్రమానను అద్దాల వీరన్న అనుభవసారాయమున్ను శివసారాయమున్ను, చతుర్వేదసారాయమున్ను సారత్రయమున్ను అద్దాల వీరన్న . . . . . భాద్రాయ కుమారుడు వీరన్న స్వహస్తలిఖితం॥ ఈపుస్తకం త్సదువుల రామలింగయ్యగారికి శివార్పితంగా యిచ్చి శరణుచేస్తిమి."

ఇందువలన నీసంపుటపు మొదటి ౨౯ ఆకులలోఁ బాలకురికి సోమనాథ కృతమైన యనుభవసార ముండె ననియు మన మూహింపవచ్చును. ౧౫౫-వ కమ్మలో "రౌద్రినామసంవత్సర శ్రా॥ శు ౧౫ శుక్రవారము సర్కి ప్రతినున్న క్రమానను సానందచెరిత్ర అద్దాల వీరన్న స్వహస్త లిఖితం" అనియు, సంపుటము చివర ౧౭౪-వ కమ్మలో "రౌద్రినామసంవత్సర శ్రావణశు ౧౨ శుక్ర వారాన ప్రతినున్నక్రమానను సురాభాండేశ్వరం యక్షగానం అద్దాల వీరన్న స్వహస్త లిఖితం"అనియు నున్నది.

ఈతాటాకుగ్రంథ మెప్పుడు వ్రాయఁబడినదని తెలిసికొనుటకు నిందుఁ జెప్పఁబడిన పింగళ, రౌద్రి నామసంవత్సరంబు లెప్పటివియో కనుఁగొనవలెను. పింగళనామసంవత్సరము క్రి. శ. ౧౯౧౭, ౧౮౫౭, ౧౭౯౭ లో వచ్చును. ౧౯౧౭ మిక్కిలి యాధునికము. కావున ౧౮౫౭ డో, ౧౭౯౭ డో అయి యుండవలయును. ఈగ్రంథ మిప్పటి రామలింగయ్యగారికి నీయఁబడినది కాదు. వారితాతగా రగురామలింగయ్యగారి కీయఁబడినది. తాతరామలింగయ్యగారు శుభకృత్తులో, ననఁగా ౧౮౪౨లో లింగైక్యము నొందిరి.[1] కావున నీతాటాకు ప్రతి ౧౭౯౭ లో వ్రాయఁబడిన దని తేలుచున్నది.

ఇదియుఁ గాక యీప్రతి వ్రాసిన తిథి వారములు, పై నీయఁబడినవి లెక్క వేయఁగా క్రీ. శ. ౧౭౯౭ కిఁ బింగళయు, క్రీ. శ. ౧౮౦౦ కి రౌద్రియు సరిపోవుచున్నవి; ౧౮౫౭ కి సరిపోవుట లేదు. కావున నీప్రతి రమారమి ౧౨౫ సంవత్సరముల క్రింద వ్రాయఁబడె నని మనము నిశ్చయింపవచ్చును. ఇప్పటి

---

[1] ఈ సమాచారము లిప్పటి రామలింగయ్యగా రుత్తరము వ్రాసి నాకుఁ దెల్పిరి.

రామలింగయ్యగారికి నిప్పుడు రమారమి ౮౦ సంవత్సరముల వయసున్నందున వారితాతగారు ౧౨౫ ఏండ్లక్రింద నుండియుండుట యాశ్చర్యము కాదు.

లేఖకుఁడైన అద్దాల వీరన్న సమాచార మేమియుఁ దెలియలేదు. ఈతఁడు కమసాలి యనియు, తమవంశమునకు శిష్యుఁ డనియు మాత్రము తెలియుచున్నది యని రామలింగయ్యగారు తెలిపిరి.

'సారము'ను సారాయ మనుట వలననే యీలేఖకుని పాండిత్యము తెలియుచున్నది. 'మక్షికో౽మక్షిక' యన్నసామెతకు గుఱి యైనవాఁ డగుటచే నీతని వ్రాఁత నెన్నియో తప్పులు పడినవి. అచ్చటచ్చట గ్రంథపాతములు కూడఁ గలవు. వీనిని నాకుఁ దోఁచినంతవఱకు సవరింపఁ బ్రయత్నించితిని. నాసవరణ లెవ్వియో, మూలపాఠ మెద్దియో తెలియునట్లు గ్రంథ మచ్చొత్తించితిని.

ఇది శతకమే.

ఇయ్యది చాలవఱకు 'శివా' యను మకుటముగల శతకము. కొన్ని పద్యములచివర 'రుద్రా' 'అజా' 'మహేశా' యనుసంబోధనములు కూడఁ గలవు. కొన్నిటికిఁ దుద నేసంబుద్ధియు నుండదు. ఇట్లిందుఁ గొన్ని చోటుల శతకలక్షణము కానరాకున్నను మొత్తముమీఁద నిది శతక మనియే చెప్పవచ్చును. పూర్వశైవులలో నిది శతక మనియే చెప్పఁబడుచుండెను. పండితారాధ్యచరిత్రమునందు, పాలకురికి సోమనాథుఁడు దీనిని శతకమే యనియెను.

ద్వి. శతకంబు శివతత్త్వసారము, దీప

కళికమహానాటకము, నుదాహరణ. (పర్వతప్రకరణము పుట ౩౬౯.)

ఇట్టిది యాంధ్ర భాషయందుఁ బుట్టినశతకములలో మొట్టమొదటిది యని చెప్పనగును. కావ్యములలో ద్వితీయ మైనను, శతకములలో నద్వితీయమే.

దొరకిన గ్రంథ మసంపూర్ణము.

నాకు దొరకినంతవఱకు ౮౯ కందపద్యము లీగ్రంథమునం దున్నవి. చివరిపద్యము పూర్తిగ లేదు. నాల్గవచరణములో మూఁడక్షరములు మాత్ర మున్నవి. మిగిలిన భాగము పోయినది. తాటాకుగ్రంథములోఁ బద్యముల సంఖ్యలు పెక్కుతావులఁ బొరపాటుగా వేయఁబడినందున నేనే క్రమ మైన సంఖ్యలు వేసితిని. మూలమునఁ జివరపద్యము ౯౧-వది.

ఈసంఖ్యయే సరియైన దగు నేని యిందు రెండుపద్యములు పోయిన వని యెంచవలయును. ఇందుకుఁ దరువాతిపద్యము లేవియైన నుండినయెడల లేఖకుఁడు పొరపాటున వ్రాయక యైన నుండవలయును, లేదా యంతకుఁబూర్వమే

యవిలోపించినైన నుండవలయును. గణపవరపు వేంకటకవియొక్క ప్రయోగ రత్నాకరమందును, కస్తూరిరంగకవి రంగరాట్ఛందమునందును దూరాహ్వాన ప్లుతయతికి "ఆరాధ్యదేవర శివతత్త్వసార మందలిది" యని యీక్రిందిపద్యము వ్రాయఁబడినది.

కం. ఆయతి త్రిపురాంతకదే, వా యని పిలుచుటయుఁ గటక మంతయు వినఁగాఁ
బాయక కిన్నరబ్రహ్మయు, కోయని యెలుఁగిచ్చె తొల్లి యురగాభరణా!

ఈపద్యము మాతాటాకుప్రతిలో లేదు. కావున మొదట నీశతకమున నింకను గొన్నిపద్యము లుండెననియు, నవి మనప్రతిలో లేవనియు మన మూహింపవచ్చును.

పూర్వగ్రంథముల నచ్చువేయువిధము.

పూర్వగ్రంథములను బ్రకటించువా రిదివఱకుఁ దమయిష్టానుసారము వానిని సవరించి తాము ప్రమాణములుగ గ్రహించిన వ్యాకరణాదిసూత్రము లకు ననుకూలముగ దిద్ది అచ్చువేయుచున్నారు. భారతభాగవతములను మొట్ట మొదట నచ్చువేసినవారు మొదలుకొని నేఁటివఱకు నిట్లే జరుగుచున్నది. కొంద ఱీపద్ధతి నాక్షేపించి యున్నది యున్నట్లె యచ్చొత్తింపవలయు ను గాని మనయిష్టప్రకారము దిద్దఁగూడ దని చెప్పుచున్నారు. ఇందలి యొక్కొక్క మతమునందును గొంత సత్యము లేకపో లేదు, గనుక నూతనగ్రంథమును బ్రక టించువా రీరెంటిని గ్రహింపవలయు నని నాతాత్పర్యము. అనఁగా నున్నది యున్నట్టు లచ్చు వేయవలయును. దిద్దియు నచ్చువేయవలయును. ఇందొక్కటి మానినను భాషాభివృద్ధికి భంగము కలుగు నని నేనెంచెదను. ఎట్లో చూతము:—

ఇదివఱకు గ్రంథములను బ్రకటించినవారు దిద్దినట్లు దిద్దక యున్నది యున్న ట్లచ్చువేసిన నేమిసంభవించును? అందువలనఁ జదువరులకు నర్థబోధ కాదు. మనలేఖకులు సాధారణముగ 'మక్షికకు మక్షి' (ఈఁగకునీఁగ)పద్ధతి నే వ్రాయునంతటి పండితులు గనుక వారియజ్ఞానమూలమున మూల మొకప్పుడు చెడి యేవిధమైన యర్థము నీయదు. దానిని దిద్దక యట్లె ప్రకటించిన యెడల సామాన్యపాఠకులకు నందువలన నేమి యర్థ మగును? పండితులు దిద్దుకొనియెద రందు రేమో. పండితు లెంద ఱుందురు? అట్టివారికే యాగ్రంథమువలనఁ బ్రయోజన ముండును గాని యితరుల కేమి ప్రయోజనము? కావున గ్రంథ మర్థమయి యన్వయించులాగున, సంగతి సందర్భములను బట్టి ప్రకాశకులు తమబుద్ధివైభవము నుపయోగించి, మూలమందుఁ దాము తప్పుకొనినదానిని,

దిద్దవలసినదే. ఇందు కొకయుదాహరణముఁ దీసికొందము. ఒక తాటాకు ప్రతిలో భారతమందలి యొకపద్య మిట్లున్నది:—

కం. శ్రీమదళుకవంశశా, ఖామణిమనుమార్గమురాజు కంఠీరవి ధైర్యా
మేరుధరణీధర, ణీమండనధర్మనిరతి నిత్యాభ్యుదయా. [ఆది. ౧-౧.]

ఈపద్యము నీక్రిందివిధముగ సవరించి యచ్చువేసినం గాని యెవరికి నర్థము గానేరదు:—

కం. శ్రీమచ్చళుక్యవంశశి, ఖామణి మనుమార్గరాజకంఠీరవ ధై
ర్యామరధరణీధర ధర, ణీమండన ధర్మనిరత నిత్యాభ్యుదయా.

ఇట్లర్థసందర్భమును బట్టి దిద్దవలసినది నిజమే యైన నొకప్పు డిందు మూలకముగ నర్థ మనర్థావహము కానచ్చును. దిద్దువాఁ డెంతపండితుఁ డైనను సర్వజ్ఞుఁడు కాఁజాలఁడు. అతనికి ఛందోవ్యాకరణాదివిషయములకు సంబంధించిన దురభిప్రాయము లుండవచ్చును. అతనికి నాకాలపు చరిత్ర గాని, యప్పటి వ్యవహారములు గాని, పురుషుల నామములు గాని తెలియక పోవచ్చును. ఈకారణములచే నొకప్పుడు మూలమే సరిగ నుండవచ్చును. ఈతఁడే యది తప్పని భ్రమపడి, తప్పుగ దానిని దిద్దుట సంభవించును. లేదా మూలమే తప్పయి యుండవచ్చును. అది తెలిసినయెడల దానిని నింకొకవిధముగ దిద్దుటకు వీలుండవచ్చును. కాని ప్రకాశకుఁడు మూలమును దిద్ది యచ్చువేసినందున మూల మేదియో తెలిసికొనుటకుఁ జదువరులకు వీ లుండదు. ఉన్నది యున్నట్టు లచ్చువేయకపోవుటవలనఁ గల్గునష్ట మిది. దీని కొకయుదాహరణము చూపుదును: చిత్రభారతమునం దీపద్యము లున్నవి:—

* * * *

ఇందుశేఖరపాదారవిందయుగళ, భావనాపరుఁ డంగనాపంచబాణుఁ
డతులధైర్యాభిభూతహిమాచలుండు, మానభూనాథుచిత్తాపఖానుఁడతఁడు.

* * * *

మానధనుఁడైన చిత్తాపఖానవిభుఁడు. ౬

శ్రీవీరేశలింగముపంతులుగారి గ్రంథమును బ్రకటించిన సమయమునందు "చిత్తాపఖానుఁ" డనువాఁ డొకఁడు కలఁ డని వారికిఁ దెలియదు. వారికే గాదు. ఇతరచరిత్రకారులకుఁ గూడ బాగుగఁ దెలియ దనియే చెప్పవచ్చును. ఇదియుఁగాక పద్యములోని సందర్భమును జూడఁగా నచ్చట వర్ణింపఁబడిన రాజు

హిందువుగఁ గానవచ్చుచున్నాఁడు గాని తురకవానిగఁ గానరాఁడు. ఇప్పటికిని నీతఁడు హిందువా మహమ్మదీయుఁడా యనినమాట స్పష్టముగఁ దేలలేదు. కావున వీరేశలింగముగారు 'చిత్తాపఖాను'శబ్దమును 'చిత్తాబ్జభానుఁ' డుగ దిద్ది ప్రకటించిరి. దీనివలన నేమైనది? చిత్తాపఖానుఁడనునొకతురకనవాబు హిందూ దేవాలయములకు దానధర్మములు చేయువాఁడు, మానుఁ డనుతంత్రిగలవాఁడుండె నని తెలిసికొనుటకు ౩౦ సంవత్సరములు పట్టెను.[1] శ్రీవీరేశలింగముగారు దీని నిట్లు దిద్దుట తప్పని యెవరు చెప్పఁగలరు? అప్పటివఱకుఁ దెలిసినసంగతి సందర్భము లాలోచించి యితరు లయినను నిట్లే మార్చి యుందురు. వేఱు మార్పులు, చేసినను జేయకపోయినను 'ఖాను'శబ్దము తొలఁగించియుందురనుటకు సందేహము లేదు. కావున వారు చేసినతప్పు, దిద్దుటలోఁగాదు; దిద్దిన భాగము కుండలీకరణమున నుంచియో, లేక యందుపై నొకగుర్తు పెట్టియో, పుటయడుగున మూలమందు 'చిత్తాపఖాను' అనుపాఠ మున్న దని చూపియున్నయెడల, నీఖానును మరల మనము గుర్తించుటకు నింతప్రయాసము పట్టి యుండదు.

కావునఁ బురాతనగ్రంథముల నచ్చువేయునప్పుడు రెండుమార్గముల నవలంబింపవలయును. మనకుఁ దప్పనితోఁచినవి దిద్దవలయును. గ్రంథపాతములు చేతనైనంతవఱకుఁ బూర్తిచేయవలయును. మూలములో నిట్లిట్లుండె నని యడుగు టిప్పణి (foot-note)లోఁ జూపవలయును. ఇట్లు చేసినయెడల గ్రంథము సామాన్యజనుల కుపయోగపడుటయె గాక, పూర్వచ్ఛందోవ్యాకరణశబ్దజాలచరిత్రాదులను గుఱించి శోధనలజరుపువారికి నవి యుపయోగపడును. ఇదివఱ కచ్చుపడనిగ్రంథమును క్రొత్తగా నచ్చువేయునప్పుడీపద్ధతిని దప్పక యవలంబింపవలయును. పునర్ముద్రణమునందుఁ దా ననుసరించిన ప్రతి యిట్టి దని చెప్పినఁ జాలును. ఈపద్ధతుల నన్నిటి నవలంబింప నక్కఱ లేదు. ఈగ్రంథ మచ్చువేయుటలో

మే మేర్పఱుచుకొనిన నియమములు.

౧. గ్రంథపాతములను బూరించి కుండలీకరణమునందుఁ జూపితిమి.

---

[1] వరంగల్లులో నున్న పెద్దశాసనము ప్రతియొకటి నే నిటీవలఁ జూచుట తటస్థించినందున నీచిత్తాపఖానుఁడు బైటఁ బడియెను. అంతకుఁ బూర్వము తురుష్కులచేఁ బాడుచేయఁబడిన పాంచాలీశ్వరదేవాలయమును నీతఁడు మరల బాగుచేయించె నని యాశాసనమునం దున్నది. ఇది శా. శ. ౧౧౨౫ (క్రీ. శ. ౧౨౦౩) నాఁటిది. [Epigraphical Reports 1902 iv. 108.] దీనిప్రతి మెకంజీ కలెక్షనులోఁ గూడ నున్నది. [Local Records Vol. 45.]

ఉదాహరణార్థము ౧౯౨-వ పద్యమునందు 'స్వేష్టాచారుగోచర' అని యుండఁగ 'స్వేష్టాచారు [లవాజ్ఞానస] గోచర' యని పూరించితిమి.

౨. ఛందోవ్యాకరణనియమముల ననుసరించియు నర్థసందర్భములను బట్టియు మూలమందలి పాఠము తప్పని తోఁచినపుడు దానిని దిద్ది య చ్చొత్తించితిమి. దిద్దినచోట వెంటనే యొకయంకె గుర్తిడి పుటయడుగున మూలమందలిపాఠమును గనఁబఱిచితిమి. ఉదాహరణార్థము:_ ౧౯౬-వ పద్యమునందు 'పువ్వులలోఁ బుట్టినట్టి పువ్వులు గొరయొ' యని యుండఁగ 'పువ్వులలోఁ బుట్టినట్టి ప్రువ్వులు గొ(ఱ)యే' యనిసవరించి 'ప్రువ్వులు' అను శబ్దముపై నంకెవేసి పుట యడుగున 'పువ్వులు' అని యిచ్చితిమి. దీనికర్థము మూలములో 'పువ్వులు' అనియుండఁగా మేము 'ప్రువ్వులు' అని దిద్దితి మని.

3. బండిఱా లిప్పటి కోశవ్యాకరణముల ననుసరించియే వ్రాసితిమి. కాని మూలమునందు బండిఱ లేనిచోట మే మచ్చులో దాని నుంచినయెడల నాసంగతి చదువరులకుఁ దెలియుటకై యట్టిబండిఱాలను ( ) నిట్టి చిన్నకుండలీకరణములందుఁ జూపితిమి.

౪. అఱసున్నలును మూలమునం దున్నవి లేనివి కుండలీకరణమువలనఁ దెలుపఁబడినవి. తాటాకుగ్రంథమునం దఱసున్నయు నిండుసున్నగనే వ్రాయఁబడియున్నను నిప్పటి లేఖనక్రమము ననుసరించి మేము నిండుసున్న వ్రాయక యఱసున్ననే యుంచితిమి. మూలమునందు నిండుసున్న యేది యఱసున్న యేది యని నిర్ణయించుటకు రెండుమార్గములు గలవు. (1) ఛందస్సును బట్టి (2) నిండుసున్నయైనయెడల లేఖకుఁడు దానితరువాతి యక్షరమును జడ్డగ వ్రాయును; అఱసున్నయైనయెడల దానితరువాతియక్షరము క్రింద నొత్తియఁడు. 'అమరంగ' నని వ్రాయవలసినయెడల 'అమరంగ్గ' నని వ్రాయును. 'అమరఁగ' నని వ్రాయవలసినయెడల 'అమరంగ' నని వ్రాయును.

౫. మూలమునందు పంక్తిచివరనుండు నకారపొల్లు(న్, ౯) కు బదులు 'ను' అనియు 'నూ' అనియు, లకారపొల్లు (ల్) కు బదులు 'లు' అనియు లేఖకుఁడు పెక్కుతావులలో వ్రాసెను, గాని వాని నన్నిటిని బుటక్రిందఁ జూపుట యనావశ్యకమని మేము చూపలేదు. అట్లే లేఖకుఁడు కొమ్ము క్రాసడికి బదులు పెక్కుతావుల నాంధ్రశబ్దములందు ఋకారమునే యుపయోగించెను. అనావశ్యకమని తలఁచి యీసంగతియుఁ బుటలక్రిందఁ జూపలేదు.

ఈనియమముల నన్నిటిని దప్పకుండ ననుసరించి గ్రంథము నచ్చొత్తించుటకు యత్నించితిని. అయినను మానవులకు సహజము లయిన భ్రమప్రమాదములవలనను, నీపద్ధతి నూతనమై లేఖకముద్రాపకులకు ననభ్యస్తమైనందునను గొన్నిపొరపాటు లుండిన నుండవచ్చును.

పరిషత్కార్యాలయమున మేనేజరుగా నున్న శ్రీయుత క్రొత్తపల్లి సూర్యరావుగారును, పండితులుగా నుండిన విద్వాన్ కట్టి సాంబమూర్తిశాస్త్రిగారు నీగ్రంథము నచ్చొత్తించుటలో నాకుఁ జాల సాయము చేసిరి. నామిత్రులైన శ్రీయుత ప్రభాకరశాస్త్రిగారు మొదట నీగ్రంథముయొక్క యునికియు, యోగ్యతయు నాకుఁ దెలిపి దీనిని బ్రకటించుటకు నన్నుఁ బ్రోత్సాహపఱిచిరి. వీరి యందఱియెడ నేను గృతజ్ఞుఁడను.

వేంవిలాస్, ఎగ్మూరు
దుర్మతి సం॥
కార్తీక శు. ౧౫. శా. శ. ౧౮౮౩
౧౫-౧౧-౬౧
అంగారకవారము.

కొ॥ వెం॥ లక్ష్మణరావు.

ఉపోద్ఘాతము.

౧

గ్రంథకర్తృత్వము.

"శివతత్త్వసార" మను నీశతకమునకుఁ గర్త మల్లికార్జునపండితుఁడు. ఈ విషయ మీశతకమందలి ౩౮౭-వ పద్యమువలన స్పష్టపడుచున్నది:—

కం. ఒండేమి? మల్లికార్జున, పండితుఁ డన నుండుకంటెఁ బ్రముఖులలో నె
న్నండొకొ నీయాజ్ఞోన్నతి, నుండఁగఁ గాంతు నని కోరుచుండుదు రుద్రా.

పాల్కురికి సోమనాథరచిత 'పండితారాధ్యచరిత్ర'మునకు నాయకుఁడును వీరశైవగురువును నగుమల్లికార్జునపండితారాధ్యుఁడే యీశతకమునకుఁ గర్త యని యాచరిత్రగ్రంథమువలననే తెలియుచున్నది. పండితారాధ్యచరిత్రమునందుఁ బండితునిచే 'శివతత్త్వసారము' రచింపఁబడియె నని స్పష్టముగఁ జెప్పఁబడినది:—

ఈక్షితిఁ జను పూర్వపక్షసిద్ధాంత, పక్షముల్ తత్కృర్మభాగైకపూర్వ
పక్షేతరజ్ఞానపక్షసిద్ధాంత, పక్ష వేదార్థోపపాదితపరమ
శైవాత్మకాచారసంసిద్ధి శుద్ధ, కేవలభక్తిసద్భావనోపేత
వీరమాహేశ్వరాచారమార్గాను, సారియై 'శివతత్త్వసార' సత్కృతిని
గాదె కేవలభక్తిగతిఁ బ్రతిష్ఠించి, యాదటఁ దానును నట్లె వర్తించు
చున్నవాఁ డని వెండియును బ్రశంసింప, మన్ననవేర్చిన మల్లికార్జునుఁడు.

దీక్షాప్రకరణము పుట ౫౯.*

ఆరాధ్యులవారిని శివుండు జన్మమెత్తుటకుఁ బొమ్మని స్వర్గమునుండి భూమి మీఁదికిఁ బంపినపుడే యీ 'శివతత్త్వసారము' నుపదేశించెనఁట. చూడుఁడు శివవాక్యము:—

శివమహత్త్వప్రతిష్ఠితవచస్సిద్ధి, శివతత్త్వసారసంచితకళావృద్ధి
. . . . ఒసఁగెద.

దీక్షా ప్ర. పుట ౮-౯.

---

*వరంగల్‌లోని శివధర్మవర్ధనీ రామలింగేశ్వరముద్రాక్షరశాలలో శా. శ. ౧౮౩౧ సంవత్సరమున నచ్చుపడిన పండితారాధ్యచరిత్రమును నే నుపయోగించినాను.

ఈగ్రంథము నారాధ్యులవారును, వారిశిష్యులు, నితరభక్తులును సాధారణముగ నెప్పుడును బఠించుచుండినట్లు పండితారాధ్యచరిత్రమునందుఁ బెక్కు-చోటులఁ జెప్పఁబడియున్నది:—

శివతత్త్వసారసంచితమహామహిమ, శివతత్త్వసార మన్నివకృతిఁ బొగడు
దీక్షా ప్ర. పుట ౭౨.

శతకంబు శివతత్త్వసార మాదిగను, గద్యపద్యంబులాకాంక్షఁ జదువుచును
వాద ప్ర. పుట ౧౬౩.

శతకంబు శివతత్త్వసారము దీప, కళిక మహానాటకము నుదాహరణ
. . . , అరుదొందఁ జదువుచు నంకించువారు
పర్వత ప్ర. పుట ౩౭౯.

సోమనాథునిచేతనే రచింపఁబడిన అనుభవసార మనుగ్రంథమునందును మల్లికార్జునపండితుఁ డీగ్రంథమును రచించినసంగతి స్పష్టముగఁ జెప్పఁబడినది:—

సీ. శ్రుతి 'యేకఏవరుద్రో నద్వితీయాయ తస్థే'యనుట యథార్థంబు దలఁప
అవల 'నణోరణీయాన్మహతో మహీ యా' నన నదియె యనూనపదము
పంబి 'యవాగ్గోచరం' బను 'నప్రాప్య మనసాసహ' యనుమాట నిజము
ఏదియుఁగాదనియెడు పరమేశ్వరుఁ డె యెఱుంగు నెద్ది దన్నెఱుఁగ దనెడు
ఎట్టులనుచు సంశయింపక శివతత్త్వ, సారగద్యపద్యసమితిశివుని
మహిమ తెల్పినట్టి మల్లికార్జునపండి, తయ్యగారిఁ దలఁతు ననుదినంబు.

దీనినిబట్టి చూడఁ బండితయ్య శివతత్త్వసార మనుగ్రంథమును గద్యపద్యములుగఁ జేసినట్టు కానవచ్చుచున్నది. 'గద్య' అనుపదము 'హృద్య' కు మాఱుగ లేఖకప్రమాదమునఁ బడినదేమో. అట్లుగాక 'గద్యపద్య' మన్నపాఠమే నిజ మగునేని పండితుఁడు గద్యమందును నొకశివతత్త్వసారమును రచియించి యుండును. ఇప్పుడు మనకు దొరకినది కేవలము పద్యమయము. ఇందే కొంత గద్యమున్నయెడల లేఖకుఁడు దానిని మాత్రము వ్రాయకుండునా?

శతకప్రచారము.

ఇట్లు పాలకురికి సోమనాథుఁడు శివతత్త్వసారమును బండితారాధ్యుఁడు రచించె నని చెప్పుటయే గాక యాశతకమునుండి పండితారాధ్యచరిత్రములోఁ గొన్నిపద్యముల నుదాహరించియున్నాఁడు:—

(శివతత్త్వసారమునందలి పద్యములు.)

కం. బండేమి మల్లికార్జున, పండితుఁ డననుండుకంటెఁ బ్రమథులలో నె
న్నండొకొ నీయాజ్ఞోన్నతి, నుండఁగఁగాంతునని కోరుచుండుదు రుద్రా. ౩౮౭

కం. దేవా సంసారాంబుధి, లో వెలువడఁ జేసి ప్రమథలోకం బెఱుఁగన్
నా వాఁడు వీఁడు సుండీ, నా వే నన్నుంపవే గణంబుల నడుమన్. ౩౮౬

(పండితారాధ్యచరిత్రలోని ద్విపదలు.)

ఊర్జిత ప్రమథాత్మ యెుండేమి? మల్లి, కార్జునపండితుఁ డనఁగ నిచ్చోట
నుండుటకంటె నెన్నండకో ప్రమథ, మండలిలో భవన్మహాద్జ్ఞఁ జేసి
యుండంగఁ గాంతునొకో ‘యని కోరు, చుండుదు’ నన్నట్టు లునుచఁగదయ్య
దేవయీసంసారతీవ్రదుఃఖాగ్ని, లో వెలిప్రమథాదిలోకం బెలర్ప
నా వాఁడు వీఁడు సుండీ వేఱుగాఁడు, నా వె నన్నుంపు గణంబులనడుమ.

పర్వత ప్ర. ౮౦౫

ఇంతియకాదు ఇందలి కొన్ని ప్రకరణముల సారాంశమును వీలగునంతవఱకు నిందలి శబ్దములతోడనే సోమనాథుఁడు తనగ్రంథమునందుఁ జేర్చెను. ఈవిషయము ముందు వివరముగఁ జర్చింపఁబడును.

పండితారాధ్యచరిత్రముఁ జెప్పినపాలకురికి సోమనాథుఁడు మల్లికార్జున పండితారాధ్యుల మనుమనినాఁటివాఁడు. ఈతనికాలము ౧౨-వ శతాబ్దము నకుఁ జివరను ౧౩-వ శతాబ్దారంభమునను* నగును. ఈతఁడు ‘శివతత్త్వసార’ మునందలి కందములను ద్విపదలలో వీలగునట్లుదాహరించుటఁ జూడ నప్పటి కప్పుడే యీగ్రంథము శైవులలో విశేషప్రచారముఁ జెంది యుండెననియు, దానికి నెక్కుడుగౌరవ ముండెననియుఁ జెప్పవచ్చును. పండితుని కాలము ౧౧౬౦ ప్రాంత మని వెంటనే చూపఁబోవుచున్నారము, గాన, నీశతకమున కింతవ్యాప్తి ౮౦-౫౦ సంవత్సరములలోనే వచ్చిన దని చెప్పవలెను.

ఇతరకావ్యములు.

ఈకవి ‘శివతత్త్వసారము’గాక యితరకావ్యములును రచించినట్లు కానవచ్చుచున్నది. పండితారాధ్యచరిత్రలోని యీక్రిందిద్విపదవలన నీతఁడు లింగోద్భవదేవుగద్యము, రుద్రమహిమ, గణసహస్రమాల, అమరేశ్వరాష్టకము, పర్వతవర్ణనము నను కావ్యములను రచించినట్లు మన మూహింపవచ్చును:—

ఉపయుక్తప్రసక్తి లింగోద్భవదేవు, గద్యంబు నా నొక్క గద్యంబుఁ జెప్పి
దేవదేవేశు నాదిమదివ్యలింగ, దేవు లింగోద్భవదేవు నాపుణ్యము
చోద్యతరంబుగా స్తోత్రంబు చేసి.

మహిమ ప్ర. పుట ౨౮౭.

* కర్ణాటకవిచరితె, ప్రథమసంపుట పుట 229; ఆంధ్రకవులచరిత్రము, ప్రథమభాగము, మూడవావృత్తి.

మాసుగా శ్రీరుద్రమహిమ యన్గృతిస, దానందుఁడగుశ్రీమహాదేవుమహిమ
నాయాషముగ మల్లికార్జునపండి, తారాధ్యు లాద్యులా ననఁబ్రతిష్ఠించె

వాన ప్ర. పుట ౨౮౨.

సన్నుతగణనామసంకీర్తనంబు, చెన్నారవాయారసేయంగఁ దలఁచి
యాద్యభక్తగణసహస్రనామములు, హృద్యంబుగాఁ బఠియించె నె ట్లనిన

మహి ప్ర. పుట ౨౬౭.

ఆసక్తుఁడై యమరారామపురిని, వాసుని నమరేశు వాసవాధీశు
నమరేశ్వరాష్టకంబంద గీర్తించి.

మహి ప్ర. పుట. ౨౬౯.

వారక పర్వతవర్ణన యనఁగ, మీరానతిచ్చిన చారుసత్కృతిని.

పర్వత ప్ర. పుట ౩౨౭.

ఇ వన్నియుఁ దెనుఁగున రచించెనో లేక సంస్కృతకర్ణాటభాషలలో రచించెనో కొన్ని యొకభాషలోను మఱికొన్ని యితరభాషలలోను రచించెనో చెప్పఁజాలము. ఏలయన నితఁడు కర్ణాటకమునందును గవిత్వముఁ జెప్పెను. ఈతఁడు కర్ణాటభాషలో గణసహస్రనామ, ఇష్టలింగస్తోత్ర, బసవగీత లనుగ్రంథములను రచించినట్లు చెప్పఁబడియున్నది. బసవేశ్వరుఁడు పంపిన విభూతిని ధరింపఁగనే యీతనికిఁ గన్నడము వచ్చి యందుఁ గవిత్వము చెప్పఁదొడఁగె నఁట,

పటుభక్తిఁ గర్ణాటభాష నభినించి, యటనున్న బసవదండాధీశుకడకుఁ
బుచ్చిన జంగమంబును భక్తవరులు, వచ్చి యాబసవన్న పరమహాత్త్వంబుఁ
బ్రస్తుతించుచు సమర్పణసేయ బసవ, హాస్తానుగతభూతి యందు నంతటను
గర్ణాటభావసాంగముగఁ బ్రాణేశుఁ, గర్ణాటగీతసంగతులఁ బాడుచును
మఱియును బసవన్న మహిమయు వినుచుఁ, దఱితఱి బసవయ్యఁ దలఁచి
మ్రొక్కుచును. మహిమ ప్ర. పుట ౨౯౪.

పైని పేర్కొనఁబడిన గ్రంథములుగాక యీకవి యీక్రింది గ్రంథములు పఠించె నని చెప్పఁబడియున్నది:—

గద్గదకంఠవికస్వరరసన, ముద్గతస్తవనసంయుతవాక్యుఁ డగుచు
హారలీలఁ దేలుచు హారలీలఁ దనర, హారలీలయనుకృతి హారలీలఁ బొగడు; చు;
మహిమఁ జెప్పెడుమహిమ్న స్తవంబునను, మహిమాకరునిమహామహిమకీర్తిం
మలహారణంబగుమలహణంబునను, మలహణప్రియునిద్రమలహరుఁ బొగడు;

*కర్ణాటకవిచరితె ప్రథమభాగ. ఈకవిచరిత్ర.

శ్రీమయంబైన యన్నామయంబుననని, రామయుండగుకరుణామయుఁబొగడు;
నాయతప్రీతి హలాయుధంబున హ, లాయుధప్రియుఁడ్రిశూలాయుధుఁబొగడు;
పాంచభౌతికపంచపంచేంద్రియప్ర, పంచదూరు నుతించుఁ బంచగద్దెలను;
శివతత్త్వసార మన్నివకృతిఁ బొగడు.
మహనీయమగురుద్రమహిమయన్నుతుల, మహనీయమగురుద్రమహిమఁగీర్తించు;
నలరుసంసారమాయాస్తవంబునను, అలఘుసంసారమాయాదూరుఁ బొగడు;
శంకరగీత భాస్వత్పదావళిని, శంకరుదురితభయంకరుఁ బొడు;
నానందగీతంబులనుపదంబుల స, దానందు భక్తగణానందుఁ బొగడు;
బండరు బసవన్న భవ్యగీతముల, బండరు బసవన్న ప్రాణేశుఁ బొగడు;
ప్రాక్తననూతనభవ్యగీతప్ర, సూక్తుల వెండియు భక్తాత్ముఁ బొగడు.

దీక్షా ప్ర. పుట. ౬౨.

పైద్విపదలలోఁ జెప్పఁబడిన వన్నియు నితనిచే రచింపఁబడినవి యే యని చెప్పుటకు వీలు లేదు. మహిమ్నాదులు సంస్కృతమునందలి ప్రాచీనస్తుతులు. వానినే యీతఁడు చదివె నని యర్థమో? లేక వానిని దెనిఁగించె నని యర్థమో స్పష్టముగఁ దెలియుట లేదు. ఈతనిచే రచింపఁబడిన దని స్పష్టముగఁ దెలిసిన 'శివతత్త్వసారము' ను 'బసవగీతములు' ను గూడ నిందుఁ జేరియున్నవి గనుక మిగిలినవి గూడ నీతనిచేతనే రచింపఁబడె నేమో యన్నసంశయము కలుగుచున్నది. మొత్తముమీఁదఁ బండితారాధ్యుఁడు కవి యని యాకాలమందును దరువాతికాలమందును బ్రఖ్యాతిఁ జెందె నని యీక్రిందివాక్యములవలన స్పష్టపడుచున్నది:—

వివరింప శేషునివేయునాలుకలు, శివకవి మల్లయ్యజిహ్వకు సరియె
. . . వేయేల కవిమల్లువిమలేంద్రియములు. దీక్షా ప్ర. పుట ౭౮.

శివతత్త్వసారము వెనుకఁబడుటకుఁ గారణము.

కొంతకాలమువఱకు నీగ్రంథము శైవులకు ముఖ్యమైనదిగ నుండినను పాల్కురికి సోమనాథునితరువాత దీనిప్రచారము తగ్గి క్రమక్రమముగ నిది వెనుకఁ బడెను. ఇందుకు సోమనాథుని 'పండితారాధ్యచరిత్ర' యే కారణము. 'శివతత్త్వసారము'నందలి పద్యములయొక్క సారాంశమును వీలయినంతవఱకు మూలశబ్దములతోడనే సోమనాథుఁడు తనగ్రంథమునందుఁ జేర్చెను. ఇప్పుడు మనకు దొరకినశివతత్త్వసారమందు ౪౮౫ కందపద్యములు కలవు. వీనిలోఁ గల

కొన్ని ప్రకరణములే పండితారాధ్యచరిత్రములోఁ గానవచ్చుచున్నవి. అట్టివి కొన్ని యీక్రిందఁ జూపుచున్నాను:—

శివతత్త్వసారములోని పద్యములసంఖ్య వర్ణింపఁబడినవిషయము.	పండితారాధ్యచరిత్రలోని రూపాంతరిత ద్విపద భాగము.
౨౧ - ౬౬ అద్వైతఖండనము.	పుట ౧౭౪ వాదప్రకరణమందలి వేదాంతవాదఖండనము.
౩౦౦ - ౩౧౭ దక్షాధ్వరధ్వంసము.	పుట ౨౩౩ - దక్షాధ్వరప్రశంస
౩౧౯ - ౩౫౦ ప్రళయవర్ణనము.	పుట ౨౩౬ - ౩౭ ప్రళయలీల.
౩౫౧ - ౩౭౩ శివగణముల వర్ణనము.	పుట ౨౩౭ - మహాతాండవలీల.
౩౭౪ - ౩౭౫ తనను శివగణములలోఁ జేర్చుమని కోరుట.	పుట ౪౦౫ పర్వతప్రకరణమందలి పండితుని చరమప్రార్థన.

ఆరాధ్యచరిత్రము నింకను వెదకినయెడల నందు శివతత్త్వసారమందలి పద్యముల యర్థముగల ద్విపద లింకను దొరకఁగల వని నాతాత్పర్యము. పైని జూపిన సమానభాగములలో నొక్కొకచోట సోమనాథుఁడు శివతత్త్వసారమందలి శబ్దములనే యుపయోగించి చక్కఁగ ద్విపదలుగఁ జెప్పెను. ఇందు కిదివఱకు రెండుపద్యములును వానికి సరియైనద్విపదలు నిచ్చియున్నాను. ఇచ్చట నింకఁ గొన్ని యుదాహరణము లిచ్చెదను:—

కం. కల దనఁ గానోపక లే దని, పలుకఁగ నేరక యు మూక బధిరులక్రియ ని
మ్ముల నద్వైతులు దమలోఁ, దలఁప వగతురు భువనభిన్నభావమున శివా. ౪౯

ఇందుకు సరియైన ద్విపదలు.

కలదనంగా నోపకయును లే దనియుఁ, బలుకనేరకమూకబధిరులక్రియను
బరఁగు భువనభిన్నభావంబుఁ జూచి, యౌరయంగ నద్వైతమనఁగ లావేది.

పుట ౧౭౯.

కం. నిర్వచనీయము లేక య, నిర్వచనీయంబు గలదె నిర్వచనీయా
నిర్వచనీయోత్పత్తిన, సర్వాద్వైతంబు చెడదె సర్వానందా. ౩౯

ద్వి. నెక్కొన నిర్వచనీయంబు లేక, నిక్కమనిర్వచనీయంబు గలదె?
నిర్వచనీయ మనిర్వచనీయ, మిర్వినా నద్వైత మొగి రెంటికగునె.

పుట ౧౭౭.

కం. భూతములు దర్భత్రాళ్లను, హోతల మొకలంటఁ గట్టి యూపంబులతోఁ
ప్రేతాగ్నులయాగాశ్వము, భూతేశ్వర గంగలోన బోవైచె నజా. ౩౦౩

ద్వి. తడయక నచట హోతల దర్భత్రాళ్లఁ, దొడరి యూపంబులతోడ బంధించి
యత్యాగ్రహమున నాహవనీయగార్హ, పత్యదక్షిణనామపరిమితాగ్నులను
నావృతంబైనయాగాశ్వంబుగాఁగ. పుట ౨౩౪.

కం. ససముద్రద్వీపాచల, వసువతి వడి మీఁది కెగురవైచి సనక్ష
త్రసురావాసాకాశము, వెసఁ గ్రిందికిఁ దివుచుఁ బ్రమథవిభుఁ డొకఁడు శివా. ౩౨౮

ద్వి. జలనిధి ద్వీపాంతసహితధరిత్రి, వడిమీఁది కెగురంగ వైచి యార్చుచును
మీఁదిలోకములతో మించునాకసము, రాఁదివుచు క్రిందికిఁ బ్రమథేంద్రుఁ
డొకఁడు. పుట ౨౩౮.

కం. యమమహిషశృంగములునిం, ద్రమహాగజదంతములుఁ బ్రతాపముతోడన్
సమసృష్టి దుస్సికొని నీ, ప్రమథులు దాళములు వేసి పాడుదురు శివా. ౩౩౧

ద్వి. అలరి యమేంద్రవాహనదంతశృంగ, ములు తాళములు వేయు మున్నొక్క
గణము పుట ౨౩౮.

ఈప్రకారముగ నెన్నియో యుదాహరణము లీయవచ్చును. ప్రకరణములకుఁ బ్రకరణములు సోమనాథుఁడు ద్విపదలో రూపాంతరము చేసెను. శివతత్త్వసారమునందు నొక్కొకపద్యములోఁ జెప్పఁబడిన భక్తులచరిత్రములు విపులముగను రసవంతములుగను బసవపురాణమునందును బండితారాధ్య చరిత్రమునందును ద్విపదలలో వర్ణించెను. ఇట్టికారణములచేతఁ బాలకురికి సోమనాథారాధ్యులగ్రంథములే యధికలోకప్రీతికిఁ బాత్రములై యావిషయములనే తెల్పునట్టి పండితారాధ్యుని తత్త్వసారము వెనుకఁబడెను.

ఈయొక్కగ్రంథమే కాదు. మల్లికార్జునపండితారాధ్యులవారు రచించి రన్న యితరగ్రంథములు కూడ నీకారణముచేతనే నామావశిష్టము లయ్యె నని నాతాత్పర్యము. గణసహస్రమాల, రుద్రమహిమ, లింగోద్భవదేవు గద్యము, అమరేశ్వరాష్టకము, పర్వతవర్ణనము, హరలీల, బసవమహిమ యనుకృతులు పండితయ్యగారిచే రచింపఁబడినట్లు పండితారాధ్యచరిత్రమువలననే కానవచ్చుచున్న దని పైని దెల్పితిమి. ఇం దేదియు నిప్పుడు విడిగాఁ గానరాదు. గణసహస్రమాల, రుద్రమహిమ, పర్వతవర్ణనము ననుప్రకరణములు చిన్నచిన్న కావ్యము లనఁదగినంతవి సోమనాథుని పండితారాధ్యచరిత్రమునం దున్నవి.

వీనిని మొదటఁ బండితారాధ్యులవారు రచించియుందు రనియుఁ దరువాత వానిని సోమనాథుఁడు తన గ్రంథమునందు ద్విపదగా ననువదించె ననియుఁ దోఁచుచున్నది. పండితారాధ్యచరిత్రమునకు శైవులలో నెక్కుడు ప్రచారము కలిగినందున మూలమునకుఁ బ్రచారము లేకుండఁ బోయియుండును.

కవికాలనిర్ణయము.

పండితారాధ్యుని కాలమును మన మాతనిసమకాలికుల కాలమునుబట్టి నిర్ణయింపవలయును. పాలకురికి సోమనాథుని పండితారాధ్యచరిత్రములో నతనిసమకాలికు లయినకొందఱు రాజులయొక్కయుఁ గొందఱు మంత్రుల యొక్కయుఁ బేళ్లు చెప్పఁబడినవి. వానిలో, కల్యాణమందలి బసవేశ్వరుఁడు, చందవోలులోని వెలనాటిచోళుఁడు, పానుగంటి ఉదయమానసీశుఁడు ననువారు ముఖ్యులు.

బసవేశ్వరుఁడు:—బసవేశ్వరుని భూమిపై నవతారమెత్తుటకుఁ బంపినపుడే శివుఁడు పండితునిఁగూడఁ బంపె ననియుఁ* బండితారాధ్యులవారు గుంటూరు జిల్లాలోని యమరావతిలో నుండఁగా బసవేశ్వరుని దూత లాతనియొద్దకు వచ్చి రనియుఁ దరువాతఁ బండితుఁడు బసవేశ్వరుని జూచుటకు బయలుదేఱి నైజాము రాజ్యమందలి పానుగంటిమీఁదుగా వనిపుర మనుగ్రామమునకుఁ జేరువఱకు బసవేశ్వరుఁడు కూడలి సంగమేశ్వరునిలో లింగైక్యముఁ జెందె నన్నవార్త రాఁగా మిక్కిలి విలపించె ననియుఁ జెప్పఁబడియున్నది.† కల్యాణపురమున రాజ్యముచేసిన కాలచురిరాజగుబిజ్జలునకు లింగాయితమతస్థాపకుఁ డైనబసవేశ్వరుఁడు ముఖ్యమంత్రి. బిజ్జలరాజు క్రీ. శ. ౧౧౬౦ లో రాజ్యమునకు వచ్చి ౧౧౬౭ లో బసవేశ్వరుని శిష్యులచేఁ జంపఁబడియెను. బసవేశ్వరుఁడు ౧౧౬౮ లో బిజ్జలుని కుమారునిచేఁ జంపఁబడియెను.‡ కావునఁ బండితారాధ్యుఁడు ౧౧౬౦-౭౦ ప్రాంతమువాఁ డని మనము నిశ్చయింపవచ్చును.

వెలనాటిచోడుఁడు;—పండితారాధ్యుని మఱియొకసమకాలికుఁడు వెలనాటిచోడుఁడు. పండితుఁడు సనదవోలు (చందవోలు) గ్రామమునందు వెలనాటిచోడుని సభకుఁ బోయి బౌద్ధులతో వాదించినట్టును, బౌద్ధగురువును, ఈతనిశిష్యులు చంపఁగా రా జీతనికనులు తీయించినట్టును, అందుపైఁ బండితుఁ డారాజును శపించి యమరావతికి వెడలిపోఁగా నారాజు నశించినట్టును,

---

* దీక్షాప్రకరణము పుట ౮. † మహిమాప్రకరణమందలి పండితప్రలాపము పుట ౩౦౧ మొదలయినవి చూడు. ‡ Rice; Mysore Vol. I, p. 392.

వాదప్రకరణమునందును మహిమాప్రకరణమునందును జెప్పఁబడినది.* చందవోలులో వెలనాటిరాజులు రాజ్యముచేయుట ప్రసిద్ధము. ఆ వంశమునందు, వెలనాటిచోడనామముగల రాజులు తాతమనుమ లిద్దఱుండిరి. వీరి శాసనము లనుబట్టి కాలనిర్ణయము చేయఁగా మొదటి వెలనాటిచోడుఁడు క్రీ. శ. ౧౧౧౫ మొదలు ౧౧౩౬ వఱకు రాజ్యముచేసెను. రెండవ వెలనాటిచోడుఁడు క్రీ.శ. ౧౧౬౩ మొదలు ౧౧౮౦ వఱకు రాజ్య మేలెను.† ఈ రెండవ వెలనాటిచోడరాజే తెనుఁగుదేశమందు వెలనాటిచోడఁ డన్నపేరుతో విశేషముగ ఖ్యాతిఁ గాంచెను. ఇతఁడు బసవేశ్వరునికి సమకాలీనుఁడు. కావునఁ బండితుఁ డీతని సభకే వెళ్లియుండె నని మనము నిశ్చయముగఁ దెలిసికొనవచ్చును.‡ ఈరాజు

---

* చూడుము పుటలు ౧౪౦ - ౬౭౧.

† రెండవ వెలనాటిచోడునిశాసనములు పెక్కులు గలవు. వాని నన్నిటి నుదాహరించుట యనావశ్యకము. Epigraphical Reports, Southern Circle 238 of 1893 అనునది శా. శ. ౧౦౮౫ (క్రీ. శ. ౧౧౬౩) నాఁటిది. ఇంతకుఁ బూర్వపువి యాతనిశాసనములు లేవు. చివరసంవత్సర మగు శా. శ. ౧౧౦౨ (క్రీ. శ. ౧౧౮౦) నాఁటిది Ep. Rc. 413 of 1893 అనునది. ఈమధ్యకాలపువి పెక్కుశాసనములు కలవు. వానిలో వెలనాటిరాజులవంశవృత్తమును దెలుపునట్టి Ep. Rc. C. P. 23 of 1917 అనునది ముఖ్యము. ఇది శా. శ. ౧౦౯౧ (క్రీ. శ ౧౧౬౯) నాఁటిది. అట్లే వీరివంశమును దెలుపునట్టి పిఠాపురశాసనమును (Ep. Ind. Vol. IV p. 32) వీరిచరిత్ర దెలిసికొనఁగోరువారు చూడఁదగినది. దానిని రెండవవెలనాటిచోడుని మనుమఁ డగు పృథ్వీశ్వరుని తల్లి శా. శ. ౧౧౦౭ (క్రీ.శ. ౧౧౮౫) లో వేయించినది. కాని యొక హెచ్చరిక చేయవలెను. పృథ్వీశ్వరునిశాసనమును బ్రకటించిన హుల్ష్‌గారు రెండవవెలనాటిచోడుఁడు పృథ్వీశ్వరుఁడు నొక్కఁడే యని వ్రాసిరి. ఇది పొరపాటు. వీరిద్దఱు తాతమనుమలు. రాజేంద్రచోడనామము గలరెండవచోడుఁడు గొంకనికిని సబ్బాంబికకును బుట్టినవాఁడు. (C. P. 23 of 1917) పృథ్వీశ్వరుఁడు తృతీయగొంకనికిని జయాంబికకుఁ బుట్టినవాఁడు. (జయాంబిక పిఠాపురశాసనము Ep. Ind. IV p. 32) రెండవ వెలనాటిచోడునితరువాత నాతని కుమారుఁ డైనమూఁడవగొంకఁడు బహుస్వల్పకాలము రాజ్యముచేసినట్లు కానవచ్చుచున్నది. మనుమఁడైన పృథ్వీశ్వరుఁడు ౧౧౮౫ వఱకే రాజ్యమునకు వచ్చినట్లు తోఁచుచున్నది. కేయూరబాహుచరిత్రమువలనను వెలనాటిచోడుఁడును బృథ్వీశ్వరుఁడును వేఱువేఱు పురుషు లని స్పష్టపడఁగలదు. ఇందును నొకపొరపాటు గలదు. పిఠాపురశాసనమునందు వలెఁ జోడునికొడుకు గొంకఁడు, వానికొడుకు పృథ్వీశ్వరుఁడు నని చెప్పక, చోడునికొడుకు పృథ్వీశ్వరుఁ డని చెప్పఁబడియున్నది. ఎట్లయిన నిద్దఱు నేకపురుషులు కాఁజాలరు. ఈపరస్పరవిరుద్ధములను సమన్వయించి వెలనాటిచోడులచరిత్రమును వేఱుస్వతంత్రవ్యాసమునఁ జర్చింపఁబోవుచున్నాను గాన విరమించెద.

‡ పండితుఁడు మొదటివెలనాటిచోడునికాలమునఁ గూడ నుండిన [illegible] రెండవచోడునికాలమున నుండినమాట నిశ్చయము.

గనుక తరమునకు 30 సంవత్సరముల ప్రకారము ౬౦ సంవత్సరములయంతర మెుండిన నుండవచ్చును. శా. శ. ౧౧౪౪ (క్రీ. శ. ౧౨౨౨) లో గ్రంథము రచించితి నని వ్రాసికొనిన కన్నడకవి యగుసోమరాజు పాలకురికి సోమనాథుని స్తుతించియున్నాఁడు.* ఇద్దఱు కవులును సమకాలికు లనుకొన్నను నంతకు ౬౦ ఏండ్లకుఁ బూర్వపువాఁ డగుపండితుఁడు క్రీ. శ. ౧౧౬౨-వ సంవత్సర ప్రాంతమువాఁ డగును. ఇదివఱకుఁ జేయఁబడిన కాలనిర్ణయము నియ్యది బల పఱుచుచున్నది.

శతక మెప్పుడు వ్రాసెను:—ఇట్లు పండితారాధ్యుని కాలమును నిర్ణయించి యీశతక మాతఁ డెప్పుడు నిర్మించెనో యాలోచింతము. ఈశతకమునందు బండరు బసవఁడు, మడిమెల మాచయ్య పేర్కొనఁబడిరి. బండరు బసవఁడు విష మెత్తి త్రాగి శివభక్తిమహిమచే బ్రతికె ననియు (పద్యము ౪౨౯-౪౩౦), మడి మెల మాచయ్య మడపుసేనుఁగును జంపె ననియుఁ (౪౩౬) జెప్పఁబడియున్నది. బండరు బసవఁ డనఁగా లింగాయతమతస్థాపకుఁ డైనబసవేశ్వరుఁడు నిశ్చయ ముగ విషము త్రాగి బ్రతికియుండె నని బసవపురాణమునందును గథ కలదు. (౨-వ ఆశ్వాసము). మాచయ్య చాకలివాఁడు. బసవేశ్వరుని సభలోనున్న లింగాయతభక్తుఁడు. రాజతనిమీఁదికి మదపుటేనుఁగును దోలఁగా దాని నీతఁడు చంపె నని బసవపురాణమునందుఁ గలదు. (౪-వ ఆ). ఇట్టికథలును మాహాత్మ్య ములును బసవేశ్వరుని చివరకాలమునను మరణముతరువాతను గాని బాగుగ వ్యాపించి యుండ వనుకొనుట సహజము. బసవేశ్వరుఁడు క్రీ. శ. ౧౧౬౮-వ సం॥ ప్రాంతమున లింగైక్యముఁ జెందెను. కావున నీశతక మాసంవత్సరమునకుఁ దరువాత వ్రాయఁబడియె నని యెంచవలెను.

కవిచరిత్రము.

సాధనములు:—పండితారాధ్యులవారిచరిత్ర తెలిసికొనుటకు పాల్కు రికి సోమన వ్రాసిన చరిత్రము† దప్ప నిశ్చయాత్మకమైన వేఱుసాధన మేదియుఁ

---

* నరసింహాచార్యరచిత కర్ణాటకవిచరితె, పుట ౨౭౦, ౨౯.

† పండితారాధ్యచరిత్ర మొకటి తెనుఁగునందు, నొకటి సంస్కృతమునందు, నొకటి కన్నడ మునందును గలవు. వీనిలోఁ దెలుఁగుది మొదటిది. పాలకురికి సోమనాథునిచే ౧౩-వ శతాబ్ద ప్రారంభమునందు వ్రాయఁబడినది. మిగిలినవి రెండును తెలుఁగుచరిత్రము ననుసరించి వ్రాయంబ డినవి. సంస్కృతచరిత్ర గురురాజనువానిచేతను, కన్నడచరిత్ర నీలకంఠుఁ డనువానిచేతను ౧౫-వ శతాబ్దమునందు రచింపఁబడినవి. (కర్ణాటకవిచరితె ౧ భా. పు. ౧౬౧). కావునఁ గాలమందును

గానవచ్చుటలేదు. అందయినను పండితునిచరిత్ర యత్యల్పముగను, వర్ణనములు స్తుతిస్తోత్రములు మహిమలు నితరభక్తులచరిత్రలు మొదలయినవియే యెక్కుడుగను గానవచ్చుచున్నవి. అట్టివాని నన్నిటిని వదలి యీకవికి సంబంధించిన చరిత్రభాగమును మాత్రము సంగ్రహింపఁ బ్రయత్నింతము.

గోదావరిమండలమందలి భీమేశ్వరమున భీమేశ్వరలింగమునకుఁ బురోహితుఁడు (పూజారి) అయిన భీమనపండితుఁ డీతనితండ్రి; గౌరాంబ యీతనితల్లి. వీరిది ఋగ్వేదము, గౌతమగోత్రము.* శ్రీశైలమల్లికార్జునదేవు నుపాసించిన తరువాతఁ బుట్టినందున నీతనికి మల్లికార్జునుఁ డన్నపేరు పెట్టిరి. భీమేశ్వరమునొద్దనున్న కోటిపల్లివాఁ డయిన ఆరాధ్యదేవుఁ డీతనిగురువు. ఈయారాధ్యదేవరకు అవాంతరయ్య గురువుగా నుండెను. ఆరాధ్యదేవరయొద్ద నుండి మల్లికార్జునుఁడు శైవదీక్షవహించి శైవమతరహస్యములను జక్కఁగాఁ దెలిసికొని యాచరించుచుండఁగా నచ్చటిబ్రాహ్మణులు వచ్చి యీతని శైవాచారముల నాక్షేపించిరి. ఈతఁడు వారికి విభూతిమహిమ, రుద్రాక్షమహిమ, గురుపాదోదకమహిమ, లింగార్చనమహిమ, ప్రసాదస్వీకారమహిమ బోధించి, ఘంటాకర్ణాది పురాతనభక్తుల చరిత్రలు చెప్పి వారిని మెప్పించి పంపివేసెను. వీరమాహేశ్వరాచారమార్గమును దెల్పుచు శివతత్త్వసార మనుకృతిని రచించి యందుఁ జెప్పినప్రకారము తాను నడచుకొనుచుండెను. ఎక్కుడు భక్తితో నద్భుతముగ శివపూజఁ జేయుచుండెను.

పోరంట్ల సూరసానమ్మ యనుభక్తురాలును, బెలిదేవి వేమనారాధ్యుఁడును† మఱికొందఱు జంగములును బండితునిఁ జూడవచ్చిరి. అప్పు డాతఁడు

ప్రమాణమునందును పాల్కురికి సోమనాథుని తెలుఁగుచరిత్రయే యెక్కుడు గ్రాహ్యమనుటకు సందేహము లేదు. ౧౫-వ శతాబ్దము ప్రారంభమం దున్నశ్రీనాథుఁడు సోమనాథుని ద్విపదకావ్యము ననుసరించి పద్యకావ్యము చేసెను. కాని యది యిప్పుడు కానరాదు. ఇటీవల శివపురపు రాజలింగసూరి యనునాతఁడు, ఇందలి దీక్షాప్రకరణమును 'చారిత్రదీక్షాప్రకరణమ్' అని పేరు పెట్టిసంస్కృతములో వ్రాసెను. అది యచ్చుపడినది. గురురాజకృతమయిన సంస్కృతపండితారాధ్యచరిత్రమును కన్నడార్థముతో శ్రీయుత కటిబసవప్పశాస్త్రిగారు మైసూరిలోఁ బ్రకటించిరి.

* పండితుని సూత్రము సంగతిగాని గోత్రముసంగతి గాని పండితారాధ్యచరిత్రమునందుఁ జెప్పఁబడలేదు. 'చతుర్మతనిర్ణయ'మన్న చిన్నిసంస్కృతపుస్తకమునందు నితనినిగుఱించి చెప్పుచు "ఖ్యాతో గౌతమగోత్రజో గురువరో ఋగ్వేదశాఖాన్వితః" అని చెప్పఁబడియున్నది. ఈచిన్నిపొత్తము వరంగంటి శివధర్మవర్ధనీరామలింగేశ్వరముద్రాక్షరశాలలో ముద్రింపఁబడినది. ఇది యెవ రెప్పుడు వ్రాసినది తెలియదు. ఇది యెంతవఱకుఁ బ్రమాణమో చింత్యము.

† ఈతఁడే పాల్కురికి సోమనాథుని గురువునకుఁ బితామహుఁడు.

శివపూజ చేసికొనుచున్నను జంగములు లింగరూపులే యనిన భావముగలవాఁడు గనుక శివపూజయాఁపి వారిని గారవించి జంగమపూజకూడ లింగపూజయే యని తెల్పెను. సూరసానమ్మగారు పండితునకు బసవేశ్వరుని మహిమయు నతనియొద్ద నుండిన కొందఱు భక్తుల మహిమయుఁ దెల్పెను.

సనదవోలు (చందవోలు) అను గ్రామమునందు వెలనాటిచోడుఁడనురాజు రాజ్యముచేయుచుండెను. చందవో లిప్పుడు గుంటూరుజిల్లా తెనాలితాలూకాలో నున్నది. పూర్వము వెలనాటిరాజులరాజధాని. ధనదపుర మని దానికి నామాంతరము. పండితారాధ్యుఁ డాగ్రామమునకుఁ బోయి తనమతమును బోధింపసాగెను. అచ్చటిరాజుగురువు బౌద్ధుఁడు. అతనిపేరు బౌద్ధపదపదాచార్యుఁడు. ఈతఁడు బ్రహ్మవంశజుఁడఁట.* తాను రాజునకు గురువుగా నుండఁగా నన్యమతస్థుఁ డారాజధానిలో మతబోధ చేయుటచూచి సహింపనోపక యా బౌద్ధుఁడు రాజుతోఁ జెప్పి యొక గొప్పసభచేయించి మల్లికార్జునపండితారాధ్యు నాసభకు రప్పించెను. ఆసభకు నద్వైతులు జైనులు సాంఖ్యులు చార్వాకాది నానామతములవారు వచ్చియుండిరి. పండితుఁడు బౌద్ధమతము నితరమతములను దనపాండిత్యమహిమచే ఖండించి తనమతమును స్థాపించెను. ఇంతియు కాక శివుఁడు శ్రేష్ఠుఁ డనుటకుఁ దనతల యిచ్చెద ననియు, మంటలో దుమికెద ననియుఁ జెప్పి, శివునికంటె నెక్కుడు దైవము కలఁడని యెవ్వరైనను జెప్పిన యెడల వారితల తనకాలితోఁ దన్నెద నని ప్రతిజ్ఞచేసి తనసిద్ధాంతమును నిలుపుకొనుటకై 'రుద్రమహిమ'యనుకృతిని రచించెను. అంతబౌద్ధుఁ డేమియుఁ బ్రత్యుత్తర మీయఁజాలక పండితుని నిందించెను. అందఱును వెడలిపోయిరి.

కాని బౌద్ధుఁడు పండితుని నిందించినందున నాతని శిష్యులకు మిక్కిలి కోపము వచ్చెను. 'అట్టినిందకుని జంపనియెడల నతఁడు ద్రోహికాఁడు; తామే ద్రోహులమగుదు'మని వారు తలఁచిరి. పండితుని శిష్యులలో రేమయ్య దేవయ్య లనువా రీపనికిఁ బూనుకొనిరి. సముద్రములోని† యొకలంకలో నొకబౌద్ధాలయ ముండెను. అచ్చటి కాబౌద్ధుఁడు ప్రతిదిన మొక్కఁడు వెళ్లి వచ్చుచుండును. ఆసంగతి తెలిసినవారు గావున నొకనాఁ డుదయముననే రేమయ్య దేవయ్య లాలంకకు నెవరికిఁ దెలియకుండఁ బోయి దేవుని మరుగున దాఁగి

* బ్రహ్మవంశజు బౌద్ధపదపదాచార్యు । బ్రహ్మఘ్నుఁ జంపింపఁ బాడియే యనుచు ॥
(మహిమా. పుట ౨౪౮.)

† సముద్రము చందవోలునకుఁ దొమ్మిదిమైళ్లమీఁద నున్నది.

యుండి బౌద్ధుఁడు వచ్చి బుద్ధవిగ్రహమునకుఁ జాఁగిలి మ్రొక్కునప్పుడు వానిని జంపి వికృతరూపునిఁ జేసి వెడలిపోయిరి. ఈసంగతి తెలిసి రాజు మిక్కిలి కోపించి పండితయ్యను బిలిపించి యడుగఁగా నతఁడు 'నేనే చేయించితిని; నేనే చంపించితి' నని దోషమంతయుఁ దనమీఁద మోపుకొనియెను. అంత రాజు పండితుని కనులు తీయింపఁగా నతఁడు రాజునకు శాపముపెట్టి యచ్చటినుండి శిష్యయుక్తముగా నమరావతికి వెడలి పోయెను.

చందవోలులో నున్నప్పుడే యీతఁడు "లింగోద్భవదేవగద్య" యచ్చటి దేవునిపైఁ జెప్పెను. లింగోద్భవుని దేవాలయ మిప్పటికిని జందవోలులో నున్నది.

'చందవోలుకైఫీయతు'* అను పుస్తకమునందు నీకథయే యిట్లున్నది. పండితారాధ్యుఁడు శ్రీశైలమునకుఁ బోవుచు చందవోలునకు వెళ్లి పాండీశ్వర స్వామిగుడిలో దిగెను. కొండపడమటి బుద్ధరాజునకు గురువైన బౌద్ధుఁడు బుద్ధాం అనుగ్రామమందుండెను. వాఁడు పండితుని మహిమను జూచి యోర్వ లేక పోయెను. పండితుని ప్రతిదినశివపూజలోఁ గావలసిన యొకపూజాపాత్రను బౌద్ధుని శిష్యుఁడైన బెజఁ డనువాఁ డెత్తుకొనిపోయెను. పండితుని శిష్యులు వానిని బట్టుకొని చంపిరి. ఈసమాచారము వారు తమ గురువునకుఁ దెల్ప లేదు. అంత బుద్ధరాజు పండితునివద్దకు మనుష్యులను బంపి నరహంతకున కేమి శిక్ష శాస్త్రీయ మని యడుగగా కనులు తీయుటయే తగినశిక్ష యని పండితుఁడు చెప్పెనఁట. దానిపై బుద్ధరాజు పండితుని కనులు తీయించెను. పండితుఁ డాతనికి శాపమిచ్చి యిఁకమీఁద శైవులెవరును చందవోలులోఁ దీక్షము పుచ్చుకొనఁగూడ దని నియమించి వెడలిపోయెను.

అమరావతి చేరగనే పండితుఁడు చోడునితో భాషించిన పాపంబు పోవుటకును శివనింద విన్నపాపము పోవుటకును శివభక్తుల సహస్రనామగణమాలిక పఠించెను; అమరేశ్వరాష్టకముఁ జెప్పెను.

పండితారాధ్యుఁ డమరావతిలో నుండఁగా బసవేశ్వరుఁ డతనికి భస్మము పంపెను. అచ్చటనే యాతఁడు కర్ణాటకవిత్వము చెప్పమొదలిడెను. తరువాతఁ బండితుఁడు బసవేశ్వరుని జూడవలయు నని కల్యాణపురమునకు బయలుదేరెను.

---

* స్థానికచరిత్రలు (Local Records) సంపుటము ౩౯, పుట ౪౩౩. ఇది క్రీ. శ. ౧౮౧౧ లో వ్రాయఁబడినది.

త్రోవలో సారంగేశ్వరుఁడు దేవుఁడుగాఁ గల నిడుఁగుడుము లనుచోట* తన ముఖ్యశిష్యుఁ డగు దోనయ్యగారికి నన్నయయిన పిరచాకిరాజయ్యగారిచేఁ గౌరవింపఁబడి పానుగంటికిఁ† బోయెను. అచ్చట నుదయుఁడను రాజునొద్దనున్న పింగళి గోవిందప్రధాని పండితునిభక్తుఁడు. కావున నాతనిని మిక్కిలి మర్యాదతో నెదుర్కొని తనయింటికిఁ దోడ్కొనిపోయెను. అచ్చట ధనశేశు సామయ్య అనుభక్తుఁడు కలఁడు. ఇతఁడు రాజునొద్ద స్వంతసేవకుఁడు. (ఖాసా). పండితుఁ డాగ్రామమునకు వచ్చినప్పటినుండియు నాతని భజనలోనుండి రాజసేవ సరిగఁ జేయకుండెను. అంత రాజునకుఁ గోపమువచ్చి యాతనిని బిలిపించి కోపపడఁగా, దేహముమాత్రము మీదిగాని ఆత్మ మీదికాదు; మీ దేహమును మీరు తీసికొండని గుడిశిఖరముమీఁదికెక్కి యురిపెట్టుకొని చచ్చెను. అంతఁ బండితుఁ డారాజునకు శాపముపెట్టి వెడలిపోయెను.

వనిపురములో శంకరయ్య యనుభక్తుని సపర్యలఁ గొని, కల్యాణమునకుఁ బయలుదేఱగా నంతకుఁ బూర్వ మెనిమిదిదినములక్రింద బసవేశ్వరుఁడు లింగైక్యముఁ జెందె నన్నసమాచారము త్రోవలోఁ దెలిసి పండితునకమితఖేదము కలిగి యాతఁడు బసవని బొగడుచుఁ బ్రలాపించెను.

అంతఁ బండితుఁడు శ్రీశైలపర్వతము వైపునకుఁ బోయెను. వెల్లటూరు‡ నొద్దకువచ్చి తానచటనేయుండి తన ప్రియశిష్యుఁడైన దోనయ్యను గిరిప్రదక్షిణ

---

* 'నిడుఁగుడుములు' అనునది యిప్పుడు కృష్ణాజిల్లా నందిగామతాలూకా మునగాలజమీందారిలోని ముఖ్యగ్రామమగు 'నడిగూడెము' అని నాతాత్పర్యము. 'మునమున నిడుగుడుములకు నేతెంచి। సవమలాత్ముఁడు పిరచాకిరాజయ్య! ప్రవ్యక్తభక్తి సారంగేశునంద' (మహిమ పు. ౨౯౧) అని చెప్పఁబడియున్నది. ఇప్పుడు 'నడిగూడెము' అనఁబడు గ్రామమునకు 'నడిగుడుములు' అని పూర్వములెక్కలలోఁ జేయగలదు. ఇచ్చటిదేవుఁడు సారంగేశ్వరుఁడు. ఇది యమరావతినుండి పానుగంటికిఁ బోవుత్రోవలో నున్నది.

† నైజామురాజ్యమునందు రెండుపానుగల్లు లున్నవి. ఒకటి నల్లగొండ జిల్లాలోను, వేఱొకటి మహబూబ్‌నగర్ జిల్లా, నాగర్‌కర్నూలు తాలూకాలోను కలదు. ఉదయచోడుని స్థలమును బట్టి నాగర్‌కర్నూల్ తాలూకాలోనిదే పండితుఁడు వెళ్లిన పానుగల్లని నిశ్చయింపవచ్చును. ఇంకొక పానుగల్లు (హానుగల్లు) బొంబాయిరాజధానియందు ధార్వాడుజిల్లాలోఁ గలదు.

‡ గుంటూరుజిల్లాలో రెండువెల్లటూళ్ళు కలవు. ఒకటి రేపల్లెతాలూకాలోను, ఇంకొకటి వినుకొండతాలూకాలోను. నైజామురాజ్యమున నల్లగొండజిల్లాలోఁగూడ నొకవెల్లటూరు కలదు. కాని శ్రీశైలమునకు సంబంధించినది వినుకొండతాలూకాలో నిదియే. ఇది వినుకొండనుండి శ్రీశైలమునకుఁ బోవుత్రోవను నాలుమైళ్ళ ప్రక్కగ నుండును.

ముచేసి శివరాత్రివఱకు శ్రీశైలముపైకిఁ బోయి తనవ్రతమును బూర్తిచేయుమని చెప్పి, యతనికి 'పర్వతవర్ణనము' నుడివెను. అతఁడు గిరిప్రదక్షిణముచేసి వచ్చిన తరువాతఁ బండితుఁడు తానువచ్చిన పని యైన దనియు, బసవేశ్వరుఁడును బోయెను గనుకఁ దా నుండనక్కఱలేదనియు నీశ్వరుని బ్రార్థనచేసి భార్యాపుత్రులతో వెల్లటూరులోనే లింగైక్యముఁ జెందెను.

పండితేంద్రుఁడు మరణసమయమునకు వృద్ధుఁడైనట్లు మనము తలంపవచ్చును. ఎందుకనఁగా దోనయ్యకుఁ గలలోఁ గానవచ్చిన శివుఁడు వృద్ధతాపసవేషము వేసికొనెననియు, మల్లికార్జునపండితయ్య తనకుఁ బూర్వస్నేహితుఁ డని చెప్పెననియు నున్నది.* పండితయ్య ముసలివాఁడు కానియెడల నాతని పూర్వస్నేహితుఁడ నని చెప్ప శివుఁడు ముసలివేషము వేసికొన నక్కఱలేదు. ఇదియుఁగాక తాను శ్రీపర్వత మెక్కక శిష్యునినే వెళ్లి తనవ్రతసమాప్తి చేయుమని చెప్పుట గూడఁ జూడ నాతఁ డప్పటికిఁ గడువృద్ధుఁ డై యుండునోపు నని తోఁచుచున్నది. పండితునిమరణము బసవేశ్వరుని తరువాతఁ ద్వరలోనే సంభవించె నని మన మెంచిన యెడల క్రీ.శ. ౧౧౭౦ ప్రాంత మతనిమరణకాలమని నిర్ణయించుకొనవచ్చును. అప్పటి కాతఁడు ౫౦ ఏండ్లవాఁ డని యెంచినయెడల క్రీ. శ. ౧౧౨౦ ప్రాంత మాతనిజన్మకాల మగును. ఇట్లతఁడు మొదటి వెలనాటిచోడునికాలమునను, రెండవ వెలనాటిచోడునికాలమున నుండిన నుండవచ్చును.

పండితారాధ్యసంతతి.

ఆరాధ్యులవారితరువాత వారిసంతతి యభివృద్ధియై యారాధ్యవంశములుగఁ బ్రబలెను. పండితారాధ్యులవా రన్నయింటిపేరు గలవారును వేఱింటిపేళ్లు గలవారును నగునారాధ్యులు తాము మల్లికార్జునపండితారాధ్యుని సంతతివార మని చెప్పుకొనియెదరు. కాని వీ రెవరియొద్దను మల్లికార్జునపండితుని మొదలుకొని నేఁటివఱకు వచ్చినవంశములను జూపు నెడతెగని వంశవృక్షము కానరాదు. పండితారాధ్యులవారిలో రెండువిధములు గలవు. ఒకరు మల్లికార్జునపండితుని వంశమువార మనియెదరు. వారిది గౌతమగోత్రము. మఱియొకరు శ్రీపతిపండితుని వంశమువార మనియెదరు. వారిది కౌశికసగోత్రము. మైసూరుప్రాంతమునందు నారాధ్యు లనువారు కొందఱు తాము మల్లికార్జునపండితుని వంశమువార మని చెప్పుకొనియెదరు. పండితారాధ్యచరిత్రము చివర నాతనికుమారుఁ డైన కేదారయ్యవంశమును నతనిశిష్యుఁ డైన యువటూరి

---

* 'మదనసంహరుఁడు శ్రీమల్లికార్జునుఁడు । పావనుఁడు వృద్ధతపోధనులీల
నరుగుదేరఁగ శతక్షార్థిసేయంగ । . . . .
నావుడుతపసి దోనయగారవీర । శైవలోకమున కాచార్యుండుపండి
తారాధ్యవిభుఁడు తన్నెన్నియుక్తవాఁడె । వాఁడును మేమును బూర్వస్నేహితులము.' (బస్వ.పు. ౩౦౦)

సోమనాథయ్యగారి వంశమును నీయఁబడినవి. వాని నీక్రింద నుదాహరించుచున్నాను:—

వంశవృక్షము.

(పండితారాధ్యచరిత్రమునుబట్టి)

భీమన = గౌరాంబ
- మల్లికార్జునపండితారాధ్య
  - కేదారయ్య
    - మనుపండిత
    - భీమపండిత
    - మహాదేవపండిత
    - చెన్నపండిత.

(కేదారయ్యశిష్యుఁడు) ఇవటూరు సోమనాథయ్య = భూమమ్మ
- సూరీశ్వరుఁడు
- విశ్వనాథప్ప
- సింగనమంచి.

కన్నడదేశమునందు గురుదేవుఁడను నొకకవి ౧౫-వశతాబ్దమున నుండెను. ఇతఁడు సంస్కృతమున "వీరశైవాచార" మనుగ్రంథమును వ్రాసెను. అందుఁదాను మల్లికార్జునపండితుని సంతతివాఁడ నని చెప్పుకొని యీక్రిందివంశవృక్ష మిచ్చియున్నాఁడు:—

*కోటిపల్లిదేశిక.
- భీమపండిత = గౌరాంబ
  - పండితారాధ్య
    - వీరారాధ్య
      - గురుబసవ
        - గంగాధర
        - బసవ
          - హరియార్య
          - పండితార్య
            - గురులింగ
              - గురుదేవ
              - పండితార్య
              - బసవార్య
              - జక్కారాధ్య.

* కర్ణాటకకవిచరితె, ౨-వ భా. పుట ౩౮.

ఈవంశవృక్షమునకును బసవపురాణ వంశవృక్షమునకును సంబంధము కలియుటలేదు. ఇం దేది నిజమో, రెండును నిజమో చెప్పఁజాలము. పండితున కకు కేదారయ్య, వీరారాధ్య లను నిద్దఱు కుమారు లుండిరేమో? ఉండిన యెడలఁ బండితునికిఁ దరువాత నేఁబది యఱువది సంవత్సరములకే జన్మించిన పాల్కురికి సోమనాథున కాసంగతి తెలియకుండునా?

మహిమలు.

బుద్ధుఁడు, యేసు, శంకరుఁడు, రామానుజుఁడు మొదలైన మతకర్తల చరిత్రలలోఁ జెప్పఁబడినట్లు పండితారాధ్యచరిత్రమునందును బెక్కుమహిమలు వర్ణింపఁబడినవి. తమగురువు మిగిలిన మతముల నన్నిఁటిని గెలిచె ననియు, నితరమానవులకుఁ జేతఁగాని యద్భుతకృత్యములను దనమహిమచేఁ జేసి చూపె ననియు వ్రాయుట యన్నిమతగ్రంథములందును గానవచ్చుచున్నది. అట్లే పండితారాధ్యచరిత్రమందలి మహిమలును నని గ్రహింపవలయును. వీనిని మనము నమ్మినను నమ్మకపోయినను వినుటకు వినోదకరములుగ నుండును గనుకను, నొకప్పుడు వీనినిబట్టి కొంతచరిత్రాంశము నూహించుటకు వీలుండును గనుకను వానిని సంక్షేపముగ నిచ్చుట నుదాహరించెదను.

.. ..

పండితుఁ డొకదేవుని యవతారము కాఁడు. నందికేశ్వరుఁడు భూలోకమునందు బసవేశ్వరుఁడు గాఁ బుట్టఁబోవునపుడు శివభక్తిని స్థాపించుటలో నాతనికి సాయపడుటకై శివభక్తి, నంది సర్వజ్ఞత, భృంగి నిష్ఠ, దూర్వాసాదుల శాపశక్తి, రుద్రాదిగణముల ప్రసాదైకరతి, ప్రాక్తననూతన భక్తగణముల ప్రత్యక్షముగఁ గనఁబడుమహిమ, వీరభద్రుని శౌర్యము నను నీగుణములఁ దీసికొని శివుఁ డొకమూర్తిని జేసి నీవు భూలోకమునకుఁ బోయి బ్రాహ్మణుఁడుగఁ బుట్టి శివభక్తిని వృద్ధిచేయు మని చెప్పి పంపెను.

.. ..

వెల్లగొండ మహాదేవయ్య యనుభక్తుఁడు నిద్ర మేల్కాంచి పొరపాటున శివార్చనపాత్రములఁ దన్నెను. అందుకై యాతఁడు తనపాదముల నఱికికొని శివుని కర్పించెను. పండితుఁ డదిచూచి మహాదేవయ్య యసమానశివభక్తికి మెచ్చి శివునికి దీపారాధనచేసిన నూనె రాచి యాపాదముల మరల నతికించి శివదేవయ్య యెప్పటియట్ల నడచునట్లు చేసెను. పండితారాధ్యచరిత్రము

నందుఁ జెప్పఁబడిన యీకథకు సహకారిగా 'శివతత్త్వసారము' నందు నీక్రింది పద్యము కానవచ్చుచున్నది:—

కం. మలహరుఁడు జలకమాడిన, జలములు విషములకు మందు శస్త్రవ్రణసం
కులమునకు దీపతైలము, త్రిలోచనుని భక్తులకు నతివిచిత్ర మిలన్. ౧౮౬

.. ..

వెలనాఁటిచోడుఁడు కనులు దీయించెద నని భయపెట్టినప్పుడు పండితయ్య తానె స్వయముగ గోరుగల్లుతోఁ దనకనులు తీసి పళ్లెములోఁ బెట్టఁగా నాతనికి మరలఁ గనులు వచ్చెను. ఈప్రకారము రెండుసారులు జరిగెను. నాలుగుకన్నులును బళ్లెములోఁ బెట్టఁగా రాజును సభాసదులును జూచిరి. మరల రా జాతని కనులఁ దీయింపఁగా నతఁ డాతని శపించి యమరావతి కేగి యచ్చట శివుని కరుణవలన మరలఁ గనులను బడసెను. అతనికి మూఁడవ నేత్రము గూడఁ గల్గెను.

.. ..

పైకథ యె చందవోలు కైఫీయతులో మఱియొకవిధముగ నున్నది, దాని నున్నదాని నున్నట్లిక్కడ నుదాహరించెదను:—*

«తదనంతరం తూర్పుదేశములనుంచి యీశ్వరప్రసాద అచ్చిన్నకులయినటువంటిని । అఖండితశివాచారవ్రతులయినటువంటిని । వారసకులోద్భవుయిన శ్రీమల్లికార్జునపండితారాధ్యుల వారు । శ్రీశైలప్రదక్షణోద్యుక్తులై యీమార్గాన చందవోలువచ్చి । శ్రీపాండీశ్వరస్వామివారి యొక్క ముఖమంటపములో వుండి వుండగాను శ్రీమన్మహామండలేశ్వర కొండపడుమటి బుద్ధరాజు లంగారి । గురువు । బవుధమతానుసరణశాస్త్రప్రవీణుడై । యిక్కడనె వుండినారు గనుక । మల్లికార్జున పండితారాధ్యులవారి ఔడుటను మొదలయిన పరిశపంచాది । మతద్వేషంచాతను విరోధించి । పరాజయము పరచవలెనని । ప్రసంగం చేసేసందున । యీశ్వరాంశసంభూతుడు గనుక । వారు యిచ్చిన ప్రశ్నలు పూర్వపక్షం చేసి । జయనబవుధచారవాకమతముల ఖండనచేసి । పరాజయమును పొందింపచేశిరి । గనుక తదనంతరం బవుధగురువు పరిచారకులు । తమగురువు పరాజయం విచారించి । పండితారాధ్యుల వారి । శివపూజనిష్టాగరిష్టతచూచి తన్నిష్టకు విఘ్నం† చాయదలచి పండితారాధ్యులవారి లింగార్చనకాలమందు । నిత్యం వ్రతంగానపెక్కంచె । నక్షత్రహారతి పెట్టెటనే బవుద్ధులు యీమురించి

* లోకల్ రికార్డు సంపుటము ౧౯, పుట ౪౩౩.

† నిత్యము తాము చేయవలసిన శివపూజావిధానమందు నేట్టివిఘ్నము సంభవించినను, వీరశైవులలోని శీలవ్రతస్థులు, గండకత్తెర యనుదానిని మెడకుఁ దగిలించుకొని శిరస్సు తామే నఱికికొని శివుని కర్పించుచుండిరఁట. శివపూజాద్రవ్యమగు నక్షత్రహారతి లేకపోయినయెడల నాసేవకు విఘ్నముకలుగును, పండితుఁడు మడియును నని బౌద్ధుల యభిప్రాయము.

చోరత్వంచాతను తీసుక్కుపోతూ వుండగా। పండితారాధ్యులవారి। శిష్యుడికి తెలిసి। చందవోలికి పశ్చిమపార్శ్వాంగా వెళ్లుతూవున్న। జెజ్జంణి కనుక్కుని। అత్యంతకోపంచాతను। గురుద్రవ్యం అపహరించినందున। వాండ్ని వధంచేసి। ఆనక్షత్రహారతి తీసుకొనివచ్చి గురువుకు తెలియకుండా। శివపూజా ద్రవ్యంల్లో తెచ్చివుంచినాడు। అటుపిమ్మట బవుధులు కొందరు। పండితారాధ్యులవారి దగ్గరకు వెళ్లి। అక్రమంగా జీవహింస చేసినవారికి। శాస్త్రోక్తప్రకారంగా। చయ్యతగ్గప్రాయశ్చిత్తముకు విధియేమి నిర్ణయించవలసినదో మాగురువు మిమ్మున అడిగిరమ్మన్నారు అని చెప్పినంతల్లో। యీలాగంటి పని చేయించినవారి కండ్లు తోడించడం విధి అని చెప్పి గన్కు అప్పుడు బవుధులు యీక్రమం మీ వల్లనె. జరిగిన పని। యావత్తు తెలియచేసినంతల్లో ఆయన దివ్యజ్ఞానంచేత విచారించి। యిందుకు ప్రతిహతం విచారిస్తిమా అసత్యం పలికినవారము అవుతాము। యిది అంత్రా బవుధులు చేసినకృత్యము గదా అని తెలిసి స్నానసంధ్యాద్యనుష్టానముతానుసరణశాస్త్రోక్తప్రకారం గాను। శివపూజాక్రియలు జరుపుకుని లింగోద్భవస్వామివారి యెదట కూచుండి సదాశివునియందె భక్తివుంచి। యీశ్వరుడికి తననేత్రములు తీసి। లింగోద్భవునిముందర పెట్టిన తరువాత। అతనిభక్తివిశేషం వల్ల। ఆభక్తునికి తిరిగి కంన్నులు ప్రసాదిస్తు వచ్చినంతల్లో। తనప్రభావం ప్రకటన చేసికొరకు తిరిగి కన్నులు తోడుతూ వచ్చినారూ యీప్రకారంగా ముప్పందుం పరిమితంగా కండ్లు తోడి అంత్రట పండితారాధ్యుల వారు। భవుదూ* యీప్రకారంగా విపరీతం చేశినందున కోపంవచ్చి యింతనుంచి। యీచందవోలులో లింగధారిణులైన వారికి శివపూజచయ్యడానకు హానహాని లేకపో అనిన్ని। యీపట్నం కొంతకాలముకు బస్తిగా వుండకపోననిన్ని యీబవుధులకు యీస్థలంలో జయంలేకపోవునవనిన్ని శాపంయిచ్చి అక్కడినుంచిలేచి। అగ్రామానికి దక్షిణభాగాన వునసువంటి మహాప్రభావంగ గోకర్ణేశ్వరం వెళ్లి। శివసంన్నిధ్యమందు వున్నసమయమున, గోకర్ణేశ్వరస్వామివారు। యీయనయందు కరుణించిరిల్లి। కన్నులు దయచేసినారు। గన్కు అక్కడనుంచి శ్రీశైలప్రదక్షిణం వెళ్లినారూ. పండితారాధ్యులవారి శాపంవల్లను। బవుధులు దినదినం క్షీణులై పోయిరి.'' †

.. ..

పండితుండు చందవోలునుండి వెళ్లునప్పుడు తాను రాజునెదుటం దీసిన నాలుగుకన్నులును లింగోద్భవదేవునకర్పించెను. ఆదేవుండు వానిని గ్రహించి తనమూండుకన్నులకు జత మూండుకన్నులు నింతకుం బూర్వము విష్ణుచే నొక పాదముపై నర్పింపంబడినకంటికి జతగా రెండవకాలిమీంద నొకకన్నును ధరించెను.

.. ..

పండితుండు చందవోలునుండి వెడలునప్పుడు వెలనాటిచోడుని నీక్రింది విధముగ శపించెను.

---

* లింగధారులు లింగములేనివారి నందఱను 'భవులు' అని యందురు.

† ఈకైఫీయతు ప్రజోత్పత్తినామసంవత్సర చైత్ర శు॥ ౭ సోమవారం ది ౧ సేని రా ప్రిలు అన ౧౮౧౧ సంవత్సరం దినమున వ్రాయంబడియె నని చివరనున్నది.

"ఈయసంఖ్యాత మహేశ్వరోద్ధతస, మాయతక్రోధోద్ధతానలచటుల
విరచితజ్వాలల వెలనాటిచోడ, ధరణీతలాధమేశ్వరపతంగంబు
భస్మమయ్యెడును దద్బంధులు సుతులు, విస్మయంబున నిష్ప్రభస్మమైపోదు
రని శాపమిచ్చుచు నాపండితయ్య."

ఆశాపమహిమచే నాగ్రామమునం దీక్రింద వర్ణింపఁబడిన ట్లుత్పాత
ములు పుట్టి జనులు పాఱిపోయిరి.

"పురిమహోత్పాతము లుప్పట్టంగఁదొడఁగె.
నేలగాలఁగఁజొచ్చె నింగివడ్డట్టు, చాలిమేఘంబు లాసన్నమై పర్వెఁ
బవలు చుక్కలుగానఁబడియె ధూమ్రంబు, గవిసె నెల్లెడవంటకంబులుపుచ్చె
భూకంపరావ మద్భుతమయ్యెరాత్రి, కాకకౌశికజంబుకము లర్వఁదొడఁగె
గాలిధూళియుఁబర్వెఁగడు మోరలెత్తి, తూలుచుఁబశువులుదొరలంగఁజొచ్చె
నింద్రచాపములుఖండేందుచాపములు, చంద్రార్కపరివేషజాలములొప్పెడిచె;
మనుజేశునకు నంత మంత్రివిరోధ, మును బ్రధానవిరోధమును నాప్తభటవి
రోధంబుఁ బుత్రవిరోధంబు నిరవ, రాధంబు పుట్టె నూరను మారిమసఁగె
ధరణి వెండియు మహోత్పాతముల్ పుట్టెఁ, బురిజను ల్విచ్చిరి భూమికినవధి
యదియేలతప్పెఁ దా హరగణక్షోభ, మది యేల తప్పు నాయయ్య శాపంబు?
మొన్నఁ బండితుఁడు సమున్నతిఁ బలికె, నిన్న నుత్పాతము ల్నెలకొనె నేఁడు
పుట్టె గోత్రకలహములు దమలోన, నెట్టుగా నున్నదో యింకఁ జోడనికి
సిద్ధంబు భక్తివిరుద్ధంబు ఫలము, సిద్ధింపనోపుఁ జేసేతన నట్లు
కలహంబుగా నోపుఁ గ్రందుగానోపుఁ, బ్రళయంబుగానోపుఁ బ్రజలకుఁనింకఁ
బురినున్కి యిటమీఁదబుద్ధిగాదనుచుఁ, బొరుగూళ్లకును దమపొందుపట్లకును
వారువా రిఁక నేగ వడి నొక్కనాఁడు."

కపాలాస్థిమాలలు ధరించినటువంటి భయంకరాకారము గలకంకాళము
(అస్థిపంజరము - ఎముకలగూడు) ఒకటికనుపించి కన్నులనిప్పులు రాల్చుచు
ఉమ్మపెఁద్రొక్కి త్రిశూలముతోఁ బొడిచినట్లు వెలనాటి చోడుఁ డొకదిన
మునఁ గలఁ గాంచెను. అప్పటినుండియు నాతనియుదరమున నొకగ్రంథి (గడ్డ)
పుట్టి దినదినము పెరిఁగి జైనబౌద్ధాదులును వైద్యులు నెన్నియుపాయములు
చేసినను మానక,

"ఒడవుచు నొకనాటికొకనాఁడు పుండు, వొడవుచు రంధ్రములొవ్వుచుఁజుట్టు
సెలయుచుఁ బ్రేవులు చెదరుచుముఱికి, వలుచుచువాఁచుచు వ్రయ్యుచుగూడ

గ్రుళ్లుచుఁ గదలుచుఁ గూలుచు నూర్పు, లొల్లనయార్చుచు నూడుచు రసిక
జిలజిల నెత్తురుఁ జీము గాఱుచును, విలివిలియనఁ జచ్చి విడివి చూపఱకు
నేవంగ దోపంగ నిది యెంత పెద్ద, శైవాపరాధికి సర్వపాపునకు
ఘనశివద్రోహికి ఖలునకుఁ దనకు, ననుచు నంతకుపురి కరిగెఁ జోడంపు.
అంత రాజ్యార్థమై యనిఁబోరి యతని, సంతానమెల్ల నిస్సంతానమయ్యెఁ
బాడయ్యె భూమియుఁ బండితవిభుని, యీడితశాపమహిమ్మతఁ జేసి."

మహిమా. పుట ౨౬౦.

.. ..

కన్నడభాష తనకు రావలయు నన్నకోర్కెతో నీతఁడు కల్యాణమునకు బసవేశ్వరునియొద్దకు వర్తమాన మంపెను. అంత నాతఁడు భస్మము పంపెను. దానిని ధరింపఁగనే పండితునకుఁ గన్నడభాష వచ్చెను. అతఁ డాభాషలోఁ గొన్నిగీతములను చెప్పెను.

.. ..

పానుగంటిరా జైన ఉదయావనీశుని బాధవలనఁ దనశిష్యుఁడు నామయ్య యనువాఁ డురిఁబెట్టుకొని చావఁగాఁ బండితుఁడు కోపగించి రాజునకు శాప మిచ్చి యచ్చటినుండి వెడలెను. తరువాత జరిగిన సమాచారము పండితారాధ్యచరిత్రమునం దిట్లు వ్రాయఁబడి యున్నది:—

"కాడింక నీపానుగంట నుండఁగను, హా దేవుభక్తుల కనుచుఁ గట్టలుక
మసలక పండితమల్లికార్జునుఁడు, వెసఁ దలిర్పఁగఁ బురి వెడలంగ వెనుక
నక్కజంబుగఁ బూచె నంత గల్పొన్న, కుక్కురో కుర్రని కూసెఁ గల్కోడి
పురిమహోత్పాతముల్పుట్టె వెండియును, బురముపాడగునని బుధులుగలంగ
విదితశాపోద్ధతవిలయోగ్రవహ్ని, కుదయావనీశుఁ డాహుతియయ్యెఁ బుత్ర
పౌత్రు లన్యోన్యకళత్రాభినిరతి, శత్రులై చీఁకటి చప్పరంబులను
దడయ కానురియచేఁ దనపురిజనము, లడరంగనిస్తాలమై రట్లు గూడ
సంతానమెల్ల నిస్సంతాన మయ్యె"

మహిమ. పుట ౩౦౧.

.. ..

బసవేశ్వరుఁడు తనకు దర్శనమీయకుండఁగనే మరణము నొందినందునకుఁ బండితుఁడు మిక్కిలి విలపింపఁగా నాతని ప్రాణలింగమందు బసవేశ్వరుఁ డాతనికిఁ గానిపించె నఁట.

"లింగార్చనంబుఁ జెల్లించుచుఁ జెలఁగి, మంగళారతులెత్తి మహితతదీయ
లింగగర్భమున సల్లీల నొప్పారు, భంగిగా బసవయ్య భావంబుదోఁప

కనుఁగవ హర్షకంకణములు దొరుగఁ, దనువున రోమాంచితతులు దలిర్ప
గంధరంబునను గద్గదము నెక్కొనఁగ, బంధురానందవిభ్రాంతిఁ బండితుఁడు [ను
కనువిచ్చి చూచుచుఁ గరమర్థి మ్రొక్కు, చు సుభజించుచు నభిస్తుతులు సేయుచు
ఈమూర్తి యస్మదీయేష్టలింగము మ, హామూర్తి యైన వృషాధీశమూర్తి"

శ్రీశైలమునకు వెళ్లి పర్వతము క్రిందనున్న వెల్లటూరిలో నివాసముగా నుండి శిష్యుఁడైన దోనయ్యను గిరిప్రదక్షిణము చేయఁ బంపెను. ఆతఁడు కొంతదూరము పర్వతయాత్ర చేసిన తరువాత నాతనికిఁ గలలో శివుఁడొక ముసలిజంగము వేషమునఁ గాన్పించి, యొకచెట్టెక్కించి శ్రీశైలపర్వతము మీఁద నున్నట్టియుఁ జుట్టు నున్నట్టియు క్షేత్రము లన్నియుఁ జూపి చెప్పి నీకు శ్రీగిరిప్రదక్షిణఫలము వచ్చిన దని యనుగ్రహించెను. శైవమతమునకు గురువైన పండితారాధ్యుఁడు తనకుఁ జిన్ననాఁటిస్నేహితుఁ డనియు నీతనికి యాత్రాఫలము సిద్ధించిన దని చెప్పవలసిన దనియు దోనయ్యతోఁ జెప్పెను. అంత దోనయ్య పర్వతము దిగి వెల్లటూరునకు వచ్చి పండితునితో నీసంగతి చెప్పఁగా నాతఁడు సంతోషించెను. శ్రీపర్వతము శివలింగమయముగాన వెళ్లినయెడలఁ గాళ్లతో లింగములఁ దన్నినట్లగును; వెళ్లకున్న మల్లికార్జునుని జూచుట తటస్థింపదు. అని తలఁచి తనను శివలోకమునకుఁ దీసికొని పొమ్మని శివుని బ్రార్థించెను. అంత శివలింగ మాతని నాతని భార్యాపుత్రులను దనలోఁ గలుపుకొనెను.

తెనుఁగుదేశమందు బుద్ధపూజ.

పండితారాధ్యచరిత్రయందు వెలనాటి చోడుఁడును చందవోలుకైఫీయతులోఁ గొండపడమటి బుద్ధరాజును బౌద్ధగురువుల శిష్యులనియుఁ దమగురువుల ప్రోత్సాహమువలన వారు శైవుఁడైన పండితారాధ్యుని కనులు తీయించిరనియుఁ జెప్పఁబడియున్నది. కాని, యీరాజులచే నీయఁబడిన శాసనము లన్నియు, దొరకినంతవఱకు శివకేశవుల కీయఁబడిన దానములుగ నున్నవే కాని బుద్ధున కిచ్చినవిగా లేవు. తనకుఁ బూర్వు లయిన వెలనాటిరాజు లందఱును శైవులుగ నుండిరనియు, దాను మాత్రము బౌద్ధమతము నంగీకరించితి ననియుఁ, జరమదశలోఁ జెప్పి చోడుఁడు చింతించినట్లు పండితారాధ్యచరిత్రలో నున్నది.

"ధరణీశ్వరుఁడు తమతరతరంబునను, హరుని భక్తుల కాని యన్యులు లేరు
కనియు విని యెఱుఁగని బౌద్ధమతము, దనకుఁ బ్రాప్తంబయ్యె ధర్మేతరంబు

వేదబాహ్యము ముక్తివిముఖంబు శూన్య, వాదం బగును బౌద్ధవాదం బనంగ
పాపంబు దుర్బోధ పాలైతి నింక. [మహిమా. పుట. ౨౯.

ఇట్లు వెలనాటిచోడుఁడు గాని యాతనిబావమఱఁది యగుబుద్ధరాజు గాని బౌద్ధమతావలంబు లనుటకుఁ బండితారాధ్యచరిత్రయుఁ గ్రీఁయతునుదప్ప మఱి యేయాధారము లేకపోయినను, నాకాలమందును నంతకుఁ బూర్వకాలమందును, గొంతవఱకుఁ దరువాతికాలమందును, దెలుఁగుదేశమునను విశేషముగ గుంటూరుప్రాంతమునను చందవోలువైపునను బుద్ధునిపూజ యుండెనని శాసనాదులవలన స్పష్టముగఁ దెలియుచున్నది. పూర్వకాలమందు బుద్ధునిపూజ యున్నందునకు గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకాలోని అమరావతీస్తూపమును, చందవోలుకు ౧౪-౧౫ మైళ్లదూరమున నున్న భట్టిప్రోలుస్తూపమును సాక్ష్యములు. చందవోలుభూమిలో జైనబౌద్ధుల రాగిప్రతిమలు పెక్కులు దొరకినవి.*

పండితుని కాలమునందు నాప్రాంతమున బుద్ధోపాసన కల దనుటకుఁ గొన్ని దృష్టాంతములు కలవు. బెజవాడ మల్లేశ్వరదేవాలయమునందు శా. శ. ౧౦౬౯ (క్రి.శ. ౧౧౪౭) నాఁటిశాసన మొకటి కలదు. అది మహామాండలిక భీమన అనురాజుయొక్క సంధివిగ్రహి (మంత్రి) యైన సోమనప్రెగ్గడచే వేయఁబడినది.† ఈతఁడు "ఆంధ్రధరణి పంచారామముల మహాదేవరలకు బుద్ధదేవరకును జేబ్రోలు నమ్మహాసేనునకు నుం బివపురము హుంకారశంకరికిఁ గరము రూఢికెక్కిన బెజవాడమల్లేశ్వరదేవరకు నఖండదీపములు" పెట్టించెను. అమరావతిలోఁ గోటకేతరాజు శాసన మొకటి కలదు.‡ అది శా. శ. ౧౧౦౪. క్రి.శ. (౧౧౮౨-౩) నాఁటిది. ఇందు మూలమున నారాజు బుద్ధదేవునకుఁ గొన్నిగ్రామ

* Chandavolu— ... Close by it were found buried a number of Budhist or Jain copper images now in the library at Bezwada.
Sewell's Antiquities Vol. I, App. p. iii.

† Ep. R. 295 of 1892.

‡ Ep. Ind. Vol. VI, p. 152 &c. "శ్రీమహామండలేశ్వర కోటకేతరాజులు శకవర్షములు ౧౧౦౪ గు నేంటిమాఘశుద్ధ ౧౦ గురువారమున శ్రీబుద్ధదేవరకు సుంకములోనుగా సర్వాయములతో నాచంద్రార్కముగా నిచ్చిన ఊద్లుకంచ్రడిలోని క్రంతేరు కొండపడమటిలోని మేడుకొండసూరు డొంకపట్టును. ఈధర్మము నడపనివారు పంచమహాపాతకములు చేసినవారు . . . కోటకేతరాజులు . . . దమకు ధర్మార్థముగా శ్రీబుద్ధదేవరకు నఖండవర్తిదీపంబులు రెంటికిని ఇచ్చిన ఇన్నవెడ్లు ౧౧౦ . . . శ్రీమత్కోటనృప స్సమస్తగురవే గ్రామాన్వరేన్యా న్సహస్రాన్ సంప్రాదా త్సుగతేశ్వరాయ విభుః శ్రీధాన్యసంవ్యాస్థనే."

ములు మొదలయినవి యిచ్చెను. ఇతనియుంపుడుకత్తెలును బుద్ధదేవర దేవారాధనకై కొన్ని గోటియల నొసంగిరి యని తెలియవచ్చుచున్నది.

తరువాతఁగూడ బుద్ధునిఁ దెనుఁగువారు కొంతకాలమువఱకుఁ బూజించుచుండి రనుట శా. శ. ౧౧౫౬ (క్రీ. శ. ౧౨౩౪) లోని బయ్యాంబ శాసనము వలనఁ దెలియుచున్నది.*

ఇట్లు పండితునికాలమునఁ దెనుఁగుదేశమందు బౌద్ధమతము కొంతవఱకుండె నని చెప్పవచ్చును. అది దానియంత్యదశ యనుటకు సంశయము లేదు. కాని యప్పటికి దానికిని హిందూమతమునకును ప్రబల వైర ముడిగి యవి యిప్పటిశైవవైష్ణవమతములవలె నుండె నని, యొక్కరాజే శివునకు, విష్ణువునకు, బుద్ధునకు, మఱియితరదేవతలకు దానముచేయుటఁ బట్టి యూహింపవచ్చును. కృష్ణదేవరాయాదులవలె, నిప్పటి పెక్కురాజులవలెను, దామొక సంప్రదాయపువారైనను, అనఁగాఁ దమగురువులొకమతమువారైనను, రాజులు సాధారణముగ నన్నిదేవతలకును దానధర్మము లిచ్చుచుండిరి. అట్టిదేవతలలో బుద్ధుఁడుకూడఁ బూజింపఁదగినదేవతగ నెంచఁబడుచుండెను.

ఇప్పటి స్మార్తులకు సాధారణముగ శివకేశవులు సమానులయినను, ఒకప్పుడు కొందఱకు నప్పయ్యదీక్షితులవలె శివునియందును, కొందఱకుఁ బోతనవలె విష్ణువునందును భక్తియధికమైనట్లు లప్పుడొకానొక రాజునకు బుద్ధునియందు భక్తి యెక్కుడు కల్గియుండిన నుండవచ్చును. అట్టివానికి గురువుల ప్రేరణచే మతోద్రేకము కలిగి యన్యమతద్వేషము కల్గుట వింతకాదు. అట్లె వెలనాటిచోడునకుఁగాని యతనిబావమఱదియైన బుద్ధరాజునకుఁ గాని యాకాలమందు బౌద్ధమతమునందు నెక్కుడు విశ్వాసము కలిగి, బౌద్ధగురువుల ప్రేరణచే వారు పండితుని నగౌరవించుటకు యత్నించియుండిన నుండవచ్చును.

చోడుని బావమఱదియైన బుద్ధరాజు నామమువలననే వీరివంశమునందు బుద్ధభక్తి యెక్కుడుగా నుండె నని మన మూహింపవచ్చును. చందవోలునకు సమీపమున బుద్ధవాడ యనుగ్రామము కలదఁట. అది పూర్వము బౌద్ధుల నివాసస్థానమఁట.

ఈగ్రంథమందలి మతవిషయములు.

ఆంధ్రదేశమందలి బ్రాహ్మణులలో నారాధ్యు లన్న యొకతెగ గలదు. వీరు లింగమును ధరించెదరు. ఇట్లు బ్రాహ్మణులలో లింగధారణ చేసికొను

---

* Ep. Ind. Vol. VI p. 157.

నాచారము తెలుఁగుదేశమునందుఁ దప్ప మఱియెచ్చటను లేదు.* అఱవ దేశమునందు బ్రాహ్మణులలో స్మార్తులనే శైవులందురు. అచ్చట బ్రాహ్మణేతరులలో వీరశైవులు పెక్కురు గలరు. పెక్కుమఠములును, పండారములను, గురువులును గలరు. కాని, వీరు శివాధిక్యతను బోధింతురె కాని, లింగము కట్టుకొనరు. కర్ణాటదేశమునందు బ్రాహ్మణేతరులందు మాత్రము లింగధారులు గలరు. వారిని లింగాయతు లనియెదరు. వీరిది బసవసంప్రదాయము. తెలుఁగు దేశమందలి యారాధ్యులది పండితసంప్రదాయ మనిపించుకొనును. ఈ రెండు సంప్రదాయములకును భేద మేమియన నారాధ్యులు శ్రుతిస్మృతులందుఁ ప్రమాణభావము కలవారలై, గృహ్యసంస్కారములను వేదోక్తముగ జరుపుకొనియెదరు. ఒక్కయంత్యసంస్కారమును, ప్రతిసంవత్సరము శ్రాద్ధమును నాగమోక్తముగ జరిపెదరు. జాతిని బాటించెదరు. లింగాయతులు వేదాదికములను మన్నింపరు. భక్తియె వారికిఁ ప్రధానము. తెనుఁగుదేశమందలి జంగములిట్టివారు.

జందెముతీసి, జాతివిడిచి, తనలోవచ్చి కలియవలసినదిగా బసవేశ్వరుఁడు మల్లికార్జునపండితుని గోరినట్లును, నాతఁడు "భక్తిమీఁదివలపు బ్రాహ్మ్యంబుతోఁ బొత్తుఁ బాయలేను నేను బసవలింగ" యనిప్రత్యుత్తరము పంపినట్లును జెప్పెదరు. ఈతనిచే నేర్పాటుచేయఁబడిన యాచారములనే యారాధ్యు లనుసరించుచున్నా రని యీసంప్రదాయమువారి యభిప్రాయము.

ఈగ్రంథమునందు శివాధిక్యతను గుఱించి యెక్కువగఁ జెప్పఁబడినను, లింగధారణను గుఱించి యెంతమాత్రముఁ జెప్పఁబడి యుండకపోవుట యాశ్చర్యము! ౨౨౮ మొదలు ౨౩౦ వఱకు శివదీక్షను గుఱించి చెప్పఁబడియున్నది, గాని, యదియె లింగధారణదీక్ష యని కవియొక్క యభిప్రాయ మేమో తెలియదు.

౨౧ మొదలు ౩౦ వఱకు 'పశుపాశపతి' వివేకము చెప్పఁబడినది. ఇదియె పాశుపతశైవసంప్రదాయముయొక్క ముఖ్యసిద్ధాంతము.

౩౧ మొదలు ౬౬ వఱకు నద్వైతులమాయావాదము యుక్తులచే ఖండింపఁబడినది. మాయావాదమును ఖండించుటకై రామానుజకృత శ్రీభాష్యమందును జెప్పఁబడిన, యనిర్వచనీయానుపపత్తి మొదలయినయుక్తులు

* కర్ణాటదేశమునందుఁ గూడ నారాధ్యులు గలరు. కాని వారు పూర్వము తెనుఁగుదేశము నుండి పోయినవారుగనే కానవచ్చుచున్నారు.

కొద్దిలోఁ బండితునిచే నీపద్యములందుఁ జూపఁబడినవి. ఇందువలన నీతఁడు భాష్యాదికములను జక్కఁగఁ జదివినపండితుఁ డని స్పష్టపడుచున్నది.

మాయావాదఖండనమునందు నీతఁడు విశిష్టాద్వైతులతో నేకీభవించినను, నితరవిషయములలోఁ గేవలద్వైతి. ఈతనిమతమునఁ బ్రపంచము సత్యము, నాత్మకంటె భిన్నము. జీవాత్మపరమాత్మ లొక్కటికాదు. శివునకు జీవునకుఁ బర్వతపరమాణుభేదము కలదు. భక్తితో నీశ్వరుని సేవించినఁ గాని ముక్తి లేదు. కేవలజ్ఞానమువలన ముక్తిలేదు.

కేవలయుక్తులచేఁ దనమతమును స్థాపించుటకు యత్నించినను, వేద ప్రమాణమును గూడ విడువలేదు. వేదవాక్యములు కేవల ద్వైతమునే బోధించు నని ప్రతిపాదించియున్నాఁడు (౫౩) ఇంతియ కాదు. అద్వైతపరములుగాఁ గానవచ్చెడు వాక్యములకు ద్వైతపరముగ నర్థము చెప్ప యత్నించెను. 'అద్వైతపరముగాఁ గానవచ్చెడి వాక్యము లీశ్వరుని యైశ్వర్యాద్వైతమును బోధించునేగాని, జీవశివాద్వైతమును బోధింపవు; అట్లర్థముచేయుట తప్పు. (౬౨) సర్వము శివుఁ డనఁగా, సృష్టియందలి యన్నియు నతని యధీనమని యర్థము. (౬౩)' అని యీతఁడు వాదించియున్నాఁడు. 'తత్త్వమసి'యను వాక్యమునకు మధ్వమతస్థులు 'తస్యత్వమసి'యని యర్థముచేయుట మన మెఱుఁగుదుము. పండితుఁ డీయర్థమునే యీక్రిందిపద్యమునందుఁ జెప్పెను:— *

క. జీవుఁడు శివుఁ డనువాక్యము, భావింపఁగ నైక్యమునకుఁ బ్రతిపాదకమే
జీవుం డనఁ బశుభృత్యుఁడు, గావున నీవాఁడ వేఱు గా దనుట శివా. ౪౦

కావున, నీలకంఠశివాచార్యులవారు విశిష్టాద్వైతి యైనను బండితుఁడు మాత్రము ద్వైతి యనియే చెప్పవలయును.

ఈగ్రంథమునందు శివభక్తిమహిమ యెక్కుడుగఁ జెప్పఁబడి యున్నను, నిందుఁ గొన్నివిశేషములు గలవు. భర్త శివభక్తుఁడు కానియెడల భార్య వానిని విడిచి వేయవలయును; దోషము లేదు (౨౩౧-౩౩) అనసూయ నాలాయని యనుమునిపత్ను లిట్టు చేసి శివునిచే వరములు వడసిరి. (౨౩౪) శివనింద చేయు

* మల్లికార్జునుఁడు ౧౨-వ శతాబ్దమువాఁడు. మధ్వరాయఁడు ౧౩-వ శతాబ్దమువాఁడు కావున, 'తత్త్వమసి' యను వాక్యమునకు 'తస్యత్వమసి' (వానివాఁడవు) అని యర్థముచేయుట మధ్వరాయతే పండితునియొద్దనుండియో, యీమతమువారినుండియో గ్రహించియుండును. మధ్వరాయ లనఁబడు నానందతీర్థుల కాలముకొఱకుఁ జూడుఁడి Dr. Bhandarkur's Vaishnavism &c. p. 50.

గ్రంథములఁ గాల్పవలయును. తద్గ్రంథకర్తలఁ జంపవలయును. శివనిందకుని జంపినను, నాప్రయత్నమందుఁ జచ్చినను ముక్తివచ్చును. (౨౮౭-౨౯౦.)

ఇట్లు శివనిందకులఁ జంపవచ్చునని యీగ్రంథమునందుఁ జెప్పినను, బసవపురాణమునందుఁ గొందఱు భక్తులు భవులను జంపి రన్నకథ లున్నను దరువాతి వీరశైవు లిట్టియమానుషకృత్యముల నొప్పినవారు కారు. కర్ణాటదేశమందలి యబ్రాహ్మణు లగులింగాయతు లేమిఁ దెలుఁగుదేశమందలి బ్రాహ్మణు లగునారాధ్యు లేమి ప్రభుత్వమువారిచే మిక్కిలి శాంతప్రియు లయినవారుగ నెంచఁబడుచున్నారు. కావున నీబోధ నుత్తరకాలీను లైనశైవు లంగీకరింప లే దని యే చెప్పవలయును.

శివునికొఱకు మృతినొందువానికి దినవారములు మొదలయిన ప్రేతక్రియలు చేయఁగూడదు. వానిపుత్రాదులకు సూతకము లేదు.* వాని చావు నకై యందఱును బందుగ చేసికొనవలసినది. (౨౯౧-౨౯౩.)

౨౧౪-వ పద్యము మొదలు ౨౨౨-వ పద్యమువఱకు శివనిర్మాల్యము భుజింపవచ్చుననియు, దానిని శివదీక్షితుఁడు తప్ప నితరులు భుజింపఁగూడదనియుఁ జెప్పఁబడియున్నది. ఇతరశైవగ్రంథములలోఁ గూడ నిందును గుఱించి విశేషముగఁ జర్చ యుండును. ఇందుకుఁ గారణ మేమనఁగా శివుని నైవేద్యము నిర్మాల్య మనియు, భుజింపఁగూడ దనియు స్మార్తుల యభిప్రాయము. అందుచే వారు శివాలయములలోని కొబ్బరి మొదలయిన ప్రసాదములఁగూడ భక్షింపరు. ఇట్లు శివునకు నైవేద్యము చేసినవస్తువు నన్యులు భక్షింపఁగూడ దన్న యూహ జనులకుఁ గల్గినది. దానిని ఖండనచేయుటకును, శివునకు నర్పింపనిది యేవస్తువును భక్షింపఁగూడ దని స్థాపించుటకును నీప్రకరణము వ్రాయఁబడినది. లింగధారులు లింగమునకు నైవేద్యము పెట్టనిది యేవస్తువు భుజింపరు. తుదకు మందుఁగూడ నైవేద్యము పెట్టి భుజింతురు. కొందఱికిం గొకనియమము కలదు. ఒక్కసారే కావలసినభోజనపదార్థములు వడ్డించుకొనియెదరు. రెండవసారి వడ్డించుకొనరు. నైవేద్యము పెట్టినపదార్థ మంతయు భుజింపవలయును. శివునకు నైవేద్య మైనపదార్థము లింగధారులు దప్ప యితరులు భుజింపరాదు. ఈయాచారముల కన్నింటికిని పైని చూపిన పద్యములలోని బోధయే మూలాధారము.

---

*ఆరాధ్యులలో నిప్పటికి నొకవిధముగ సూతకమును బాటింపరనియే చెప్పవచ్చును. వారు సూతకదినములలో నితరులనుండి విడిగానున్నను, ఆదినములలో సంధ్యావందన శివపూజాదికమును మానరు. ఎప్పటివలెనే చేసికొనియెదరు. స్త్రీలును రజస్వలలైన దినములలోను, బురిటిలోను శివపూజను జేసికొనియెదరు. ఇట్లేల యనియడుగ, యజ్ఞదీక్షితునకు నాశౌచము వచ్చిన యెడలఁ గర్మ విడువఁడు. అట్లే చేయవలయునని చెప్పెదరు.

భాషావిశేషములు.

ఈకావ్యము తెలుఁగువ్యాకరణము నతిక్రమింపక పూర్వకవిమార్గము నే యనుసరించి సలక్షణముగ వ్రాయఁబడినదని చెప్పవచ్చును. ఈకవికిఁ బూర్వుఁడని నిశ్చయముగఁ జెప్పుటకు వీలయినవాఁడు నన్నయయే. నన్నయ కావ్యమందలి లక్షణములు శబ్దజాలమును నీశతకమునందుఁ గానవచ్చుచున్నవి. అందువలన నాసంప్రదాయము పరంపరగా నీతనికాలమువఱకు వచ్చెనని మన మూహింపవచ్చును.

స్వల్పవిశేషములు.

ఇట్లు మొత్తముమీఁదఁ బూర్వపద్ధతి నవలంబించినను నన్నయగ్రంథము నందుఁగాని తరువాతివారగు తిక్కనాదుల గ్రంథములలోఁగాని గానరాని భాషా విశేషములు కొన్ని యిందుఁ గానవచ్చుచున్నవి.

'అనాఁడు' అనుటకు 'అన్నఁడు' (౨౬౯), 'మలహాసుఁడు' అనుటకు 'మలహా', (౪౧౪), అను మాఱురూపములు కానవచ్చుచున్నవి. పానలు (౪౬), బడరుఁడు (౨౬౦), పొసపోరు (౪౩౧-౨) అను క్రొత్తశబ్దము లున్నవి. ఇందు 'పానలు' అనునది పాలకురికి సోమనాథుని గ్రంథములందును, ఇతర శైవగ్రంథములందును గానవచ్చును. 'బడరుఁడు' నన్నెచోడుని కుమారసంభవమం దున్నది. మూఁడవది పాలకురికి సోమనాథుని గ్రంథమునందుఁ గొంచెము మాఱురూపముతో నున్నది. ఈశబ్దముల యర్థములను గుఱించి లఘుటీకఁ జూడనగును. మొత్తముమీఁద నీశబ్దములను శైవగ్రంథకర్తలే విశేషముగ వాడుచున్నట్లు కనఁబడుచున్నది. ఇంకను జిన్న విశేషములు లఘుటీకలోఁ జూడ నగును.

ప్రాసవిశేషములు.

మనపూర్వలాక్షణికు లెవ్వరును జెప్పనట్టిదియుఁ గర్ణాటభాషలో నొప్పుకొనఁబడినదియు మనపూర్వకావ్యములలో నరుదుగఁ గానవచ్చునదియు నగు నొకప్రాస మిందుఁ గానవచ్చుచున్నది. దీనిని 'వలపలగిలుకప్రాస' మనవచ్చును. ఒకసంయుక్తాక్షరమునందు మొదటిహల్లు రేఫగా నుండి రెండవది మఱియొక హల్లుగా నున్నప్పుడు నట్టిసంయుక్తాక్షరమునకును రేఫలేని రెండవయక్షరము నకును బ్రాసమైత్రి చెల్లును. ౩౧౭-వ పద్యముఁ జూడుఁడు. ఇందు, కర్మ, నిర్మాత, తమ్ములు, ఇమ్ములు అనుపదములలోని ద్వితీయాక్షరములు ప్రాసస్థానమునం దున్నవి. ౩౨౦-వ ౪౪౪-వ పద్యములలోను నిట్టిప్రాసమే కలదు. ఇది కర్ణాట సంప్రదాయము. ఇట్టిది యాంధ్రగ్రంథములలో గలదా యని విచారింపఁగా నీక్రిందిప్రయోగములు కానవచ్చినవి:—

1. క. ద్యూతక్రీడకుఁ గొండొక, నేతుఁగాం గపటమున నోర్వనిజనంబులు నా
చేతిధనమెల్లఁ గొని పరి, భూతియొనర్చినవిరక్తిపుట్టి వెడలితిఁగా.

తిక్కన విరాట. ౧-౧౯౫.

2\. ద్వి. బిజ్జలునకు వినిపింపఁగ నతఁడు, కజ్జ మెంతేనియుఁ గలదు పోరాదు.

పా. సోమనాథుఁడు, బసవపురాణము పాడ్డలదేవుకథ.

3\. భగుణాం డంతకవాహినుల్ శరహతిః భంజించున ట్లిమ్మెయిః
తగఁగా రథపత్రముల్ విఱిగి వేదండాంకురానీకముల్
నుగ్గాడం భటకోరకంబు లలరఁ నూత్నాశ్వపుష్పౌఘముల్
మ్రగ్గింతుఁ బరసైన్యపద్మవనముఁ మద్బాణవహ్నింబునన్.

నన్నెచోడ కుమారసంభవము ౧౧-౩౮.

4\. క. ఎప్పుడుఁ దప్పులు వెదకెడు, నప్పురుషునిఁ గొల్వఁగూడ దది యెట్లనినన్
సర్పంబు పడగనీడను, గప్ప వసించినవిధంబు గదరా సుమతీ.

సుమతిశతకము.

ఈ 'వలపలగిలుకప్రాసము' ఇటీవలి లాక్షణికు లొప్పినది కాదు. కావున మూలగ్రంథములలోఁ బైనిచూపినట్లు పాఠమున్నను, దాటాకులపై వ్రాయు లేఖకులును నిటీవలి పండితులును వానిని దిద్ది, నేతుఁ (నేర్తుఁ అను నర్థమందు), కజ్జము (కర్జము ను నర్థమందు,) నుగ్గాడఁ (నుగ్గుచేయు నను నర్థమందు), మర్గింతుఁ (మ్రగ్గింతున్ అను నర్థమందు), సప్పము (సర్పము ను నర్థమందు), అనునూతనశబ్దములుగ మార్చి, యివి మహాకవిప్రయోగములు గనుక నీరూపములే సాధువు లని వాదించుచున్నారు. కాని యీశబ్దముల యీవిపరీతరూపముల నంగీకరించుటకంటె వీనికన్నిఁటికిని సమానమైన వలపలగిలుక ప్రాసమాకవుల కిష్టమని తలఁచుట లాఘవము గదా? భాషలో నాయా యొక్కొక తావునఁ దప్ప నీవిపరీతరూపములకు మఱియెచ్చటను బ్రయోగము కానరాదు. 'నేతుఁ' అని విరాటపర్వమునందుఁ దప్ప భాషలో మఱియెచ్చటను గానరాదు. 'సప్ప' మని ప్రాకృతరూపము కలదుగాని యది తెనుఁగులోనికి రాలేదు. సుమతిశతకమునందుఁ దప్ప సప్ప మెచ్చట నగపడదు. ఇట్లే యితరశబ్దములను గుఱించియుఁ దెలిసికొనవలసినది. కావున నీశబ్దములవింతరూపము లాయా కవులకు సమ్మతము లని యనుకొనుటకంటెఁ బూర్వకవులకు నీకర్ణాటసంప్రదాయ మిష్టమని యెంచుట మంచిది. కాని చెవులకు నింపుగ లేనందునఁ గ్రమముగఁ ద్యజింపఁబడి యుండవచ్చును.

పండితమతము.

సంస్కృతపండితారాధ్యచరిత్రమును గర్ణాటభాషాంతరముతో మైసూరు నందుఁ బ్రకటించిన శ్రీయుత కఱిబసవశాస్త్రిగారు పీఠికలో నిప్పుడు గుత్తిలో నున్న జంగమమఠమే పరంపరాగత మైనమల్లికార్జునపండితారాధ్యుని మఠమనియు, దానిని భిక్షావృత్తిమఠ మని కూడ ననియెద రనియు వ్రాసియున్నారు. కాని వా రందుకు నేమియు నాధారములు చూపియుండలేదు.

పండితారాధ్యుని మతము జంగమమత మెప్పటికిని గానేర దని నాతాత్పర్యము. ఏలయన మల్లికార్జునుఁడు బ్రాహ్మణత్వము వదలినవాఁడును గాఁడు, సన్న్యాసము పుచ్చుకొనినవాఁడును గాఁడు. జంగమమతమునకు నీరెండును నవశ్యకములు. పండితుని శివతత్త్వసారమువలన నాతనికి వేదప్రామాణ్యమునందు దృఢవిశ్వాసము కల దనియు, బ్రాహ్మణులయెడ భక్తి గల దనియు స్పష్టపడఁగలదు. ఈగ్రంథమందలి ౧౮, ౧౯, ౨౦, ౨౮, ౩౨, ౩౩, ౪౩, ౪౮, ౬౨, ౬౩, ౬౪, ౭౩, ౧౦౦, ౧౦౧, ౧౧౮-వ సంఖ్యలు గలపద్యములఁ జూడనగును. "భక్తిహీఁదివలపు బ్రాహ్మ్యంబుతోఁ బొత్తుఁ బాయలేను నేను బసవలింగ" యన్నయర్థ మీశతకమునందుఁ బాగుగఁ గనఁబడుచున్నది. కవి శివభక్తిమహిమయు వర్ణించియున్నాఁడు. వేదముల ప్రామాణ్యము నంగీకరించి యున్నాఁడు. ఇఁక నీతఁడు లింగైక్యముఁ జెందువఱకును గృహస్థుఁడుగ నుండెనే గాని సన్న్యాసి కాఁ డనినవిషయము పండితారాధ్యచరిత్రమువలననే స్పష్టము. ఈతఁడు వెల్లటూరిలో భార్యాపుత్రాదులతోఁ గూడ శివునిలింగమునందుఁ బ్రవేశించె నని పండితారాధ్యచరిత్రము నందునున్నది. కావున నీతఁడు చివరవఱకు గృహస్థధర్మమునే యనుసరించుచుండె ననుట స్పష్టము. ఇంతియకాదీతనికి జుట్టు జందెము తీసి సన్న్యాసియగుట కిష్టములేకయుండె నని ౪౮-వ పద్యమువలన స్పష్టము. అందు సన్న్యాసులను 'గతశిఖాగాయత్రీయజ్ఞోపవీతనాస్తికులు' అని నిందించియున్నాఁడు.

ఇదియుఁగాక, యీతనితరువాత నీతనిమతమును వ్యాప్తిచేసిన వారిది గృహస్థపీఠమే గాని సన్న్యాసపీఠము కా దనియు, నాపీఠస్థులు పండితునికుమారుఁడైన కేదారయ్యయొక్కయు, శిష్యుఁడైన దోనయ్యయొక్కయు సంతతివారనియు స్పష్టముగఁ జెప్పఁబడియున్నది. కావున భిక్షావృత్తిమత మనఁబడు జంగమమతమునకును బండితమతమునకును సంబంధము లేనట్టు స్పష్టపడుచున్నది.

శ్రీశైలముమీఁద ౧౪-వశతాబ్దమునందు భిక్షావృత్తిమత మొకటి యుండెనని శాసనములవలనను శ్రీనాథుని శివరాత్రిమాహాత్మ్యము వలనను మనమెఱుఁగుదుము. శ్రీనాథుఁడు తనగ్రంథమును భిక్షావృత్తియతీంద్రుని యనుజ్ఞ ననుసరించి యతనిశిష్యునికంకితముగ వ్రాసెను. ఈకవియే పండితారాధ్యచరిత్రమును బద్యకావ్యముగ రచించె నన్నమాట మనము మఱచిపోరాదు. కావునఁ బండితారాధ్యులకును భిక్షావృత్తిమతమునకును నేవిధమైన సంబంధ మున్నను శ్రీనాథుఁడు తనశివరాత్రిమాహాత్మ్యమునందుఁ జెప్పియుండును. అట్లాతఁడు చెప్పియుండ లేదు.

కొ॥ వేం॥ లక్ష్మణరావు.

శ్రీరస్తు.

శివతత్త్వసారము.

కందపద్యములు.

—o✿o—

ఉపోద్ఘాతము.*

శ్రీపతివాక్పతిముఖ్య[1]మ, హాపురుషులు [2]నెఱుఁగ నోప రతివాఙ్మనస
వ్యాపార మైననీనిజ, రూపము నే నెట్టి దని [3]నిరూపింతు శివా. ౧

[4]ఒందంగ శివునితత్త్వం, [5]బందఁగ విజ్ఞాన మేక మజ మఖచర మా
నందం బనియెడుఁగాని య, నిందితముగ నిట్టి దనఁగ నేరవు [6]శ్రుతులున్.

ఇది గా దది గా దనియెడి, మొదలఁ బృథివ్యాదు లయినమూర్తుల నెల్లం
జదువుచు శివు ని న్నె(ఱు)ఁగక, వెదకుచునున్నవి సమస్త [7]వేదాంతములున్. ౪

వా దేమి యనంతా వై, వేదా యనువేదములును [8]వివిధ విధములన్
వాదిడి వెదకెడి నన్నమ, హా [9]దేవా ని న్నెఱుంగ [10]నన్యులతలమే.

నీమూర్త్యాత్మల నీ పని, ప్రేమముతోఁ గొలుతు రెంతపెద్దలు నీత
త్త్వామేయరూప మె(ఱు)ఁగుట, సామాన్యము [11]గామిఁ జేసి సర్వానందా. ౬

హరిసరసిజభవు లాదిగఁ, బరమమునీంద్రులకు నె(ఱు)ఁగభర మగునీదు
ర్భరభూరిమహిమ వొగడఁగ, నరు లెంతటివా రనాథనాథ మహేశా. ౭

స్తుతి నిజగుణకథనమునకు, నతిశయగుణకథన [12]మందు రన్నిజగుణసం
గతి ము న్నె(ఱు)ఁగక శివ భవ, దతిశయగుణకీర్తి సేయ నలవియె రుద్రా.

స్తుతియును నిందయు లోక, త్రితయంబున నీకు [13]లేమి తెల్లం బగుటన్
మతిఁ దమకుఁ గృతార్థత్వ, ప్రతిపత్తికి మిమ్ము జనులు [14]ప్రణుతింతు రజా.

ఓడక నినుఁ బొగడఁగ నా, యీడగుఁ గాదని తలంప కే [15]వేదుఱనై
చూడవె పొగడెద[16]నని యెద, వేడుక కారణముగాఁగ వె[ఱ]వకరుద్రా.

* ఉపోద్ఘాతము మొదలయినశీర్షికలు (headings) మూలమందు లేవు. విషయబోధ సులభముగ నగుటకై మాచే చేర్పఁబడినవి.

1. ము. 2. నెరఁగ. 3. నిరూపంబు. 4. ఒంద్దంగ్గ శివునితత్వం. అంతటను 'తత్వ' శబ్దమిట్లే ద్విత్వశూన్యముగానున్నది. 5. బంద్దంగ. 6. శ్రుతులునూ. 7. వేదాన్తములూ. 8. యువిధవిరములన్. 9. దేవాయని న్నెరుంగక. 10. నన్యులంటలమే. 11. గాంగం జేసి. 12. మంద్రుఅన్నిజ. 13. లేమిందెల్లం. 14. బ్రణుతింతు. 15. వేదురనై. 16. ననియెడు.

నే నొకనికృష్టమనుజుఁడ, మానసవచనాతిదూర [1]మహనీయమహ
త్త్వానంద నిన్నుఁ బొగడఁగ, నే నెంతటివాఁడ సురమునీంద్ర వరేణ్యా.
పన్నగ లజ్జింపక శివ, ని న్నేఁ బొగడెద ననంగ నేర్తునె దేవా
విన్నపము వినుము సకలజ, గన్నాథ యనాథనాథ కరుణాంబునిధీ. ౧౧
దురితహర మనియు శుభముఖు, దొరకొను ననియును దలంచి దురితారి భవ
చ్చరణాబ్జభక్తిలలనా, పరవశభావమున నిన్నుఁ బ్రణుతింతు శివా. ౧౨
గతదేహేంద్రియ [2]నిత్య, స్వతంత్ర సర్వజ్ఞ విమల సర్వగతైకా
ప్రతిమసదానందాత్మక, మతిసూక్ష్మము నీస్వరూప మతిలోక శివా. ౧౩
సర్వేశ్వర షట్త్రింశ, త్పర్వోపరిగతజగత్ప్రభవహేతుజగ
న్నిర్వాణసోమరూప మ, ఖర్వమహత్త్వంబుఁ బొగడఁ గడు నరిది శివా.
సరసిజభవసరసిరుహా, దరులకు నటమీఁదిమూఁడు దా [3]నధికము ము
వ్వురు నియమకాదు లవ్వా, రరిదిజగత్కర్త లాఘ్యు లతి [4]మహిము లజా.
శ్రీమత్సదాశివేశ్వర, నామ భవద్ధామముల మనంబునఁ దలఁపం
గా మ(జ్రీ) వాక్కునఁ [5]బొగడం, గా మా కలవియె సమస్తకామాతీతా.
సర్వేశ్వర కావున భవ, దర్వాచీనస్వరూపుఁ డనఁదగు[శ్రీ]మ
త్పర్వతపుత్రీపతి మ, ద్గర్వభవము శక్తి[కొలఁదిఁ] గీర్తింతు శివా. ౧౭
జయ మగు వేదంబులకును, జయ మగుఁ బంచాక్షరికిని జయమగు నిటలా
త్రయ మగుభసితంబునకును, జయమగు మాహేశ్వరులకు సంతతము శివా.
జయ మగు శివమార్గమునకు, జయ మగు శివసంహితలకు జయమగుఁ గ్రీడా
మయు లగుప్రమథగణములకు, జయమగు వేదాదిధర్మచరితులకు శివా. ౧౯
శివ మగు ధార్మికనృపులకు, శివ మగు గోబ్రాహ్మణులకు శివమగు మఱియున్
శివనిందావిరహితు లగు, భువనత్రయజనుల కెల్లఁ బుణ్యంబు హరా. ౨౦

పశుపాశపతిజ్ఞానము

జ్ఞానము పశుపాశపతి, జ్ఞానమ [6]యని యెల్లె(ఱు)ంగఁ జాలనిజడు ల
జ్ఞానులు వారల తత్త్వ, జ్ఞానము లజ్ఞానములు విచారింప శివా. ౨౧
పతి రుద్రుఁడు పశువుల కని, శ్రుతి చెప్పుచునునికిఁ జేసి రుద్రుఁడు పతి త
క్కితరులు పశువులు పొమ్మని, మతిలో నె(ఱ)ఁగితి శ్రుతిప్రమాణమున శివా.

1. మహనియ్యమహాత్వా. 2. నిత్యా. 3. నధికములు. 4. మహిము. 5. బొగడఁగ మాకలవియె. 6. యని.

పూని యతద్గుణసంవి, జ్ఞానబహువ్రీహి మాన్పఁ జనుదెంచిన [1]యణ్
మానితషష్ఠీతత్పురు, షానూనసమాస మెఱుఁగ రజ్జులు రుద్రా. ౨౩
జీవు లనేకులు పశువులు, భావింపఁగఁ బ్రకృతివికృతిబంధము పాశం
[2]బావృతము లనం బశువులు, నీ వారెంటికిని బతివి [3]నిరుపమ మహిమా.
పశుపతియు పాశములఁ దన, పశువులకును బంధమోక్షపద్ధతి సేయం
గుశలుఁడు గా కవి యొరులకు, [4]వశవర్తులె నేర్పుగలదె వారికి రుద్రా.
పశువులఁట జీవరాసులు, పశుపాశంబులకు నీ[వ]పతివఁట శివ నీ
వ శరణ్య మనం బశుదు, ర్వశభవపాశములు తెగకవచ్చునె యెందున్. ౨౬
బ్రహ్మోక్తసమస్తహరి, బ్రహ్మాదిపిపీలికాంతపశువుల కెల్లన్
బ్రహ్మోపేంద్ర[య]శోహర, బ్రహ్మేశ్వర రుద్ర నీవ [5]పతి పతిలోకా. ౨౭
వేదోక్తమార్గమున న, త్యాదరము[న] నిన్నుఁ గొలిచి యప్పశువులు నీ
చే [6]దేహపాశబంధ, చ్ఛేదంబున ముక్తు లగుట సిద్ధము రుద్రా. ౨౮
గోపతికృతమున భవపా, శాపేతము లైనపశువులట్ల భవత్పా
శాపేతు లైనపశువులు, ప్రాపింతురు మోక్షసుఖము పశుపతి నీచేన్. ౨౯
త్రిమలకృతదుఃఖసంసా, రమహాబ్ధినిమగ్నజీవరాసులు నీ యు
త్తమకారుణ్యవశంబున, విముక్తులై నీవలెనె వెలుఁగుదురు శివా. 3౦

అద్వైతమత ఖండనము

జ్ఞానజ్ఞేయజ్ఞాతృని, దానత్రయమున [8]నబాధితప్రత్యయ మై
నానాగతి నవగత మగుఁ, గాన జగద్భేద మెన్నఁగా సిద్ధ మజా. 3౧
భేదము దృష్టాదృష్టని, పాదక మై వైదికోక్తపథదర్శనసం
పాదనసమర్థ మగుటను, భేద మదర్శనము ప్రచురితపిండితము శివా. 3౨
భేదము సిద్ధంబగుటవి, భేదకసిద్ధి [9]యగుఁ దద్విభేదకసిద్ధిన్
వేదోక్తకర్మవశలం, దాదర మగుఁ దత్ఫలప్రదారాధ్యగతిన్. 33
ఆరాధ్యుఁ డైనయీశ్వరు, [10]నారాధించుటయ స్వర్గ మపవర్గము ధా
త్రీరాజ్యాదిసుఖంబులు, భోగ్యసఁ గర్మానురూపముల జనుల కగున్. 3౪

1. యణ్. 2. బావృతునంబశువులు. 3. నిరుపమమహిమా. 4. పశువర్తులె. 5. పశుపతిలోకా. 6. దేహపాశబంధచ్ఛేదసంభవముముక్తులగుట. 7. వృత్తము. 8. నబాధిత. 9. యగుట. 10. నారాధించుటయును.

ప్రత్యక్షజగద్భేదము, సత్యంబై తోఁచుచుండు శబ్దంబునఁ ద
త్ప్రత్యక్షబాధ యగు నని, యత్యనుచితవృత్తి నడుతు రద్వైతు లజా. ౩౬
అమరఁగఁ బ్రపంచ[1]మిథ్యా, త్వను చెప్పెడువాది మున్ను దానికి సద్భా
వము దా నెఱుఁగక [2]మిథ్యా, త్వ మనాశ్రయమెట్లు జెప్పఁదలపోయుశివా.
మానముచేత గృహీతము, గాని [3]ప్రపంచ మ్మె(ఱు)ంగఁ గడుదుర్ఘట మా
[4]మానగృహీతము తథ్యము, తా నెన్నఁడు మిథ్యగాదు తలపోయ శివా.
[5]ఉత్తరశుక్తిజ్ఞానని, వృత్తం బగుశుక్తిరజతవేదనముక్రియఁ బ్ర
వృత్తజగద్భేదము చెడు, నత్తఱి నద్వైతు లెన్న రంద్రు మహేశా. ౩౭
నిర్వచనీయము లేక య, నిర్వచనీయంబు గలదె నిర్వచనీయా
నిర్వచనీయోత్పత్తిన, సర్వాద్వైతంబు చెడదె సర్వానందా. ౩౮
జీవుఁడు శివుఁ డనువాక్యము, భావింపఁగ నైక్యమునకుఁ బ్రతిపాదకమే
జీవుఁడు నీపశుభృత్యుఁడు, గావున నీవాఁడ వేఱు గాదనుట శివా. ౪౦
జీవునకు బంధమోక్షద, శావస్థలు గలవు నీకు నవి లేవగుటన్
జీవునకు నీకు నైక్యము, భావించుట ముఖ్యవృత్తి [6]బాధకము శివా. ౪౧
పరమేశ్వర నీకును మ(ఱి), పరమక్లేశాత్ములైనపశుజీవుల కం
తరము మహోధ్రాత్రీధర, పరమాణుల యంతరంబు భావింప శివా. ౪౨
ఆత్మ నిరాకారుం డని, యాత్మన మ(ఱి) వెండి జగదుపాదానముగా
నాత్మీయబుద్ధిఁ జెప్పెడి, [7]యాత్మాద్వైతులు విమోహితాత్ములు రుద్రా.
మాతయు మానము మేయము, భాతిగ మిథ్యయని పల్కు [8]పాతకు లాత్మా
ద్వైతులు ప్రమాణశూన్యులు, నీతి యె(ఱు)ంగుదురె తత్త్వనిర్ణయము శివా.
తనకంటె వే(ఱె) యీశ్వరుఁ, డన లేఁడని పలుకునట్టియద్వైతవిమూ
ఢునకు[ను] లోకాయతునకు, వినఁగా భేదమ్ము గలదె విష్ణువరేణ్యా. ౪౬
ఏన పరమేశ్వరుఁడ న, జ్ఞానంబున నిన్ను నెఱుఁగఁజాలన యనువి
జ్ఞానవిహీనాత్ముల చెడు, పానలు వోవిడిచి నిన్నె [9]భజియింతు శివా. ౪౭
జ్ఞానస్వరూపుఁ డీశ్వరుఁ, డేని వితర్కింప నట్టియీశ్వరునకు న
జ్ఞానము దొరకొన దని తా, ర్కాణం [బది] యేల సేయ రద్వైతు లజా.
తా రద్వైతులు సచ్చి, త్కారణసర్వజ్ఞసర్వగతనిత్యనిరా
కారుఁ డని చెప్పి వెండి య, కారణమ యవిద్య నీకుఁ గల్పింతు రజా.

---

1. మిథ్యాత్వమ. 2. మిథ్యాత్వ. 3. ప్రపంచమెఱుంగగడుదుర్ఘటమగు. 4. మానహిత ముతేము. 5. ఉత్తను. 6. పాతకము. 7. నాత్మాద్వైతమతులు. 8. పాచకులు. 9. భజింతు.

కల దననోపక లేదని, పలుకంగనేరకయు మూకబధిరులక్రియ ని
మ్ముల నద్వైతులు తమలో, పల [1]వగతురు భువనభిన్నభావమున శివా.
ఆరాధ్యం డారాధకుఁ, డారాధక మనఁగ లేనియద్వైతదురా
చారకృతసర్వశూన్యా, కారస్థితి నేమి సేయఁగావచ్చు శివా. ౫౦
పాతకము సకలనాస్తిక, జాతనివాసంబు సర్వసంకర మాత్మా
ద్వైతం బనఁగా జగదు, త్పాతము వొరకొను నె యిట్లు [2]పరమానందా.
నిత్యమహాజనదూష్యము, ప్రత్యక్షాదిప్రమాణబాధాబాహ్యం
బత్యనుచిత మద్వైతము, కృత్యాకృత్యాదిశూన్యకీటకము శివా. ౫౨
[3]అద్వైతమ్ము పురాతన, విద్వన్మునివరుల కెల్ల విద్విష్టము సా
క్షాద్వేదోక్తము గామిని, [4]సద్విద్యద్వైతులకు నసహ్యంబు శివా. ౫౩
ప్రాజ్ఞులు వేదజ్ఞులు లో, కజ్ఞులు చేకొంద్రె [5]గతశిఖాగాయత్రీ
యజ్ఞోపవీతనాస్తికు, లజ్ఞులు చేకొంద్రుగాక [6]యద్వైత మజా. ౫౪
స్వేచ్ఛాచారులు మిథ్యా, విచ్ఛేదనవేదశాస్త్రవిప్లవవాదుల్
ప్రచ్ఛన్నదోషు లజ్ఞా, నాచ్ఛాదితదుష్టచిత్తు లద్వైతు లజా. ౫౫
కమలాక్షకమలగర్భ, ప్రముఖాఖిలసురులు మునులుఁ బాశుపతులు భ
స్మమయాంగజటారుద్రా, క్ష[7]మాలికాధరుల కాని కా రద్వైతుల్. ౫౬
[8]పాతకయథేష్టదుష్ట, వ్రాతజగద్విప్రలంభవాదమ కాక
ద్వైతము శిష్టవ్రాతగ్ర, హీత[మె] కలికాలకలుషహేతువ కాదే. ౫౭
ము న్నద్వైతవ్యామో, హోన్నతి[ని] సనత్కుమారుఁ డుష్ట్రం బయ్యెన్
మన్నింపక ధూర్జటి నని, [9]యొన్న న్విసరయ్య నందికేశ్వరుచేతన్. ౫౮
ప్రీతిం దన [10]కూఁతున క, ద్వైతమహామోహయుక్తి వన[జ]జుఁ డతికా
మాతురుఁడై త్రెళ్లఁడె వి, ఖ్యాతమృగవ్యాధరుద్రకరశరనిహతిన్. ౫౯
వెండియు నభేదమతిఁ [11]గన, కాండజుఁ డీశ్వరుఁడ నేన యనవుడు సద్యః
ఖండితపంచమశిరమును, [12]రుండంబుగఁ జేసెఁ గాలరుద్రుం డతనిన్. ౬౦
ముంపటిజలజాసనత, న్నందనులన చెప్పనేల నాస్తిక్యము మై
నెంద(ఱు) సెడ రద్వైతులు, గొందలమున దుష్ప్రబోధకుత్సితవృత్తిన్. ౬౧

1. వగుతురు. 2. సర్వానందా. 3. అద్వైతము. 4. సద్విదయద్వైతులకు. 5. గతిశిఖా. 6. యద్వైతులజా. 7. మాలికాధరులటనాద్వైతుల్. 8. పాతకయథేష్ట. 9. యొన్నం విసరయ్య. 10. కూంతునకుంద్వైతమోహసంప్రోక్తి. 11. గనకాండజుఁడీశ్వరుండున. 12. బుండంబు.

నీమైశ్వర్యాద్వైతము, నీయద్వైత మని దుర్వినీతులు కొంద(ఱ్)
పాయక వేదాంతాభి, ప్రాయము(ఁ) గను(ఁ) దప్పు(ఁ)జెప్పి పఠియింతు రజా.
సర్వము నీ [1]యాధీన్యము, సర్వేశ్వర కాన గుణవిచారితవృత్తిన్
సర్వంబు నీవ యనుశ్రుతి, నిర్వాహము(ఁ) బొందనేర్చు నిత్యానందా. ౧౬
[2]అద్వైతైకస్థితి నీ, యద్వైతము కాన యీశ్వరాద్వైతము స
ర్వాద్వైత మనఁగ వే(ఱు) జ, గద్విపరీతమగు[తత్త్వ]గతి గలదె శివా. ౧౭
ఇది గాదని శ్రుతి చెప్పిన, నది గ్రమ్మ(ఱ) నీస్వరూప మని చెప్పెడిదు
ర్మదు లగుమాయావాదుల, చదువులు వో విడిచి నిన్నె చదివెద రుద్రా.
మాయావాదులముంద(ఱ), మాయావాదులకు వారిమార్గము [3]గీడి
స్సీ యని యొల్లక రోసి శి, వాయనమో [4]యనుచు నిన్నె వలగొందు శివా.

జగత్కర్తృత్వ విచారము

ఏ [5]నిశ్చయపరుఁడను నీ, శానుఁడు నాస్వామి యనుచు సంతతము[ను] [6]సం
త్రాణగతి స్వామిభృత్య, జ్ఞానంబున నిన్నె కొల్తు సర్వానందా. ౧౮
తుంటిక మచేతన మది ని[7], ర్గుణము జగత్కార్యకరణకుశ[లం] బగునే
గణనాతీతమహాగుణ, గణకృత్యవిహీన మైనకర్మము గలదే. ౧౯
పరికింప నచేతనములు, పరమేశ్వర మ(ఱి)ప్రధానపరమాణ్వాదుల్
పురుషుఁడు [8]చేతనుఁ డయ్యును, గర మజ్ఞుఁడుగాన(ఁ) గర్త గాఁజాలఁ డజా.
అవయవయుతములు గావున, [9]నవ ని ప్రముఖంబు లగుమహాభూతంబుల్
వివిధవితర్కవిచారణ, నవశ్యమును గార్యములు మహామహిమ శివా. ౨౦
శ్రీనాథసంస్య కర్తృవి, హీనంబ యయ్యున్న కార్య మెందును గలదే
కాన జగత్కార్యమునకు, గానప్రియ నీవ యాదికర్తవు రుద్రా. ౨౧
కర్మ మచి త్తని కర్తయుఁ ,గర్మాధీనుఁ డని [10]విడిచి కర్మల మొదలం
గర్మఫలదాయి నిన్ను న, కర్మాధీనస్వతంత్రు(ఁ) గని కొలుతు శివా. ౨౨
శ్రుతిబాహ్యంబులు గావున, సతతంబును జైనబౌద్ధచార్వాకులదు
ర్మతములు నట్టక పట్టితి, శ్రుతిసారభవన్మతంబు సుమతి మహేశా. ౨౩

---

1. యాధీనము. 2. అద్వైత్యైకస్థితినదని. 3. గిడిస్సి. 4. వనుచు. 5. నిశ్చయ వరుండనిచా. 6. సంత్రాన. 7. నీగుణము. 8. సేతనుండు. 9. నవప్రముఖంబు. 10 విడచి.

కమలజకమలోదరరు, ద్ర[1]మహేశ్వర శాంత్యతీతతత్త్వాధిపతీ
ప్రముఖోర్ధ్వబిందునాద, క్రమతత్త్వ నిన్ను[నెట్లు]గని కొల్తు శివా. ౨౪
నె(ఱ)సినగురుప్రసాదము, వ(ఱ)లఁగ జగదేకసకలవల్లభుఁ డాదిం
గ(ఱ)కంఠుఁడ వేల్పని ని, న్నె(ఱిఁ)గితి నీమహిమ[2]యె(ఱుఁ)గ నేమియు రుద్రా.
అండంబులు గావింపను, [3]వెండియు బ్రతికింపఁ జె(ఱు)ప విష్ణ్వాదులు ను
ద్దండితశక్తిసమేతులు, చండీశ్వరవరద నీప్రసాదమున శివా. ౨౬
కీర్తింపఁగ లోకములకు(ఁ), గర్తలు విష్ణ్వాదు[4]లయ్యుఁ గా రాదిమహా
కర్త భవత్ప్రేరితులై, వర్తిల్లుట గారణముగ వారలు రుద్రా. ౨౭
నారాయణాదుల[5]కుసం, సారిత్వము దెల్ల మెల్ల శాస్త్రంబులఁ ద
త్కారణమునఁ దత్కృతము వి, చారింప భవత్కృతంబు సర్వానందా. ౨౮
ఆర్యేశ్వర తమచేసెడి, కార్యములం దెల్లవారుఁ గర్తలు గారే
కార్యకరణత్వమాత్ర న, వార్యజగత్కర్త లనఁగవచ్చునె వారిన్. ౨౯
తన తెగినతలయు [6]మడిసిన, తనయునిఁ బుట్టింపఁ గావఁ దా రోపనియా
వనజాసన కేశవులకు, జననస్థితికర్తృతాదిశక్తులు గలవే. ౩౦

భవాదిశబ్దవివృతి

ప్రవితతషట్త్రింశత్త, త్త్వవితానంబులకు నుద్భవస్థానం బై
నివుడు రజోగుణసంగతి, భవుఁ డనునామంబు నీకుఁ బరఁగు మహేశా. ౩౧
మఱియిల్లుతత్త్వముల వెను, బడక నిజాజ్ఞాప్రశస్తి భావింపఁగఁ [7]జొ
ప్పడుసాత్త్వికగుణసంగతి, మృడుఁ డనునామంబు నీకు మేలిల్లు శివా. ౩౨
పరపగుతత్త్వములుఁ జరా, చరవితతులు సంహరింపఁ జాలినయతిభీ
కరతామసగుణసంగతి, హరుఁ డనునామంబు నీకు నమరు మహేశా. ౩౩
పరమస్వతంత్రనిర్మల, పరమానందాత్మ పరమభట్టారక ని
స్తర [ని] స్త్రైగుణ్యమహా, త్తర [8]రూపమ్మున శివాభిధానం బయ్యెన్. ౩౪

జగత్కర్తృలక్షణము

పరమస్వతన్త్రుఁడై య, క్షరుఁడై సర్వజ్ఞుఁడై [9]వికారరహితుఁడై
కరుణాకరుఁడై స్థిరుఁడై, వరద జగత్కర్త యుండవలదె మహేశా. ౩౫
పరివిస్తృతసచరాచర, భరితానేకాండ మగుప్రపంచంబులకుం
బరమస్వతంత్ర శంకర, కరుణాకర నీవ యాదికర్తవు రుద్రా. ౩౬

---

1. మేశ్వరశాంతాతీతతత్త్వాధిపతీ. 2. యరుంగ. 3. వెండియుం బ్రతిష్ఠింప. 4. లం యయ్యు. 5. కసంసారత్వము. 6. మడసిన. 7. జొబ్బడు. 8. రూపమున. 9. వికారుండై.

ఘనసోత్పత్తిస్థితి[1]లయ, వివిధవ్యాపారముఖ్యవిభుఁడవు పశుబం
ధవిమోచనకుఁడవు స, ర్వ[2]వరప్రదుఁడవు[ను] నీవ రాజాభరణా. ౮౭

పరమాత్మ పరబ్రహ్మము, పరమేశ్వరుఁ డనఁగ నామపర్యాయంబుల్
హరునికివి వు(త్త)[యుఁ] దత్త్వం, తరవాచకములనిపలుకఁ దగదుమహేశా.

పరమాత్మ పరబ్రహ్మము, పరమేశ్వరుఁ డనఁగ హరియు బ్రహ్మయును బరా
పరవిభులు గారు శాస్త్రము, లరయఁగ జీవాత్మలగుట నంద(ఱు) రుద్రా.

పరతత్త్వంబున కర్థం, బరయఁగ నుత్కర్ష[3]మందు రయ్యుత్కర్షం
బారులకుఁ గలుగునె శివ నీ, కరణి మహాదేవుఁ డొరుఁడు గలఁడే జగతిన్.

ఖరకరపద్మజరుద్రాం, బురుహోదరముఖ్యదివిజపుంగవసచరా
చరభూతనికరపంచా, వరణంబులు గొల్వ నుండువాఁడవు రుద్రా. ౯౧

ఏమని చెప్పుదు శంకర, నీనుహిమాడంబరంబు నిఖిలాజాండ
స్తోమములుఁ బ్రకృతి నీయి, చ్ఛామాత్రన పుట్టునటె యసంఖ్యాతములై.

త్రిమలములును రాగద్వే, షములును [జన్మంబు] గర్మసంస్కారంబుల్
గమనాగమనాదులు నను, సమస్తమును లేవు నీకుఁ జంద్రాభరణా. ౯౩

[4]పతిసదృశాధికతాప, త్రితయగుణత్రితయజన్మమృతిసుఖదుఃఖ
క్షుతవృతబంధ[న]మోక్ష, స్తుతినిందాదులును లేవు ధూర్జటి నీకున్. ౯౪

ఓలిన దేన యవిద్యా, కాలకళానియతి వికృతికార్యాకార్యా
ఖిలాబాంధవబాంధవ, మాలాబంధములు లేవు మఱి నీకు శివా. ౯౫

అంచితమతి నెవ్వరు ని, ర్ణించిరె గుంచితసురులు నివృత్త్యాదికళా
పంచకసంచిత మైనప్ర, పంచము నీయట్ల రుద్ర పరమానన్దా. ౯౬

[5]వేదావ్యష్టావశివి, ద్యాదిమహాకర్త నీమహత్త్వము వొగడన్
శ్రీవయితావల్లభవా, ణీవయితావల్లభులు[ను] నేరరు రుద్రా. ౯౭

స్వర్గాపవర్గసుఖము ని, రర్గళసామ్రాజ్యసుఖము నాత్మజవిద్యా
వర్గాదిలోకసుఖములు, భర్గ భవత్పాదభక్తిఫలములు రుద్రా. ౯౮

శివభక్తి వివరణము

ఒక్కం డీశ్వరుఁ డని మది, నిక్కముగా నెఱిఁగి భక్తినిష్ఠావృత్తిన్
ముక్కంటి నిన్నుఁగొలిచినఁ, డ్రిక్కక దొ(ర)కవె సమస్తదివ్యసుఖంబుల్.

---

1. విలయ. 2. వరప్రదుఁడవు. 3. మంద్రయమ్యుత్కర్ష. 4. పతిసదృశాధిక.
5. వేదావష్టా.

భక్తి నిను గొలువవలయును, భక్తియు ధర్మమునఁ గాని ప్రభవింప దతి
వ్యక్తముగ [1]ధర్మవును వే, దోక్తముగ [2]నెఱుంగవలయుఁ దుదిని మహేశా.

వేదోక్తసదాచారా, పాదనమున నెగడునట్టిపశువులకుఁ బురా
పాదితదురితక్షయ మై, యాదరమున ధర్మ మధిక మగు నీశానా. ౧౦౧

ధర్మాధిక్యంబున నతి, నిర్మలబోధయు విరక్తినిష్ఠయు(ఁ) గలయ[3]
క్కర్ములకు నీప్రసాదము, పేర్మిని శివభక్తి పుట్టుఁ బృథుభావమునన్. ౧౦౨

శివభక్తి సకలధర్మ, ప్రవరమహాధర్మమగుటఁ బరికింపఁగ భా
గ్యవిహీను లగు[దు]రాత్ముల, కవశ్యమును సంభవింప దతిలోక శివా. ౧౦౩

మానితశివభక్తి [4]శివ, జ్ఞానధ్యానముల నీప్రసాదాతిశయా
నూనతఁ గర్మక్షయ మై, యానందప్రాప్తి ముక్తిఁ దగు మను[జు]ఁ డజా. ౧౦౪

నరసుర[5]తిర్యక్సచరా, చరజీవుల కెల్ల భక్తిసంభావన నీ
కరుణ ప్రధానము ముక్తికి, [6]వరుసన యన లేదు భావ[7]వశ్యుఁడ వగుటన్.

నరకస్థులు స్వర్గస్థులు, నర[8]తిర్యగ్గర్భయావనస్థాదిపశూ
త్కరములు భవత్ప్రసాద, స్ఫురణము [9]దొరకొనుడు ముక్తిఁ బొందుదురు శివా.

అరుదుగ భవత్ప్రసాదము, దొరకొను శివభక్తి(ఁ) గాన దుస్తరభవని
ష్ఠురదుఃఖసముద్ర[స]ము, త్తరణవహిత్రంబు భక్తి [10]దానయ్యె శివా. ౧౦౭

నియత మగుసకలపుణ్య, క్రియ లెల్లను భావశుద్ధికిని హేతువు ల
క్షయభాతి భావశుద్ధియుఁ, గ్రియగొన నీపాదభక్తికిని హేతు వజా. ౧౦౮

అతిగుహ్యంబులకంటెను, నతిగుహ్యతరంబు శివునియందులభక్తి ప్రీతిన్.
స్థితి యని [11]మోక్షార్థులు దృఢ, మతిఁ గొలుతురు దేవ నిన్ను మనుజులు

జలజాసనాచ్యుతాద్యమ, రులకును [నిదియిట్టి దని]నిరూపింప[ఁగ]న
గ్గల మగునీనిజరూపము(ఁ), దొలఁగక నీభక్తు లె(ఱు)ఁగుదురు సర్వజ్ఞా. ౧౧౦

వసుమతి(ఁ) జిత్రము జితచి, త్తసంభవా॥నకర్మణా నతపసా నజపై
ర్నసమాధిభి॥[12]రవ్యయ నీ, యసదృశభక్తికిని(ఁ) బ్రియుఁడ వగు దీశానా. ౧౧౧

వేయేమి [13]తోడఁ బలుకుదు, పాయక నినుఁ గొలుచునచలభక్తునిఁ గని [14]య
య్యా యని పిలిచినసంబికి, నో యని యెలుఁగీవే తొల్లి యురగాభరణా.

---

1. ధర్మమున. 2. నెఱుంగ. 3. యకర్ములునీకుంబ్రసాదము. 4. శివాధ్యానజ్ఞానముల నీప్రసాదితిశయానూనంతర్మక్షయమై. 5. తిర్యక్త. 6 వరుసనయొన. 7. వశ్యుండ్డవగు. 8. తిర్యగ. 9. దొరకొనుంను. 10. దానయ్యె. 11. మోక్షార్థుల. 12. రవ్యయ. 13. దోడ. 14. యాయ్యాయని......యలుఁగీవె.

శివభక్తి లేక చేసిన, వివిధాధ్వరముఖ్యసకలవేద[1]పురాణా
గవిహితకర్మవితానము, లవి యెల్లను నిష్ఫలంబు లగు నీశానా. ౧౧౩

భక్తియ [2]ముక్తి తెరువు వి, ధ్యుక్తముగ నమేయ[3]ప్రియచతుర్వేదా "మ
ద్భక్తశ్చశుచిః" యను నా, సూక్తి ప్రధానమ్ముగాఁ బరూత్తముల కజా. ౧౧౪

భక్తుల మహిమ.

కానంది [4]భక్తునిచేతన, ధన మతనిక యిచ్చునదియు [5]"తస్మైదేయం"
బనియును, "తస్మాద్గ్రాహ్యం", బనియును గల దనిరి వేదభక్తివిధిజ్ఞుల్.

క్షణ లేటికి "సచపూజ్యో, యథాహ్యాహం"[6] మ్మనినవిధి యథార్థముగా మ
న్మథమర్దన నీభక్తులఁ, బ్రథితంబుగ నీవ కాఁగ భావింతు శివా. ౧౧౬

అతిమూఢుం డతిపతితుఁడు, నతి[7]దుర్జనుఁ డనఁగవలవ దతిశయభక్తి
స్థితి నెగడునేని నాతం, డతిపండితుఁ డతిపవిత్రుఁ డతిసుజనుఁ డజా. ౧౧౭

అనయము [8]రుద్రాక్షవిభూ, తినియుక్తులయిండ్లదిక్కు దెనఁబోవకుఁడో
యని చాటించునుఁ గాలుఁడు, తనపురి శివశాసనుండు ధన్యుం డగుటన్.

ఒంటేమి భక్తిసంగతి(ఁ), జండాలుండైన భూతిశాసనధరుఁ డై
యుండినఁ బూజ్యుఁడె యతనిన్, ఒండనఁగాఁ జనదు భక్తియోగమున శివా.

విను పరుసవేది సోఁకిన, యినుముక్రియ న్నిన్నుఁగొలిచి [9]యెవ్వండైనం [టన్.
ద్రినయన యుత్తముఁడనఁబడు(ఁ), [10]బొనరఁగ శివభక్తుఁ డగ్రపూజ్యుండగు

అవిచారంబున నెప్పుడు, శివశాసనపూజనంబు సేయఁగవలయున్
శివభక్తులఁ గని జాత్యా, ది[11]విచారము విడువవలయు దృఢభక్తిమెయిన్.

తెవులు[ను] [12]లేమియు భయమును, శివభక్తుల కైనయెడలఁ జేకొని రక్షిం
పవలయుఁ బ్రియములు సేయఁగ, నవశ్యము [నువలయు] వారి కాత్మవిధమునన్.

శివశాసనపూజనమున, శివుఁ డెంతయుఁ బ్రీతుఁ డగుట(ఁ) జేసి శివప్రీ
తివిధానము గారణముగ, శివశాసనపూజనంబు సేయఁగవలయున్. ౧౨౩

శివలాంఛనధరుఁ డగుమా, నవుఁ గనుఁగొని మునిఁగి లేచినవిధమునం జి
త్తవికాస మడర సత్క్రియ, లవశ్యమునుఁ జేయవలయు నతిలోక శివా. ౧౨౪

శివశాసనుఁ డగురుద్రా, క్షవిభూతిదృఢాంగుఁ జూచి సన్మతి సాక్షా
చ్ఛివుఁ డనునదియ విచారము, [13]శివునాజ్ఞయు నగుట శాస్త్రసిద్ధంబగుటన్.

---

1. పురాణోక్తవిహిత. 2. ముక్తికిం దెరువు. 3. ప్రియచతుర్వేదమద్భక్తశ్చశచో యనిన సూక్తిం బ్రధానముగ. 4. భక్తిని. 5. తస్మైదేహంబనియదరో గ్రాహ్యం. 6. హంబనియనిన. 7. దుర్జయుండు. 8. రుద్రాక్షా. 9. యవ్వండైనన్. 10. నొనరంగ. 11. విచారములు. 12. లేమి. 13. సివాజ్ఞాయనుటు.

కులవిద్యాచారాదులు, దలఁపక నీవలనిభక్తితాత్పర్య మెసఁ
గలమానవుఁడు సమస్తముఁ, గలవాఁ డనిపూజ సేయఁగానలయు శివా.
ధరణిఁ గులరూపవిద్యల(ఁ), బర(ఁ)గి భవద్భక్తి లేనిపాలసుఁడు గడుఁ
బరిమళము లేనికుసుమము, గర మొప్పనిభంగి(ఁ)గొ(ఱ)యఁగాఁడుమహేశా.
ధర నెట్టివాని కనిమొన, బిరుదునక జయంబుగాక పి(ఱి)ఁదికిఁ గలదే
హర నీభక్తిని దుస్తర, [1]దురితంబులు దొలఁగుఁగాక తొలఁగునె [2]యొంటన్.
జాత్యాదిసూతకంబులు, హత్యాదిసమస్తపాతకాదులు శివ నీ
భృత్యులఁ బొందునె జలములు, నిత్యస్థితిఁ బొందనేర్చునే జలజములన్.
ఎట్టికడుఁగీడుఁగులమునఁ, బుట్టియు శివ నిన్నుఁ గొలిచి పూజ్యుఁడ మనుజుం
డట్టిద ధర్మవు (రొ)ంపిం, బుట్టియుఁ బద్మంబు సాలఁ బూజ్యము కాదే. ౧౩౦
నీనిజభక్తుం డంత్యజుఁ, డైనఁ బవిత్రుండు పూజ కర్హుఁడు జగతిన్
[3]"తేననహ సంవసే" త్తని, గానప్రియ శ్రుతులు [4]మ్రోయఁగాన కపర్దీ.
మసికప్పడమునఁ [5]బొదివిన, యసదృశమాణిక్య[6]మెట్టు లట్టుల దుర్జా
తిసమావృతుఁ డయ్యును నీ, కు సదాభక్తుఁ డగుమనుజకుంజరుఁడు శివా.
కులవిద్యాచారాదులు, గలవాఁడే శివునిభక్తిఁ గలవాఁ డైనన్
వెల గలదె పసిఁడి గమ్మగ, వలచినవిధమున సమస్తవరదాత శివా. ౧౩౩
కులజ[7]కులహీను లిద్ద(ఱు), నెలకొని భవదచలభక్తినిష్ఠావృత్తిన్
వెలసినమీ(ఁ)ద సమానుల, కులజులుఁగులహీనులనఁగ(ఁ)గూడదువారిన్.
ముందటిపసిఁడిన పోలును, సుందరముగఁ బరుసవేది సోఁకినయినుము మా
నందస్వరూప శివ నినుఁ, జెందినదుర్జాతిఁ దొంటిశ్రేష్ఠమ పోలున్. ౧౩౫
జనపతిశాసనధరులం, గని భయమునఁ గులము రోయకయు సత్క్రియలం
దనుపుక్రియ నిర్విచారం, బున నీశాసనము వలయుఁ బూజింప శివా.
గుణవత్పాత్రులఁ బూజిం, చినశాసనపూజఫలము [8]సేకుఱ దని శా
సనపూజ నిర్విచారం, బునఁ గావింతురు భవత్ప్రభూతాజ్ఞ శివా. ౧౩౭
శివభక్తు[9]ల నావారే, శివభక్తులవాఁడ ననుచు(ఁ) జిత్తానందో
త్సవగతి నెగడెడుమనుజుఁడు, శివ నీవాఁ డౌరుఁడు గాఁడు జితసంసారా.

1. దురితంబులుం దు. 2. యొంటన్. 3. దేనసహంసవసేత్తని. 4. మోయఁగాన 5. బొదవిన. 6. మెట్లట్ల. 7. కులహీనను. 8. సేకూఱ. 9. శివభక్తులనువారే.

భక్తుల ప్రసాదమెప్పుడు, భక్తుల నా కేడుగడయు భక్తుల గతి యే
భక్తుల[1] వరవుడ న్ని శివ, భక్తులఁ గొనియాడవలయు భక్తులకు శివా.
భక్తుల దవ్వులఁ గని శివ, భక్తులు వచ్చి రని పొంగి [2]బ్రతికితి నని పో
భక్తుల కెదు రేగి యథా, శక్తిస్థితిఁ జేయవలయు సత్క్రియలు శివా. ౧౪౦
భక్తుఁడు లోకహితార్థుఁడు, భక్తహితార్థుఁడు శివుండు భావింపఁగనీ
యుక్తి [3]యథార్థ మ్మని నీ, భక్తులఁ బూజింపవలయు భక్తులకు శివా. ౧౪౧
లోకానుసారికిని శివ, లోకము దొరకొనదు గాన లోకము నెమ్మిం
జేకొన[క] విడిచి శివ నీ, లోకము గావలయు భక్తిలోలుఁడు రుద్రా. ౧౪౨
లోకము విడువనివానిని, లోకము విడువద[ని] విశ్వలోకేశ్వర నీ
లోకముఁ గోరెడుమనుజుఁడు, లోకము వోవిడుచు నీవ లోకముగ శివా.
గురుఁ డాదిఁ దనకుఁ గఱపిన, వెరవునఁ జని మీ(ఁ)ద భక్తి వేదించిన న
గ్గురువు తము గడచి [4]చేసిన, పరవశుఁడై మఱవవలయు భక్తుం డన్నా.
హార[నీభక్తి][5]నిషేధక, చరితలు వోవిడిచి నిన్నె చనఁ గొలిచి నిరం
తరభక్తుఁడై శివైక్యుఁడు, [6]నిరాణ యగుపసిఁడివోలె [7]నిలువఁగవలయున్.
కలనైన నొండు దైవము, గల దనియెడుపలుకు దక్కి కలఁ డొక్కఁడ కే
వలశివుఁడె దైవ మని ని, శ్చలభక్తి శివైక్యుఁ డుండు సంతతము శివా.
పరువడిన "యోఽన్యదైవ, స్మరణసకృ" త్తనఁగ నన్యసంస్మరణము[నం]
దిరువదియెనిమిది[8]కోటులు, నరకంబులఁ బొం దనాథనాథ మహేశా. ౧౪౭
[9]కర్త య[ని] నిన్ను నె(ఱి)ఁగినఁ, గీర్తింపఁడు వెండి తన్నుఁ గార్యాకార్యా
వర్తనలఁ గర్త నే నని, కర్త ప్రధానుండు గాన ఘనభక్తుఁ డజా. ౧౪౮
వ్యక్తముగ లింగతనుఁ డను, యుక్తి యె(ఱు)ంగుటకుఁ జాల నుత్కృష్టముగన్
భక్తైకతనుఁడు శివుఁ డను, యుక్తియె(ఱు)ంగుట సమస్తయోగానందా. ౧౪౯
భక్తి కనుదేహభావ, వ్యక్తుఁడ వని నిన్ను నమ్మి వదలక భక్తిన్
భక్తులు నీ వని కొలిచిన, భుక్తియు ముక్తియునుఁ బడయఁబోలు మహేశా.
శివుఁడు పరిపూర్ణుఁ డని మది, శివభక్తులఁ జూచి యతివిశేషప్రీతిన్
వివిధసపర్యలఁ దనిపిన, నవశ్య[మును]దానఁ బ్రీతి యగు నీకు శివా. ౧౫౧.

---

1. వరవుండ. 2. బ్రతికితిననిపోశివ. 3. యదార్థమని. 4. చేసెనని. 5. నిషేధకాకి. 6. కన్నడమున, నిరాణి = స్వచ్ఛమైన, అని యర్థము. 7. నిలుపంగ. 8. గొట్లు. 9. కర్తమునిన్ను.

నిన్నుఁ గని తన్ను జగమును, బన్నుగ మఱవంగవలయు భక్తునిఁ గని యా
నిన్నును మఱవఁగవలయు జ, గన్నుత భక్తుండు నీవకా(ఁ) దెలిసి శివా.
జంగమలింగం బగుభ, క్తుం గని పూజింపఁడేని గోటివిధములన్
లింగార్చన చేసిన వృథ, జంగమ [1]ముత్తమము గాఁగ స్థావరమునకున్.
చూడఁగ శివభక్తునిఁ గని. వేడుకఁ గొనియాడఁడేని వృథ యాతనిమి
థ్యాడంబర[2]దేవార్చన, యోడునఁ బోసినజలంబుయుక్తి మహేశా. ౧౫౪
శివభక్తులఁ బూజింపక, శివపూజలు గోటివిధులఁ జేసిన వృథ యా
శివభక్తులఁ బూజింపుట, శివ[3]పూజలఁ గోటివిధులఁ జేయుట రుద్రా.
క్రియగాఁవ జంగమలింగము, నియతిం బూజింపఁడేని నిష్ఫలములు స
త్క్రియలునుఁ బూజలు "లింగ, ద్వయంసమఖ్యాత" మనినవాక్యముప్రాయున్
ఇంటికి భక్తులు వచ్చిన(ఁ), గంటిమి మంటి మని వారి కాళ్లు(ం)గడుగన్
మంటఁ గని సీతువాసిన, కంటెను దురితములు వాయు గరకంఠ శివా.
రుద్రాక్షభూతిభూషణ, ముద్రాంకితు నెదురు గన్న ముదమున సాక్షా
ద్రుద్రుఁ డని తలఁపఁడేని శి, [4]వద్రోహుఁడు నరకగామి యగునుమహేశా.
హరిపద్మజవాసవవి, స్తరవిభవములునుఁ దృణీకృతము లనిన మహే
శ్వర నీదృఢభక్తులకును, సురనరవిభవంబు లెంతచోద్యములు శివా. ౧౫౯
[5]అసమాణిమాదిగుణరస, [6]రసాయనమ్ములును నిఖిలరాజితరాజ్యా
దిసుఖంబులు శివసుఖమున, కసమానము లంద్రు నీశివైక్యులు రుద్రా.
ఆకాశము వొడగెగసిన, భూకంపంబైనఁ బంచభూతప్రళయ
వ్యాకులమైన[ను] మఱచి శి, వైక్యుఁడు[7] నిను విడిచి యొండు లాలింపఁడజా.
కులగిరులు [8]జిఱ్ఱఁ దిరిగిన, జలరాసులు మేరదప్పి చనుదెంచిన నీ
వల నె(ఱి)ఁగినదృఢభక్తుఁడు, చలియింపఁ డపారఘోరం [9]సంసార[మునన్.]
దిక్కులు వీడ్వడి కలసిన, దిక్కరులు మదంబు డిగ్గి తిరిగిన మఱి నీ
దిక్కెఱిఁగినదృఢభక్తుఁడు, వక్కం [10]డెవ్వరికిఁ గార్యభారమున శివా. ౧౬౩
భూతలముఁ దల్లడిల్లినఁ, బాతాళము బయలువడ్డ బ్రహ్మప్రళయం
బేతెంచిన నీభక్తుఁడు, చేతులు ద్రిప్పక[యు] పూజసేయును రుద్రా. ౧౬౪

1. ముత్తమముం. 2. దనార్చనంయోడనం. 3. పూజలుం. 4. "శి,వద్రోహుఁడు నరకమందుఁబడును మహేశా." యని కవిప్రయుక్తమగునేమో! 5. అసమాదిణిమా. 6. రాసాయనములును. 7. నిన్నువిడిచియొండ్లాలింప. 8. గిఱ్ఱందిరిగిన. 9. సంసారి. 10. డెవ్వరికినిం.

వేఱొకటికిఁ బ్రాణంబులు, వోయినఁ దమత[ల]లుఁ దెగిన భువిభక్తులు ని
న్నాయతమతి [1]నభ్యర్చన, సేయక కుడువరు త్రిలోకసేవితచరణా. ౧౧౫

ఆయుధములుఁ గుసుమము లగు, నాయద్ధులు మెట్ట లగు మహామదగజముల్
వే యేల [2]గండశిల లగు(ఁ), బాయక నినుఁ గొలుచునచలభక్తులకు శివా.

అధమ[ము న]త్యుత్తము మగు, నధర్మమును ధర్మమగు ను నాగమవిధి స
ద్విధి యగు నిషేధముచుఁ జం, ద్రధరా భవదీయభక్తితాత్పర్యులకున్.

క్షుత్తృష్ణాదివిపత్తులు, [3]బత్తళి జలతపన[శీత]బాధాదులు ను
ద్వృత్తగతిఁ బొంద వెఱచు ను, దాత్తభవద్భక్తియుక్తు లగువారి శివా.

పరపరివారిత్వము ని, ష్కరుణత్వము నిత్యయాచకత్వము నతిని
ష్ఠురకర్తృత్వము నెన్నఁడుఁ, బొరయవు నీభక్త[4]వరులఁ బురసంహారా. ౧౧౯

మరణవునర్భవతాదు, శ్చరిత్రతాదుర్ముఖతా . . . .
పరతంత్ర[తా]దు లెన్నఁడుఁ, బొరయవు నీభక్తవరులఁ బురసంహారా. ౧౨౦

కోరరు మ(ఱ)చియు స్వర్గ, స్వారాజ్యప్రముఖనిఖిలసంభూతభవా
పారసుఖంబులు శివరస, భూరిసుఖాను[5]భవభక్తపుంగవులు శివా. ౧౨౧

నీ వనియెఱి(ఁ)గినపిమ్మట, నీవ యె(ఱు)ంగు దని యుండు నీనిజభక్తుం
డావంతయు నే వనియెడు, భావనఁ గైకొనఁడుఁ గార్యభారమున శివా.

నీ వని యె(ఱి)ఁగినపిమ్మట, నేవలనికి బ్రాలఁ [6]డొందు లెఱుఁగఁడు దనకున్
జీవన మెట్లని తలఁపఁడు, భావనఁ గేవలశివైక్యభక్తుఁడు రుద్రా. ౧౨౩

మును రుద్రుఁడు గానియతం, డనుకీర్తింపండు రుద్రు[7]నర్చన భావ
మ్మునఁ దలఁపఁడు సూడఁడు గా, వున శివభక్తుఁ డగుమానవుఁడు రుద్రుఁడు [ద్రాక్ష.

జగదుపకారార్థముగా, [8]మొగి రుద్రులు రుద్రలోకమునునుండి భువిన్
నెగడి శివభక్తు లనఁగా, నగణితముగ నవతరింతు రం ద్రాదిమునుల్.

మఱిఁ జూడ(ఁ)గ నివ్విధ మిా, క్షితి నిస్సందిగ్ధ మదియు శివభక్తులు వి
శ్రుతముగ మనుష్యచర్మా, వృతరుద్రుల యగుట(ఁ) దత్త్వవేదులదృష్టిన్.

కావున భక్తులు ద్రిజగ, త్పావనులు భవాంధతమసపటలవిఘటనో
ద్భావితనిజమహిమార్కులు, భావను లవినాశు లతికృపాపరు లెందున్. ౧౨౭

1. కభ్యర్చన. 2. గడశిలలగు. 3. నత్తరి, ఇటయతితప్పినందునబత్తళి, యనుకన్నడశబ్దము "నత్తరి"కి బదులుగాఁ బెట్టఁబడినది. బత్తళి=నగ్నత్వము. 4. చరుల. 5. భవద్భక్త. 6. డొండ్లె లుంగండు. 7. నర్చింపండుభావమున. 8. నొగి.

మానిసిపై తోల్గప్పిన, యీనెపమున నున్నరుద్రు లీశ్వరభక్తుల్
మానుసులె వారు లోకహి, తానేకాచారు లీశ్వరాజ్ఞాధారుల్. ౧౭౯

మానుగ నెప్పుడు 'మద్భ, క్తా నవినశ్యంతి' యనఁగఁ దగియుండఁగ నీ
శాన భవత్కారుణ్యాం, భోనిధి [1]ననుఁ దేల్చి ముక్తి (ఁ) బొందింపు శివా.

దేవా నాదుర్గుణములు, భావింపకుమయ్య నీకు భక్తుఁడ 'మద్భ
క్తావిగతకల్మషా' యను, నీవచనము నమ్మినాఁడ నిరుపమమహిమా. ౧౮౦

ప్రణుతింప [2]'నమేభక్తాః (ః) ప్రణశ్యంతి' యనఁగఁ దగినపలుకునకుఁ దగన్
గణనాథ భక్తచింతా, మణి రక్షింపవె యపారమహిమాధారా. ౧౮౧

హరిసరసిజాసనాదులు, సరి గా రని చెప్పు [వివిధ] శాస్త్రము లెల్లన్
నరు లీశ్వరభక్తులకును, సరియగుదురె జాతిరూపసామాన్యములన్. ౧౮౨

మండెడుమహాగ్ని [3]నుండెడు, పిండాయస్థితిఁ బినాకిపృథుసన్నిధిమై
నుండెడి శివభక్తులతో, నొండొకదుర్మనుజు లెనయె యూహింపంగన్.

మ్రొక్కుదురు లింగమూర్తికిఁ, దక్కటిమూర్తులకు మఱి యుదమకలనైనన్
మ్రొక్కద మని తలఁపరు నర, దిక్కుంజరు [4]లనఁగ నెగడుత్రినయనభక్తుల్.

[5]మడఁతి గోడు కర్థ మిది యని, యెడసేయరు భక్తి నిత్తు [6]రేలినపతికిం
బడయుదురు మగుడ వానిన, మ్మృడుభక్తులు వలచి రేని [7]మెచ్చించి శివున్.

మలహరుఁడు జలకమాడిన, జలములు విషములకు మందు శస్త్రవ్రణసం
కులమునకు [8]దీపతైలము, త్రిలోచను ని భక్తులకు [న]తివిచిత్ర మిలన్.

తఱిగిన[9]తలలును నదుకును, మఱి కోసిననాలుకలును మనలక వచ్చుం
గఱకంఠు[ని]భక్తుల కని, యెఱుఁగరె సద్య ః ప్రత్యాపు లీశ్వరభక్తుల్. ౧౮౭

పుచ్చినకన్నులుఁ గ్రమ్మ(ఱ), వచ్చును దేహంబు తోడిసి వ్రస్సిన[10]పుండుం
జెచ్చెరఁ దే(ఱు)ను భక్తుల, కచ్చెరువుగ శివునిమహిమ నతిశీఘ్రమునన్.

చేసినసుకృతము గుడుతురు, [11]భాసురముగఁ గర్తు లెల్లఁ బరలోకమునం
జేసి తగఁ గుడుతు రిందుల, నాసకలము నెఱుఁగఁ ద్రిభువనాధిపుభక్తుల్.

కలఁ డీశ్వరుఁ డనునమ్మిక, కలవాఁడే శివునిభక్తిఁ గలవాఁ డైనన్
మలహరుభక్తులఁ బెద్దలు, కులజులుఁ గులహీను లనఁగ(ఁ)గూడదు వారిన్.

---

1. నన్నుందేల్చి. 2. నమేముభక్తాః. 3. నుండెండు. 4. లెనంగ. 5. మడదిగోడుక ర్థము మొదలని. 6. రేలిన. 7. మెచ్చించు. 8. దిపతలము. 9. తలలునునదుకొను. 10. వుందునె. 11. భాసురమున.

నియతాత్ము లనియతాత్ములు, నయవినయాన్వితులు నయవినయవర్జితు ల
న్వయజు లనన్వయజులు ని, ర్ణయవిరహితమహిము లఖిలనాయకభక్తుల్.

నీచు లనీచులు పరిమిత, వాచులు వాచాలు రాత్మవశు [1]లవశులు స్వే
ష్టాచారు[లవాఙ్మానస], గోచరచరితులు పినాకికూరిమిభక్తుల్. ౧౯౨

ఆరయఁ [2]బువ్వులకతమున, నారలు దలకెక్కునట్లు నానావిధసం
సారులు శివభక్తిమెయిన్, వారక యెప్పుడుఁ ద్రిలోకవంద్యుల గారే. ౧౯3

శ్వపచుండైనను శివభ, క్తిపరుం డగునేని నతఁడ ద్విజవర్యుం డా
శ్వపచునకుఁ గీడు శివభ, క్తిపరాఙ్ముఖుఁ డైనయట్టిద్విజుఁడు మహేశా. ౧౯౪

పలమేఁడుప్రవృత్తికి నైనను, గుల మమ్ముడుపోవునట్లు గులమును బలముం
గలిమియు విద్యయు సర్వము, మలహరుఁ డగుశివునిభక్తిమహిమయ కాదే.

ఇవ్వసుమతిఁ గడుఁ గమ్మని, పువ్వులలోఁ బుట్టినట్టి[3] ప్రువ్వులు గొ(ఱ)యే
సర్వజ్ఞ[4]భక్తి విరహితుఁ, డెవ్వఁడు నుత్కృష్టజాతుఁ [5]డేటికిఁ గొ(ఱ)యే.

క(ఱ)కంఠుభక్తివెలిగా(ఁ), గొఱ గా వెవ్వియును నవియుఁ గొన్నిటినాళ్లల్
మ(ఱి)పిండకూడు వెట్టిన, మెఱయలక్రియ మెఱచుమీసమెదుకులమెఱవుల్.

భవభావరజోదూషిత, లవుమనుజులబుద్ధివనిత లగణితదినముల్
శివభావపుణ్యజలముల, నవగాహనసేయకున్న నశుచుల కారే. ౧౯౮

పుట్ట నని చచ్చి చా నని, పుట్టెడు [6]ప్రువ్వులువిధమునఁ బురహరుభక్తిన్
ముట్టనిమనుజులు సచ్చుచుఁ, బుట్టుచునుండుదురు [7]ముక్తిపురి కెడ దవులన్

పూజింపుఁడు పూజింపుఁడు, పూజింపుఁడు శివుని భక్తిఁ బూజింపుఁడు మీ
రోజసెడి నడవకుండుఁడు, రాజులు రట్టళ్లు నగుట రా వెల్లిటికిన్. ౨౦౦

అవిరలనిష్ఠావృత్తిని, భవదీయార్చనలు సేసి పడయుసుఖంబుల్
సవిశేషభక్తి భక్తుల, [8]దవులంగని మ్రొక్కునతఁడు దానును బడయున్.

కని మ్రొక్కుఁడుశివభక్తుల(ఁ), గొనియాడుఁడుమీఁదసుగతి(ఁ)[9]గొనవలసిననో
ల్లనినాఁడూరకయుండుఁడు, మనుజులు [10]దెగడకుఁడు వారి మంత్రేయేనిన్

[11]అనఘులఁ గేవలభక్తులఁ, ననుషక్తిం గని "సుదూరమపిగన్తవ్య"
మ్మన దర్శించిన(ఁ) జాలదె, గొనకొని శివుఁజూడ వే(ఱ) కోరఁగ నేలా.

---

1. లవశులసివిష్టాచారులుగోచరభరితులు. 2. బుద్బుల. 3. పువ్వులు. 4. భక్తివిరహితులం దెవ్వంటు. 5. డేంటికిం. 6. ప్రువ్వులు. 7. విముక్తిపురికడవులన్. 8. దవ్వులంగని. 9. గనవలసిన. 10. దెగంగడసుండువారి మంత్రేయనిన్. 11. అనఘులుం గేవలభక్తులు.

శ్రీలింగదేహ్రభక్తుల, ఖేలంబులు మనములోనఁ జింతింపుచుఁ దా
నాలుక కసివోఁ బొగడని, యాలరిజన్మంబు జన్మ మనఁగాఁ దగునే. ౨౦౪
తెగడిన దుర్గతు లగుదు గడుఁ, బొగడిన సుగతు లగు వారిఁ బురుషోత్తములన్
జగదేకవిభునిభక్తులఁ, బొగడరె కృత[1]మతు లగణ్యపుణ్యోదయులన్. ౨౦౫
శ్రీయును గులమును శీలము, నాయువు నష్ట మగు [నతి]రయంబున ముక్తి
శ్రీయుక్తుల శివభక్తుల(ఁ), బాయక నిందింపునట్టిపాపాత్ములకున్. ౨౦౬
ఏ దేశంబున నెప్పుడె, నేదెస వసియించియుండు నిల శివభక్తుం
డా దేశంబున నాపురి, నా దెస వసియించియుండు హరతీర్థంబుల్. ౨౦౭
[2]శివభక్తులయుండెడిచో, టవిముక్తక్షేత్రమందు నధికప్రీతిన్
శివుఁ డెప్పుడు నుండు జగ, త్పవిత్ర మగు నదియు సర్వపాపహరంబుల్.
కడుఁగడిఁది పాపము కసు(ం), బొడసిన యొడలఁ దలఁచికొనఁగ దుర్బలుఁ డైనన్
మృడుభక్తులయింపున జని, తడవక కడిచినను నీర్లు ద్రావినఁ బాయున్.
స్ఫుటశివకాంత్రికుఁ డవగత, కుటిలాత్మకుఁడు ధరియించుగోత్రము నెల్లం
[4]బటుగతిఁ రక్షించుఁ బా, స్ఫుటలయమున నీని ముక్తి గారణ మగుటన్. ౨౧౦
ఓజ సెడినను భక్తుల, నోజను రాఁ జేయు శివ్రుఁడ యొసయఁడు నిక్కం
బోజ సెడి వసుతుభక్తుల, నోజను రాఁ జేయు శివుఁడె యొసయఁడు జగతిన్.
[5]భువిఁ బ్రాణకంటకముకు[ను], శివభక్తుఁ డనన్యుఁ డెన్ని చేసినఁ దప్పుల్
[6]శివసన్నిధి కారణమున, శివశాస్త్రపురాణవచనసిద్ధాంతగతిన్, ౨౧౨
[7]అధికాపరాధకృతిమున, [8]నసథమాంత్యం డెవ్వఁడేని నగుశివభక్తుం
డధికబ్రాహ్మణవిధమున, వధకు ననర్హుండు వేదవాదులదృష్టిన్. ౨౧౩
తా రోడకశివ[9]శాసన, కారణమున నెట్టి[10]దైనఁ గడుమాన్యులు ని
స్తారార్థము దమకు శివా, చారస్థితి నడపలయు శశిధరుభక్తుల్. ౨౧౪
మా[11]కడిమి భక్తుల కని, చేకొని శివాజ్ఞ మీఱి చెడనడచిన నీ
[12]లోకమున మాన్యు లగుదురు, గాక శిక్ష్య దురయ్య శివునికవిలియనత్తఁగుల్

శివనిర్మాల్యము.

చవి కొరగి లోభమున సం, భవింపక యము నన్న మొందుభంగిన యొండెం
దవిలి పుల దేవతాలకు భువి, శివనిర్మాల్యంబు గడునిషిద్ధము గుడువన్. ౨౧౬

---

1. మతులయగిత్య. 2. శివభక్తులయుండెడి. 3. మందధిక ప్రీతిన్. 4. పటుమతి. 5. భువి బ్రాహ్మణ. 6. శివసన్నిధింగారణము. 7. అధికాపరాధి. 8. అసమాంత్యంబెవ్వం. 9. శాసనమున కారణమున. 10. దైన్యంగడుమాన్యులనిస్తారార్థముం. 11. మాకెమి. 12. లోకమునకోమాన్య.

ధరణి సద్భక్తులకు మహేశ్వరనిర్మాల్య[ప్ర]భోగసంప్రద్భవత
ద్ధరణా¹సమాలోకనపద, పరిలంఘనవిధులనంతపాపముఁ జేయుఁగా. ౨౦౯
క్షితి నాత్మ దేహ మనదూ, పితృప్రదేశంబు రోయఁ జెందఁగ నరుఁ డా
త్మతనిగతి²రోయు శివుఁడును, మతి నిర్మాల్యంబుఁ గొనఁడు మలయుచుఁ³ జెందన్
నిర్మలపదార్థ మగుటను, నిర్మాల్యం బనఁగ నగడు[నీ]నిర్మాల్యం
బర్హి(ఁ) గొనుదురు భక్తులు, కర్పూరము మగుట మోద⁴శాంతులు దగ్ధా
గురుకృతశివదీక్షఁ బొందుచుఁ, బరహితమతులర్ దేహా లగుపవిత్రులు భక్తుల్
హరనిర్మాల్యము గొందురు, పరమేశ్వరునందు దాసభావముతోడన్. ౨౧౦
భవదోష⁷విభూతార్థము, శివభక్తుల నిజమతిస్థుఁ డి జేకొను భక్తిన్
శివనిర్మాల్యము గొందురు, శివశాస్త్రపురాణవరసిద్ధాంతగతిన్. ౨౧౧
నిరతిశయము⁹భావనిష్ఠా, పరు లగుభక్తులకు దాసభావమున మహే
శ్వరనిర్మాల్యము గొనఁదగు, పరమశివాచారధర్మపథము ధరిత్రిన్. ౨౧౨
అనుమాఁ బుత్త్రునిఁ గాయము(ఁ) [illegible] భక్ష్య¹⁰ [illegible]
శ్రీకంఠున కర్పింపక, చేకొనుటలు [illegible] గాదే. ౨౧౩

శివదీక్షితుండు.

స్వార్థపరార్థనివాస్పద, మర్థిని శివదీక్షితునకు నగుఁ జేయుఁగ న
[illegible] [ము] నిర్మలంబుగ, [illegible] దీక్షితునకు [illegible] పొందుగా. ౨౧౪
[illegible]
[illegible] ¹¹ దీక్షితున [illegible] శివలింగము [illegible] విధిగా.
[illegible] దీక్షితుండు [illegible] పొందుచుఁగా
[illegible] ¹²దీక్షితుండు [illegible] దినగా.
భువి [illegible] సహజభక్తిరతి పుష్టి శిష్యా
[illegible] శాంభవదీక్షా.
శిష్యుఁడు ¹⁴గురుండుగ భజన, మ్మవిరతమృదుభక్తిఁ జేయుచుఁ ¹⁵శివజ్ఞా
నవిదుండు ¹⁶దేవలకుండు గాఁడు, దత్త దీక్షితుఁ డుభయపూజ కర్తుఁడు జగతిన్.

1. సమాలోకనపదపరిలంఘనవిధులనంత. 2. రోయుండునుశివు. 3. బందుచ్. 4. శాంతులు. 5. దీక్షితిపొందుచ్. 6. దేహాములనుపవిత్రులు. 7. విభూతార్థము. 8. నెకొ[illegible]ను. 9. భవనిష్ఠా. 10. భక్ష్యవస్త్ర. 11. సదీక్షితునకునభక్తునికిశివలింగమంబు. 12. దీక్షితుఁడుండే. 13. శాంభవి. 14. గురుండునుగురుండుగశిష్యాభజనమువిరత. 15. శివాజ్ఞానవిధ్యుండు. 16. దేవలునుగురుండునుగాఁడు.

క్షితి నేకగురునిచే దీ, క్షితులెల్లను భ్రాత లంద్రు కృతులందును ద
త్సుతు లగుట(ం) జేసి తద్దీ, క్షితసుతులకు దీక్షవలయుఁ గృ[తి] హాగ్యతకున్.

జనకాదులు చేసినభ, క్తని యోజిత మైనకన్య మానుగ శివభ
క్తున కీ[న]చ్చు విరోధికి, [1]జన దీయం బడయుభక్తి సన దెడ నుడుగన్.

శివభక్తుఁడుకాని పతి.

శివభక్తుఁడ నగు మని పతి, కవిరతమును బుద్ధి చెప్పనగు శివభక్తిం
దవిలిన [2]సతి కతఁ డొడంబడఁ, డెప్పు నేనియు సతని విడుచ నగు భక్తిమెయిన్.

పురుషునకు భక్తి లేదని, పురుషేచ్ఛకు సతన(ం) జనదు పురహరుభక్తిన్ [త్రిశ
బర(ం)గునతి పురుషుని(వి)డియు(ం), బురహరుఁ గొలుచునది స్త్రీ నుతపిడి ధవ

పురుషప్రతికూలత్వ, స్థిరనోటనము సతికి దుర్గతిం [3]జేయును త
త్పురుషుఁడు భక్తుఁడుకేమిం, బురుషుని విడి(చి)యును శివుని(ం) బూజింపు నెపన్.

అనసూయయు సాలాయని, యనసూయుని భార్యయు [4]నిబాధి పాతివ్రత్యవృ
త్తి[ని] శివునిచే నభీష్టము, లనూనముగ(ం) దొల్లి పడసి రచలితభక్తిన్. [శక

విపునక యిది కారణముగ, నన మేసుల నచలభక్తి నర్పించుటతో
ననవృతము లన్యధర్మము, లనారతము [దిని] బోలవం క్రాదియును సల్. [శివ

స్వాభావికములు మరో, ఛా భావము నీ దుకరుణ నగునంతకను
న్నిభంగులఁ బొగడిన శివ, నీభక్తులమహిమ యెఱుఁగనేర్తురె మూర్ఖుల్.

సర్వజ్ఞ రాజశేఖర, సర్వేశ్వర యనుచు నాకపి శాచముఁ బొగడున్
సర్వజ్ఞ రాజశేఖర, సర్వేశ్వర [5]యనుచు నిన్ను జడబుద్ధి శివా. [మహిమ

జడమతు లెప్పుడు దెలి(సి)గొనం, నెవ వారలు శివునిమహిమ యె(ఱుం)గుదురె
జడనిధి వెడల్పులో(తుల), గడు నె(ఱుం)గునె నూతిలో ని కప్పలు బుద్ధిన్.

[6]నెతిఁ జదువు లెన్ని చదివియు, నె(ఱుం)గరు జడమతులు శివున[7]నెట్టిదశాదే [ర్వుల్
యెఱుఁగు నెవంటకములవవి, యొ(ఱ)పుగ ప(డి)యుండ వెల(ం)గు చుండెడిన

వేదపురాణము లె(ఱిఁ)గిన, [8]దోదరుఁ డగు శివుని నె(ఱుం)గ నోపరు పాపుల్
మేదినిఁ జూచియుఁ [9]బూర్జ్వని, కాదిత్యునిఁ గాశికంబు లనునవి గనునే.

మానక చదువులు చదువుచు, వానికిఁ బ్రతికూలుఁ డైనవానిని శివుని
ధ్యానంబు నిన్ను గొల్వని, మానిసిగాడ్దియలు భువి సమాన్యుల గారే.

---

1. జనదీనం. 2. పతి. 3. కేమము. 4. విహారిహాతి. 5. యనుండు. 6. నెఱుం. 7. నిజద. 8. సదాదిము. 9. బగలందిశా.

సాంగముగా వేదములకు, భంగిన వేదాంతములకు బ్రహ్మాదులకున్
లింగస్వరూపవిరహిత, గంగాధరరూప మె[యు]ంగంగాం దలమగునే. ౨౫౫

వనజాననపద్మజోదర, సనకాదులు ముఖ్యబాహ్యసంత్యాగము సే
సినవారు గారు తక్కటి, [1]పినుంగులు బాహ్యంబు విడిచి పెద్దయుం జెడరే.

స్థిరముఖ్యబాహ్యపూజా, కరణము లేదయ్యెనేని గాణకృతాభ్యం
తరవిధి నైనను భక్తిం, బరమేశ్వరుం గొలువకునికి పాపము గాదే. ౨౫౭

పర[మ]హితయథోక్తాభ్యం, తర[2]పూజను విడిచి యేన దైవము నని దె
వ్వర మగు నాస్తిక్యమతిన్, హరుం గొలువనినరుండు పతితుం డనంబడుజగతిన్.

అవికల దేవాసురవర, నివహాసదాపూజనీయనిత్యోత్సవన
చ్ఛివలింగపరాఙ్ముఖమా, నవసంభాషణము లెల్ల నరకార్థ మగున్. ౨౫౯

బాహ్యపూజ చేయవలయును.

ఒడలు గుడి యంతరాత్మయు, బడరుం డనుపలుకు లుడిగి భక్తిని గుడియే
గుడి[యునియు]లింగమూర్తి[యు], బడరుం డని కొలువకునికి పాతకము శివా.

వేదోక్తవిహితకర్మము, హా దేవార్చనవిహీనుం డగుపాషండిం
గా దెదుర్చం జూడం జూచిన, యాదోషము వోవం జూచునది భక్తులకున్.

శివసమయంబున [3]కెడ రెడు, నవినీతుల రెంత పెద్దలైనను మ్రొక్కన్
శివభక్తులకును ద[గద], క్కవిచారుల మ్రొక్కు [లెపుడు]గొనం గాదు శివా.

తా దప్పంగొనంగ నచ్చిం, గా దీం గొనం గాదు గాదు కనం దమలో నా
త్మోపమునం బలుకం గాదు మ, హాదేవపరాఙ్ముఖాత్ము లగుపతితులతోన్.

కాదు సమశయ్య(ం) బొంద[illegible], గాదు సమాసనముసందుం గదియం [4]జరింపం
గాదు వహిం[5]వాసము ను మ, హాదేవపరాఙ్ముఖాత్ము లగుపతితులతోన్. ౨౬౪

చేతోజాతనిమర్దన, ఖ్యాతిగ నినుం గొలువనట్టిపాలసునకు సం
ప్రీతిని గుడుమం బెట్టిన, దాతకు యమదండనంబుం దప్పదు రుద్రా. ౨౬౫

. . . . నించుక లేని నాస్తికస్థితివిషయా
[illegible]దురాచారికి నెయ్యా, గ్యానందము గలుగ నేర్చునయ్య మహేశా. ౨౬౬

కా దతని వేండి కుడువం, గా దతనికి(ం) గుడువం బెట్టం గాదు భజింపం
గా దీం గొన దానమును మ, హాదేవపరాఙ్ముఖాత్ము లగుచరితులతోన్. ౨౬౭

---

1. బరుంగులు. 2. తరపూజనముపిడిచియేనద్దైవమునని. 3. గెడరెడు. 4. జరింపక్. 5. వాసమును నుహా.

అవిరళశివయోగాశ్రయంబుగ, శివయోగరసానుభవవిశిష్టసుఖంబుల్
[1]వదలినయోగులు వివరింపఁ, ద్భవసుఖలేశంబు మఱచి తలఁతురె రుద్రా.
[2]నిన్నెఱుఁగుచుండ నెఱుఁగని, యున్నఁడు శివయోగమున్నఁడనఁబడు మదిలో
నిన్నునుఁ దన్ను నెఱింగెడి, యున్నఁడు శివయోగమున్నఁడనఁబడును శివా.
ఎనసిక యష్టాంగంబై, షడంగమై యొండెఁ బర(ఁ)గు శంకరయోగం
బెడయుడుగ కభ్యసించినఁ, గడుకొని సంసారవార్ధిఁ గడువఁగవచ్చున్.
అష్టాంగయోగభక్తి న, భీష్టఫలప్రదుఁడవైన యీశ్వర నిన్నుం
దృష్టిపడఁ గొలిచి ముక్తిని, శిష్టసుఖాన్వ్యలగుదురు శివయోగాఖ్యుల్.
శివయోగిదర్శనంబున, నవు గంగాస్నానమునుమహాపుణ్యఫలో
త్సవగతి [3]తత్సంభాషణ, నవినయవిధి సకలతీర్థసత్ఫల మదరున్. ౨౭౨
వేదవిదులైనకోటిమ, హీదేవోత్తములు గుడిచి యిచ్చుఫలంబా
హ్లాదంబున శివయోగికి, నాదట భిక్షంబు వెట్టినంతన పొందున్. ౨౭౩
శివయోగిశరీరంబున[నే], శివుఁ డెప్పుడు నుండు నని విశేషప్రీతిన్
శివయోగిఁ జూచి సాక్షా, చ్ఛివుఁ డని కడు భక్తిఁ బూజ సేయఁగవలయున్.

శివనిందకులం జంపవచ్చును.

ధ్రువముగ సర్వప్రాణుల, వవశ్యమునుఁ జేయుటుండునది హింస మదిన్
శివనిందకు లగుపాపుల, నవిచారితవృత్తి(ఁ) జంప వగు నీశానా. ౨౭౪
శివనిందావిషయం బగు, నవమానము సెప్పనట్టి[4]యపస్తకముల్
అవిచారంబునఁ గాల్పఁగ, నవుఁ జెప్పెడివాని(ఁ) జంపనగు నీశానా. ౨౭౫
శివనిందారతుఁ(ఁ) జంపిన, జనుఁడు(ఱ) తత్కారణమునఁ బడ్డిన నీరం
ధ్రునిర్ఘంబుల నీశాన, సన్నిధంబున ముక్తిఁబొందు నరుఁ డీశానా. ౨౭౬
శివ నీతపర్థమొండెను, శివభక్తాంబరమొండె శివవిద్యాచా
ర్యావిషయమొండెను జీవ, మ్మువిసర్జించి[న]నరుండు ముక్తుఁడు రుద్రా. ౨౭౭
సంవ్యాప్తశివ నీభక్తికి, నంహారోపుల విప్రులైన నప్పుడ [5]వేత్తే శ
త్రుం హన్తవ్యా' యనుటను, సంహారించుటయు పథము జనకుల నైనన్.
పావనమైన శివక్షే, త్రాంభానమునందు నొండె ననశనవిధినై
జీవత్యాగము చేసిన, భూవినుతుఁడు మోక్షపదవిఁ బొందు మహేశా. ౨౭౮

---

1. దగిలిన. 2. నిన్నెఱుఁగింపక. 3. దత్ఫలభాషణ. 4. నపస్తకముల్. 5. తత్సి
త్రుంహంతవ్యాయన సం . . . జనకులైనన్.

శివతీర్థములలో నొందెను [1]శి, వాజ్ఞలలో నొందె[(దాను] జీవత్యాగం
బు విధించినమానవుఁడును, భవత్ప్రసాదమున ముక్తిఁ బడయు మహేశా.

చచ్చిన శివభక్తునకుఁ బరలోకవిధులు వలదు.

ఎందును శివార్థముగ మృతిఁ, బొందినపుణ్యాత్ము[2]బంధుపుత్త్రాదులకున్
బొందదు సూతక మతనికి, వందురి పరలోకవిధులు వలదు మహేశా. ౭౨
పెండియు శివార్థమృతునికి, నొందఁ[3]కపరలోకవిధులు నొడఁబడి రే వా
రొంటుండిగి యథాశక్తిం, బండుగ సేయుదురు రుద్రభక్తులకు శివా. ౭౩
పితృలోకవిష్ణులోకము, లతిక్రమించి శివపురికి నరిగెడుభక్త
ప్రతతికిఁ బితృమేధక్రియ, లతిశయముగఁ జేయునాకఁ దజ్ఞుఁడు రుద్రా.
అంతకరిపుభక్తుని దే, హాంతంబున నతనియర్థ మాగముయుక్తిన్
సంతతి గలిగినఁ దత్పుకు, సంతతి కిఁదగదు శైవసంతతి దక్కన్. ౭౪

శివాపచారులకు శిక్ష.

సకలామరదైతేయ, ప్రకరసదారాధ్యమానపాదాబ్జభవాం
తక నీభక్తులదుర్గుణ, శకలంబుల వెదకువాఁడు చండాలుఁ డజా. ౭౫
శివ నిన్నును వేదములను, శివభక్తుల బ్రాహ్మణులనుఁ జెనసాడెడువు
ణ్యవిహీనుఁ డధోగతిఁ బడి, యమింళనరకాగ్ని [4]బాధలందు మహేశా.
శివభక్తులఁ జెడనాడెడు, నవినీతుఁడు ఘోర రౌరవాగ్నులఁ బడి [5]రయ్యా
రవితారకమును గాలుచు, భ్రమముగ వాపఱచుచుండు దురితారాతీ. ౭౭
[6]వెలుపక నీగుడిలోపల, గుఱుకొని యూలాపుపెట్టుకొని యుండెడిపా
దటి జముదూతలు గుక్కలఁ, గ(ఱ)పింతురు మూఁటకట్టు గట్టి మహేశా.
ప్రమదాసంగతి చేసిన, నుమిసిన మ(ఱి)కాళ్లు సాఁచియుండిన శివగే
హములోనఁ జూదమాడిన, నమితమహానరకబాధ లందు మహేశా. ౮౦
పావలు(ఁ) జెప్పులు దొడుకొని, దేవ శివాలయములోనఁ ద్రిమ్మ(ఱు) పాపుల్
వా విడిచి నిగళబంధము, తో వాచఱచుచు[ను] గాలుదురు నరకాగ్నిన్.
కుడిచిన నీళ్లాడిన మ(ఱి), గుడిలోపల నలు(ఁ)గువెట్టుకొన్న [7]నభీష్టం
బడుఁగ[గ] నవ్వెన దుర్గతి(ఁ), బడుదురు బాధలను నధికపాపాత్ము లజా.
గుడిలో ముగ్గట లడిచిన, గుడిలో పెండ్రుకలు వాచికొనినను నెవుడుం
గడువె(ఱ)నక విహరించిన, గడునరి నరకాగ్నిశిఖలఁ గాలు మహేశా. ౮౩

1. శివజ్ఞాలో. 2. త్రిందిపుత్రా. 3. పురికరిగెడు. 4. బాధలందుదురు మహేశా. 5. యా. 6. వెలువక. 7. అభిష్టం.

అతిగర్వోదాసీనత, గతభయుండై శివ! శివోపకరణద్రవ్య
 1ప్రతతులుగాఁ గొన్నన, నతికడచినద్రోహి రౌరవాగ్నులఁ గాలుఁ.
2మృడ నీతోఁటలపువ్వులు, ముడిచిన మఱిగానిఁ గోసి మూర్కొన్ననరుల్
 కడుఁ గాఁగినసూదుల[తో], నడవఁగఁబడి నరకబాధ లందుదురు శివా.
3శివ నీతోఁటలలోపల, శివగృహములలోన నొండె శిశమున 4మూత్రా
 ద్యవకార్యంబులు చేసిన, యవినీతుఁడు ఘోరరౌరవాగ్నులఁ గాలుఁ.
ఉత్తమకులవిద్యాగుణ, 5విత్తోద్యోగాదిసకలవిషయము లెల్లన్
 6రిత్తయ బుద్ధిఁ దలంప ను, దాత్తభవద్భక్తి లేనియధములకు శివా.
కులమునుఁ గలిమియుఁ బ్రాయము, గలిగియుమఱి ముక్కు లేనికాంతయుఁబోలెం
 గులమును గలిమియుఁ బ్రాయము, గలిగియు శివభక్తి లేనికష్టుఁడు రుద్రా.
శ్రీరమణార్చిత దురితని, వారణ నీభక్తి లేని7వారల విద్యా
 చారకులరూపసంపద, లారయఁగా నిష్ఫలంబు లన్నియు రుద్రా.

దక్షాధ్వరధ్వంసము.

సురమునివైదికమతను, స్థిర[ముగ]ద[క్షు]ప్రజాపతి యొనర్చినవి
 స్తరసత్క్రియ దేవభవ, ద్వరహితముగఁ జేసికాదె విఫలత నొందెన్. ౩౦౦
వేదములు ప్రమాణములుగ, నాదిన యొడఁబడియు వాని నతికడచి భవ
 త్పాదనుతి విడిచి 8చెడియెను, పాదరి దక్షుండు వీరభద్రునిచేతన్. ౩౦౧
ఆలరియై శివుఁ బలికిన, పాలనుఁ డని కినిసి వీరభద్రుఁడు ఫాలా
 క్షీలవిలోచనదహన, జ్వాలల మును దక్షుజన్నసాలను గాల్చెన్. ౩౦౨
9భూతములు దర్భత్రాళ్లను, హోతల మెడ లంటఁ గట్టి యూపంబులతోఁ
 ద్రేతాగ్నులు యాగాశ్వము, భూతేశ్వర గంగలోనఁ బోవైచె నజా. ౩౦౩
ఆమిషము(ం) గొని రుద్రుని, రోమజగణపతులు చరుపురోడాశమహా
 హోమద్రవ్యము లెల్లను, నీమహిమం జేసి దక్షునిం జె(ఱ)చి రజా. ౩౦౪
ధర్మాదిసదస్యులు శివ, ధర్మ10విహీనుండు నైనదక్షునిసభలోఁ(గ)
 జేరిచెడి భూతములచే, దుర్మదులై కొట్టువడిరి దురితారాతీ. ౩౦౫
ఎలుకల నడచినవిధమున, నలయుక దక్షాధ్వరమున కనివచ్చినసా
 ధుల మునుల నడిచి చంపిరి, గలహంబునఁ బెరిఁగి ప్రమథగణములు రుద్రా.

---

1. ప్రతతులుంగాళ్లం. 2. మృడునితోంటల. 3. శివునితోంటల లోపలి. 4. మూత్రవ్యనకార్యం. 5. విత్తైద్యోగాది, 6. రిక్తనియబుద్ధి. 7. వారలు. 8. చెడియును. 9. భూతములులు. 10. విహీనుండైన.

కలియుగమునఁ జోరులచే, బలిమిఁ గులస్త్రీలు వడ్డభంగిన హార నీ
కలుషమున నమరవనితలు, వెలయంగాఁ జెడిరి భూతబేతాళురచేఁ. ౩౦౭

[1]గోకులమును గోపాలకుఁ, డాకులమునఁ [2]దోలునట్టు లమరుల నెల్లం
జేకొనక తోలి సంపెను, హాకోపుఁడు వీరభద్రుఁ డతిబలుఁడు శివా. ౩౦౮

మారారిద్రోహునింటికి(ఁ), బేరంటమువచ్చి తనుచుఁ బెలుచను గోసెన్
వైరమున నదితిముక్కును, భారతి[3]నాసికయు వీరభద్రుఁడు రుద్రా. ౩౦౯

ఆలరిదక్షునినోమున, కేలా చనుదెంచి తనుచు నిశానదిశా
. . . . ౩౧౦

నిష్ఠురముగఁ బ్రమథగణ, ప్రష్ఠుండై నెగడువీరభద్రుఁడు దారా
జ్యేష్ఠునిఁ జంద్రునిఁ బాదాం, గుష్ఠంబున ధరణిఁ ద్రొబ్బె గోపమున శివా.

[4]దక్షుశిరంబును రణజయ, శిక్షావిధి యజ్ఞపురుషుశిరమును [5]దునిమెన్
దక్షాధ్వరంబులోఁ బ్రతి, పక్షక్షయకారి వీరభద్రుఁడు రుద్రా. ౩౧౨

వడి మృగరూపము(ఁ) గైకొని, చెడిపా(ఱ)డుయజ్ఞపురుషుశిరము దెగన్రే
ల్చిడిలోన నేసి చంపెనుఁ, గడువీరుఁడు వీరభద్రగణనాథుఁ డజా. ౩౧౩

స్వాహాపతిభామిని యగు, స్వాహాంగనముక్కు నెడమచను మొనయుఁ దగన్
సాహసముతోడఁ జిదిమిన, బాహుబలం బొప్పె వీరభద్రునకు శివా. ౩౧౪

స్వాహాపతి[6]జిహ్వ శివ, ద్రోహునిజన్నమున నాహుతులు గొన్నది[7]యన్
ద్రోహమునఁ గోసివైచెను, బాహుబలుం డైనవీరభద్రుఁడు రుద్రా. ౩౧౫

పోలఁగదక్షుఁడు సత్క్రియ, మేలని చేయుటకు నశ్వమేధము గీడై
కోలాహల మయ్యెఁ గ్రియలు, సాలఁగ శివభక్తి లేకసహజము లగునే. ౩౧౬

కర్మఫలదాత త్రిజగ, న్నిర్మాతమహేశ్వరుండు నిఖిలపశు[8]ప్రా
తర్ముల కధిపతియనిక్రియ, [9]లిమ్ములఁ జేయునది మనుజు లీశ్వరభక్తిన్. ౩౧౭

ఆహరిను రేంద్రముఖ్యను, ధాహాదుల [10]నెల్ల నిట్టు లత్యుద్ధతిమై
దేహములు గోసివైచిన, బాహుబలం బొప్పె వీరభద్రునకు శివా. ౩౧౮

ఆహవమున[ందుఁ][11]దెగి[య], య్యాహవనీయాగ్నిఁ బడియె నట విష్ణుశిరం
బాహా నీకింకరునకు, బాహుబలం బొప్పె వీరభద్రునకు శివా. ౩౧౯

---

1. గోకులమునం. 2. దోలునట్లమరుల. 3. నాసికము. 4. దక్షునిశిరంబును. 5. మేసున్. 6. జింహ్వాయు. 7. యును. 8. ప్రాతమ్ముకాల. 9. లిమ్ముకాల. 10. నెల్లనిట్లుత్యుద్ధతి. 11. దెగియా.

ప్రళయవర్ణనము - గణాధిపులయాటలు.

కర్మక్షయంబు గామిని, నిర్మలమోక్షంబు లేమి నిఖిల[1]పశువ్రా
తమ్ములదుఃఖంబులు గని, నిర్మింతు లయంబు గొంత [2]నిర్వృతికి శివా. 3౨౦
కరుణా[3]కరుఁడవు గావున, విరచితబహుజీవరాశి[4]విశ్రమహేతు
స్థిరమలనిఖిలజగత్సం, హరణము గావింతు కరుణ [5]నతిమహిమ శివా. 3౨౧
ప్రమథులు రుద్రులు[మఱి][6]భూ, తము లనఁగాఁ ద్రివిధ[7]మూలపళములతోడన్
సమసుప్తి[8]నాథ నీగణ, సమూహములు సంహరించు జగములు రుద్రా 3౨౨
కుమ్మరి దరిగొల్చినపి[9]చి, చ్చిమ్ముల నావంబుకడప లెల్ల [10]దరికొనం
గ్రమ్ముగతి నజాండంబులఁ, బ్రస్ఫు భవన్నేత్రవహ్ని ప్రళయమునశివా. 3౨3
భవదుద్భటనిటలేక్షణ, భవజ్జృంభితనిటలవహ్ని పర్వ జగద్వి
ప్లవహేతు వయ్యెఁ బ్రమథుల, కవిరళసుఖహేతు వయ్యె నదియె మహేశా.
లోకంబులు ప్రళయాగ్నిశి, ఖాకలితములై తదగ్నిఁ గాలఁగ(ఁ) [11]బ్రమథా
నీకములు వెరి(ఁ)గి యాడుమ, హాకౌతుకదిఁ దేలియాడునట్లు మహేశా.
త్ర్యంబక నీప్రమథగణా, డంబరవిభవంబు గడు నోడంబడ సంహా
రంబు[ను]వర్ణన సేయఁగ, లంబోదరషణ్ముఖాదులకు నరిది శివా. 3౨౬
ససముద్రద్వీపాచల, వసుమతి వడి మీఁది [12]కెగురవైచి సనక్ష శివా.
త్రసురావాసా[13]కాశము, పెనఁ గ్రిందికిఁ దివ్రుచుఁ బ్రమథవిభుఁ డొకఁడు
కడు మండెడుబడబాగ్నిం, [14]దపకలుసక వడిఁ గూడఁ దిగిచి తననుదుటను బొ
ట్టిడికొని యానందంబున, వెడ సోలుచు నాడుఁ బ్రమథవిభుఁ డొకఁడు శివా.
సకలసముద్రజలంబులు, నొకగణనాయకుఁడు ద్రాగి [15]హుంకృతని త్రేన్చున్
సకలగ్రహతారకములు, నొకగణనాయకుఁడు నాఱ నూఁదు మహేశా.
ద్వీపము లేడును జక్ర, వ్యాపార[16]విధమునఁ ద్రిప్పి వైతురు హా[ఱ]న్
నీపంపునఁ గొందఱు బహు, రూపులు గణనాయకులు విరూపాక్ష శివా.
యీమహిమశృంగములు నిం, ద్రమహాగజదంతములుఁ బ్రతాపముతోడన్
సమసుప్తి దున్సికొని నీ, ప్రమథులుఁ దాలములు వేసి పాడుదురు శివా.33౧
పడ వేసిమృత్యు[17]దేవత, మెడ[18]మడమలఁ ద్రొక్కి దాని[19]మెఱసెడికో(ఱ)ల్
వడిఁ బెఱికికొనిమహోల్కము, లుడుగక త్రిప్పుక్రియఁ ద్రిప్పునొకగణముశివా.

---

1. పశువ్రాతమ్ములు. 2. నివృత్తికిని. 3. కరుణావు. 4. విక్రమ. 5. నుతిమహిమ. 6. భూతలములనంగా. 7. ద్రివిధములం బ్రాసముతోడన్. 8. నాథునిగణ. 9. చిచ్చుమ్ముల. 10. దరికొనిం. 11. బ్రమథాని. 12. కెగర. 13. కాసము. 14. దడయకంపడి. 15. హైబ్బని. 16. విధమునను. 17. దేవర. 18. మండాం. 19. మెఱచెడికోఱల్.

వరుణునిమకరము వాయువు, హరిణముఁ గడిచేసి మ్రింగి యాసురముగ ది
క్కరులం దిని త్రేఁచును శం, కర నీగణనాథుఁ డొకఁడు [1]గడికాఁడు శివా.

కొంద(ఱు)గణపతు లత్త(ఱి), మందరహిమవత్ప్రధానమహితమహీభృ
త్సందోహంబులుఁ గొని కడు, నందముగా నూడుపట్టె లాడుదురు శివా.

సురపర్వతాదిధరణీ, ధరకందుకకేళి సలిపి తత్క్షణమున [2]న
గ్గిరులు వొడిచేసి చల్లుచు, నరుదుగ గణపతులు గొంద(ఱా)డుదురు శివా.

పూని వడిఁ దిగిచి యష్టమ, హానాగమ్ములను [3]మిద్దియలుగా వ్రేళ్లం
మానుగఁ గొంద(ఱు)దాల్తురు, వానిఫణామణులరుచులు [4]వట్టుగఁ బ్రముఖుల్.

ఆదివరాహము వె(రఁ)గిన, యాదంష్ట్రలు వె(ఱి)కి [5]తననిజాస్యంబున సం
పాదించికొని నటించు మ, హాదర్పముతోడ నొకగణాధిపుఁడు శివా. 332

మ(ఱి)యాదికూర్మపృష్ఠము, దొఱయఁగ వడి(ఁ)బొడిచి[6]యందుఁ దూర్చి ఫణీంద్రుం
నెఱిఁ ద్రిప్పటముగఁ ద్రిప్పుచు, నఱలఁగ గణనాథుఁ డొకఁడు వడి నాడు శివా.

నరసింహునికంఠంబును, నరుణజటాకేసరంబు లంబికపాదాం
బురుహమణిపీఠమునఁ బొ, ల్పరుదుగ రచియించు నొకగణాధిపుఁడు శివా.

ప్రమథాధిపతులుఁ గొంద(ఱు), కొమరుగ నొడ్డణము దండ గ్రుచ్చి[న]భంగిం
హిమకరమండలమును [7]సూ, ర్యమండలము దండ గ్రుచ్చి యాడుదురు శివా.

[8]నుఱుమైప(ఱి)యలు వా(ఱ)ఁగ, న(ఱ) చేత నజాండభాండ మవియఁగ వ్రేయం
మఱి బ్రహ్మ యేఁడియనుచు[ను], నఱలఁగ గణనాథుఁ డొకఁడు వడి వెదకు శివా.

వారిజభవునికపాలము, గోరి [9]త్రివిక్రమునివీఁపుకో లెమ్ముతుదిం
జారుగతి నిలిపి ఛత్రా, కారంబుగఁ దాల్చి యాడు గణనాథుఁ డహా. 333

చరణం[బులుఁ]జరణంబులుఁ, గరములుఁ గరములునుఁ [10]బెనఁచి కంఠమున గణే
శ్వరుఁ డొకఁడు దాల్చియాడును, విరించి[11]విష్ణులశవములు విలయమున శివా.

వడి నిడుపుగఁ బెరు(ఁ)గుదు ర, ప్పుడ [12]నిడుపుడిగించి గుజ్జుఁ బొడవగుదురు పి
డ్వడి వలుదత్రుంగు లొల్లక, కడుసన్నము లగుదు రిట్లు గణములు రుద్రా.

[13]వెగడుగ వసురుద్రాది, త్యగణేశసమస్తదేవతారాక్షసప
న్నగగణములన్నియునుఁ జెడి, గగనంబంతయును బ్రమథగణమయ్యె శివా.

---

1. గతికాండు. 2. నగిరులువడిచేసి. 3. ముదియలుగా వ్రేళ్ల. 4. దఱుఁగం. 5. తనని జాస్యంబుగ. 6. యందుగూర్చి. 7. సూర్యమండలమును. 8. నుఱిమై. 9. త్రివిక్రమును. 10. బెనిచి. 11. విష్ణులశబములు. 12. నిడుపుడిగించుకొని గుజ్జు. 13. వెగంపగ.

ఆడుదురు [1]జతులు వెట్టుచుం(ఁ), బాడుదురు[ఁ] గతులు చేసి పరమానంద
క్రీడాసంగతిఁ బ్రమథులు, కూడి వినోదింతు రిట్లుఁ గొమరుగ రుద్రా. ౩౮౬

లోకాలోకము సురపతి, లోకముతోఁ గూడి బ్రహ్మలోకమున(తి)యా
వైకుంఠలోకమునుఁ జెడి, లోక[2]త్రయ మెల్లఁ బ్రమథలోకం బయ్యెన్. ౩౮౭

శివగణవర్ణనము.

ప్రమథగణంబు లసంఖ్యా, తము లీశ్వర యొఱుఁగ వ్రేఁగు దత్సంఖ్యలు వే
దములు[3]"నసంఖ్యాతా"యని, యమరఁగ ఘోషించుచున్న యవిగడ లేమిన్.

సకలకులపర్వతంబులు, నకుటిలగతి గ్రుచ్చి కంఠహారముగా [4]నా
ళ్కాకమాటు భవద్గణనా, యకుండుఁ[దాఁ]దాల్చుఁ బర్వతాభరణుఁ డజా.

పరివిలయ[5]వేళ మేరువుఁ, బరిమాల్చుటఁ జేసి [6]మేరుపాతనుఁ డనఁగా
బర(ఁ)గిన[7]గణనాయకుఁ డొక(ఁ), డరుదెవ్వరికైనఁ బొగడనక్కజుఁడు శివా.

ఒండేమి సమస్తబ్ర, హ్మాండంబులుఁ బూసపేరులై యుండఁగ ను
ద్దండగతి గ్రుచ్చి యాడఁగ, నండాభరణుఁ డన నెగడె నతిబలుఁడు శివా.

వెండి హరిబ్రహ్మాదుల, రుండము లాభరణములుగ . . . . .
రుండాభరణుఁడు నా నధి, కుండు భవద్గణవిభుండు గురుభుజుఁడు శివా.

వెండియు నానాకారులు, వెండియు నానాప్రతాపవిక్రమవిభవుల్
దండితదైత్యేంద్రులు వర, గొండప్రియ నీగణములు గొంద(ఱు) రుద్రా.

లాలాసురవక్షస్థలి, కీలాలజలప్రవాహకేళీలోలా
భీలత్రిశూలహస్తులు, [8]హాలహాలాంకులు భవద్గణాధిపులు శివా. ౩౯౪

రాజార్ధధరులు నరసుర, రాజామరభయులు రాజరాజసఖులు గో
రాజపతాకులు గేశవ, రాజప్రియ నీగణములు [9]రాజాభరణా. ౩౯౫

బ్రహ్మాభివంద్యముఖ్యులు, బ్రహ్మకపాలావళీ[10]విరాజితులు పర
[11]బ్రహ్మాకారులు . . . , బ్రహ్మేశ్వర నీగణాధిపతులు కపర్దీ. ౩౯౬

శ్రీరమణులు సకలజయ, శ్రీరమణులు వేదశాస్త్ర[12]శివతత్త్వవిదుల్
శీరాలప్రియ భోజన, హారాజప్రియ [13]భవద్గణాధిపులు శివా. ౩౯౭

[14]వివిధాబ్ధిమహాజలధర, రవులు గణేశ్వరులు మలయరాజప్రియ . . .
. . . , . గొంద(ఱు), భువనత్రయసుందరులుఁ ద్రిపురదహన శివా. ౩౯౮

---

1. జెతులు. 2. త్రయం మెల్ల. 3. నసంఖ్యాతా. 4. నొక్కొక్క. 5. మేళ మేఱువు. 6. మేలం పాతనుండ. 7. గడనాయకుఁడరుదేవురకైన. 8. హాలాహాలాంకులు. 9. రాజరాజాభరణా. 10. విరాజితులు. 11. బ్రహ్మాకారులు. 12. శివతత్త్వవిదుల్. 13. భవద్గణాధిపుంగవులు. 14. వివిధాబ్ధి.

శ్రీశ్రీదిగంబరులు నా, క్ష్మాశ్రితమహిములు జగత్ప్రసిద్ధులు భక్తి
శ్రీశ్రితహృదయాంభోజులు, శ్రీశ్రిత నీ[1]గణము లెపుడ జేయుదు రుద్రా.

లంబోష్ఠలంబనాసిక, లంబోదరలంబనేత్రలంబశ్రవణుల్
లంబహనులంబజిహ్వులు, సంబా ప్రియ నీగణాధినాయకులు శివా. ౩౬౦

అజకర్ణు లశ్వకర్ణులు, [2]గజకర్ణవరాహకర్ణఘంటాకర్ణుల్
త్రిజగద్రమణీయులుఁ దెలు(ఁ),గు[3]జోమయ్యప్రియనీగణములుగొండఱురుద్రా.

అజముఖవరాహము[ఖులును], గజముఖమార్జాలముఖులు గణనాయకు లం
డజముఖులు వెండి యప్పుడు, నజామరుల కధిక తేజు లాశ్చర్యు లజా. ౩౬౨

గోముఖులు [4]వరాహముఖులు, సామజముఖు లుష్ట్రముఖులు సారంగముఖుల్
భీమవ్యాఘ్రముఖులు నా, నాముఖులు భవద్గణాధినాయకులు శివా. ౩౬౩

నానావర్ణసమేతులు, నానారూపధరు లర్ధనారీశ్వరు ల
శ్వాననమహిషాననసిం, హాననశరభాననులు గణాధిపులు [5]శివా. ౩౬౪

ముఖ[6]పాదులు పాదముఖుల్, ముఖకుక్షులు కుక్షిముఖులు ముఖహీనులు ష
ణ్ముఖపంచముఖచతుర్ముఖు, లఖండవిక్రములు నీగణాధిపులు శివా. ౩౬౫

ద్విముఖత్రిముఖగణాధిపు, లమేయ గుణు లురుతరముఖసహస్రముఖు(ల్స)
ప్తముఖాష్టముఖనవముఖద, శముఖులు నీకింకరులు విచారింప శివా. ౩౬౬

బాహుముఖులు ముఖబాహులు, బాహూదరు లుదరదీర్ఘబాహులు[7]గొండ(ఱ్)
బాహూరులూరుబాహు[8]ల,బాహులుబహుబాహు లేక బాహులు ప్రమథుల్

బహువక్త్రు లేకవక్త్రులు,బహుదంష్ట్రు లదంష్ట్రు లధికబలసంపన్నుల్
బహునేత్రు లేకనేత్రులు, బహుకర్ణు లకర్ణు లెన్నఁ బ్రమథులు రుద్రా. ౩౬౮

బహు[9]జిహ్వు లేకజిహ్వులు, బహు[10]పాదు [ల]పాదు లేకపాదులుగొండ(ఱ్)
బహుఘ్రాణులు బహుమేఢ్రులు, బహురూపులు నీగణాధిపతులు కపర్దీ.

గణుతింపఁగ మ(ఱి)ఁగొండ(ఱు), [11]గణపతులుఁ గపాలమాలికా[12]విషధరకం
కణచంద్రకళాభూషణు, లణిమాదిగుణాన్వితులు మహాత్ములు రుద్రా. ౩౭౦

పింగళకపర్ద[13]డమరుక, గంగాభసితాంగరాగఖట్వాంగధరుల్
భృంగిరిటిప్రియ నీగణ, పుంగవులు సమస్తలోకపూజితులు శివా. ౩౭౧

---

1. గణములజేయుదు. 2. గజకర్ణులువరహాకర్ణ. 3. జోమ్మయ్యప్రియ. 4. వరాహముఖులును. 5. రుద్రా. 6. పాదులుపాదముఖును. 7. కొందఱుబహూరు. 8. లుబహుబాహు. 9. జిహ్వులేక. 10. లేకపాదులు. 11. గణపతులుంగొందఱు గణపతులుంగపాల. 12. విసధర. 13. డమరుగ.

కంటకనరసింహాశివో, లుంటాకు లినేందువహ్నిలోచను లుగ్రుల్
ఘంటాకర్ణప్రియు ని, ష్కంటకులు భవద్గణాళి గౌరవ [1]మహిమన్. 3౭౨
నీలగ్రీవులు శుంభ, త్ఫాలా[2]భీలాక్షిదహనభస్మీకృతదు
శ్శీలత్రిపురమహాసుర, కోలాహలు లెన్న [3]బ్రమథకుంజరులు శివా. 3౭3
త్ర్యక్షు భవద్గణనాయకు, [4]లుక్షేంద్రారోహణులు [5]మహోక్షపతాకుల్
దక్షాధ్వరవిధ్వంసులు, [6]సాక్షాత్పరమార్థతత్త్వసమ్యగ్జ్ఞానుల్. 3౭౪
కరినరసింహవ్యాఘ్రా, సురచర్మధరు ల్మహోగ్రశూలధరు ల్భీ
కరపన్నగేంద్రకంకణ, ధరులు భవద్గణము లధికదర్పితులు శివా. 3౭౫
నారాయణాదిసురదను, జోరగమునిమానవేంద్రయూథసదాలో
కారాధ్యమానచరణాం, భోరుహులు గదయ్య ప్రమథ[7]పుంగవులు శివా.
చక్రాసహవిక్రములుఁ ద్రి, విక్రములుఁ గపాలధరులు [8]విధిమస్తకదా
మాక్రాంతోదరు లాజి, ప్రక్రమపాలనులు ప్రమథవర్గము రుద్రా. 3౭౭
మురవైరిపంకజాసన, శిరోవిభేదకులు సకలశివధర్మవిదుల్
భరితజగదంతరక్షా, పరాయణులు భూరిభుజులు ప్రమథులు రుద్రా. 3౭౮
[9]ధరితశిఖండులు ముండులు, గురులఘువులుస్థూలసూక్ష్మకుంజరదీర్ఘుల్
పరికింపఁ గామరూపులు, హర కొంచ(ఱు)మీగణంబు లతిశాంతాత్ముల్.
నానానామాంకితులు స, దానందులు సాంబరులు దిగంబరులు మహా
దానవవినోదులు ప్రమథులు, నానానురహరులు ప్రమథనాయకులు శివా.
వీరాచార్యాచార్యులు, వీరవ్రతవిదు లవార్యవిక్రములు మహా
వీరావతారు లసములు, వీరేశ్వర నీగణాళి విష్ణువరేణ్యా. 3౮౧

సద్భక్తుల మహిమ.

స్వేచ్ఛాచారవినిష్ఠితు, లిచ్ఛావ్యాపారముక్తహృదయులు [10]భవపా
శచ్ఛేదనకారణులు ద, యాచ్ఛాదితమనులు నీగణాధిపులు శివా. 3౮౨
సర్వజ్ఞు[లు]సర్వగతులు, సర్వశుభోదయులు సర్వసంగత్యాగుల్
సర్వపరిపూర్ణు లెప్పుడు, సర్వేశ్వర నీగణములు శాశ్వతులు శివా. 3౮3
[11]గతవిధినిషేధలౌకిక, గతులు మహామతులు పరమకారుణ్య[12]లతా
కృతికరులు సకల[సు]గుణా, న్వితులు శివజ్ఞానరతులు నీప్రమథు లజా. 3౮౪

1. మహిమమున్. 2. భీలాక్షు. 3. బ్రమథకుంజరుండు. 4. లుక్షేంద్రారోహనులు. 5. మహోక్షపాతకుల్. 6. సక్షాత్పరమార్థ. 7. కుంజరులు. 8. విధిమస్తకస్థామా. 9. దరితశిఖండులముండులు. 10. నవదాశాచ్ఛేదన. 11. తగవిధినెసధ. 12. లతాకృతకరులు.

అరుదుగఁ బురాణములలోఁ, బరువడి మును సెప్పియున్న భంగి గణాడం
బరవిభవము వర్ణించితి, ధరణీధరవంద్య నాయథాశక్తి శివా. 3౮౫

తన్ను గణములోఁ జేర్పుమని కవిప్రార్థన.

దేవా సంసారాంబుధి, లో వెలువడఁ జేసి ప్రమథలోకం బెఱుఁగన్
నావాఁడు వీఁడు నుండీ, నావే[న] న్ను[ం]పవే గణంబులనడుమన్. 3౮౬

ఒండేమి మల్లికార్జున, పండితుఁ డన నుండుకంటెఁ బ్రమథులలో నె
న్నండొకో నీయాజ్ఞోన్నతి, నుండఁగఁ గాంతు ననికోరుచుండుదు రుద్రా.

1పరమేశ్వర నీప్రముఖుల, చరితలు సతతమును విన్నఁ జదివినఁ బ్రమథ
స్మరణము చేసిన శుభములు, దొరకొను దురితంబు లెల్లఁ దొలఁగు మహేశా.

దేవ భవదీయభక్తు లు, మావల్లభ[భ]క్తియోగ2మార్గమ్ములు నా
నావిధము 3లందు రవియును, గోవిందాదులకు నె(ఱుఁ)గ గోచరమె శివా.

ఏభంగిఁ దలఁచు భక్తుం, డాభంగిన నీవు నెగడి యవిరళభక్తి
స్వాభావికత్వపరమ, ప్రాభవవిభ[వ]మున నతనిఁ 4బ్రఋతింతు శివా. 3౯౦

కొందఱు భక్తుల చరిత్రములు.

తనుఁ గన్నతండ్రితల(ఁ) దెగఁ, దునిమి భవద్భక్తియుక్తి ధూర్జటి యొకఁ డ
త్యనుపమగుణ[నీ]పదవికిఁ, జనఁడె ప్రసిద్ధంబు గాఁగఁ జండీశుఁ డజా. 3౯౧

5తనకన్ను పుచ్చి యొకఁ డ, త్యనుపమమాభక్తి 6నీపదాంబుజములు నే
ర్పునఁ బూజించి సుదర్శన, మనుచక్రము 7పడసెఁ గాదె యచ్యుతుఁడు శివా.

శివనిందాశ్రవణము[నన్], 8భవాని తన దేహ మాత్మపావకమునకున్
హవి సేసిగాదె భక్తిని, భవదర్ధాంగమున నుండఁబడసె మహేశా. 3౯3

శివనింద వింటి 9నని ప్రా, ణవియోగాగ్ని[ని]10యథారుణాధరుఁడైకా
దె విరాజిత11గణపదవికి, భువినెగడెను వ్యాఘ్రపాదపుత్రుఁడు రుద్రా. 3౯౪

దేవ నిను వీరభక్తిని, బోవక తనతలలు ద(ఱి)గి పూజించి పడిన్
రావణుఁడు చంద్రహాసము, దేవేంద్రజయంబు పడసె [దె]ల్లముగాదే. 3౯౫

చేతులు రెండును దునిమి మ, హాతాత్పర్యమున 12మిమ్ము నర్చిం[చి]జగ
త్ఖ్యాతముగ మగుడఁ బడయఁడె, ఖ్యాతిగ నీచేత 13భట్టబాణుఁడు రుద్రా.

గొ(ఱి)యలపా ల్నిమిాఁదను, నెఱయఁగఁ బిదుకునెడఁ [ద]ండ్రినిష్ఠురుఁ డైనన్
మ(ఱి)వానిఁ జంపి నీవఱు, గొలఁడె గణపదవి(ఁగా)టకోటుఁడు రుద్రా.

1. ప్రమథేశ్వర. 2. మార్గములబలునా. 3. లంద్రవియును. 4. "బ్రతికింతు" అని యుండవలయునేమో. 5. తనుకన్ను. 6. పాదాంబుజ. 7. పడిసె. 8. భవానిఁదన. 9. ననిం బ్రా. 10. అర్థముచింత్యము. 11. గుణ. 12. నందునిమియర్చిజగ. 13. బట్టబాణుండు.

అరుదుగ శివాగ్నిఁ దనయొడ, లురతరశివభక్తి వీరహోమంబుగఁ జె
చ్చెరఁ గోసి వేల్చి నీదయ, సరి ముక్తికిఁ జనఁడె వీరశంకరుఁడు శివా. ౧౯౭

కన్నులు రెండునుఁ బుచ్చుచు, మన్నీశ్వర సోమవార[1]మున మాంగరలో(ఁ)
బన్నుగ శివనాగయ ని, న్నున్నతిఁ [2]బూజించి పదయుఁ బొందఁడె రుద్రా.

తనకొడుకుఁ దునిమి వంటక, మొనరఁగఁ గావించి నీకు నొప్ప నివేదిం
చి నదాన హెచ్చి ముక్తికిఁ, బొనరఁగ(ఁ) జిఱుతొండసంబి పోఁడె రుద్రా.

కోరి తనశిరము నీపద, నీరజములఁ బూన్చి భక్తి నీలాపున జం
బూరిమహాకాళయ్య యు, పార్థైశ్వర్యము పడగ(ఁ) బడయుఁడె రుద్రా.

మొ(ఱ)టదవంకయ దనతల, లఱిమొల్వఁ దఱిగి నీపదాంబుజములఁ గ్ర
చ్చ(ఱ)ఁబూన్చి మగుడఁ బడయఁడె, నెఱయఁగ నిను నమ్మి భక్తి నీచేత శివా.

శిరము దెగఁగోసి నీపద, సరసిజములఁ బూన్చి నీప్రసాదంబున శం
కర మూన్నాళ్లకుఁ గరుణా, కర గోవిందయ్య[డు] [3]వడసెఁ గటకమున శివా.

వరగొండచక్రవర్తికిఁ, [4]గరుణింప జగత్త్రయప్రకాశితభక్తి
స్థిరుఁ డనఁ బడసె[ను] క్షితి నీ, పురమునకుం బొందితోన పోవఁగ రుద్రా.

తపిలి తనయూరి[5]యూబా, లవృద్ధము మున్ను పూనిపి లాలితముగ నీ
శివలింగముతోఁ గూడఁడె, శివ నీదయ నొడయపిళ్ల శ్రీక్షేత్రమున శివా. ౨౦౪

ఒక్కఁడె దైవము శివుఁ డని, నిక్కము సేయుటకు ముడిచె నిప్పులు చీరకా
న్నుక్కక శ్రీపతిపండితుఁ, డక్కజముగ విజయవాడ నలజమ్మి శివా. ౨౦౫

కడుఁ[6]జోద్యము భక్తులకును, గడుఁ గూర్చుట నీదుభక్తిగౌరవమునకుం
గడు మెచ్చి రొడయనంబికి, నెడవోయితిగాదె లంజయింటికి రుద్రా. ౨౦౬

త్ర్యంబకుఁడె దైవ మని చి, త్తంబునఁ గడు నమ్మి నిన్నుఁ దడయక భక్తిన్
సంబిమఁ గిన్నెరబ్రహ్మయ, యుంబిలిచినఁ గరుణ వారితో నున వె శివా.

అమితదృఢభక్తి నీవయు(ఁ), గొమరుగఁ బరిజనులతోడఁ[7]గూడను శివలో
కమునకు దేహముతోడన, రమణీయముగాఁగ మలయరాజు జరిగె శివా. ౮

మానలీలామృతవచనా, స్థిరనిరుపమభక్తిఁ దనదుదేహముతోడన్
సురుచిరవిమానమున నీ, పురమున కుప్పటుఁడు [9]ప్రీతిఁ బోవఁడె రుద్రా.

---

1. మున. 2. బూజింపుమన్న నొప్పంగ. 3. పడసెం. 4. గరుణించి. 5. యూబాల వృద్ధులును. 6. జోద్యముగ. 7. గూడెంచె. 8. ఈ పద్యము తరువాత "తన కొడుకుఁ దునిమి" యను పద్యము మరల వ్రాయంబడినది. 9. ప్రీతి.

ఒకఁబకఁ గుమ్మగగుండయ, పడి(ఁ) గడవలుచేసి చ(ఱ)చువాద్యములకు న
క్కడఁ బ్రీతి [1]నాడి తప్పుడు, బెడ(ఁ) గడరఁగ నతనిభక్తి పెంపునకు శివా. ౮౧౧
[2]నరు లెల్లం జూడ నిజో, దరము ప్రవేశింపఁ గాదె తనకట్టిన[3]యుం
బర మొకమూరెఁడు దోఁపఁగ, నరియమరా జరిగె [4]ముక్తుఁడై నీకరుణన్.
భయముపెడి నిన్ను నమ్మిన, జయమునఁ దరియఁబడి నడచుసాహసమున నీ
దయ నిండిపా(ఱు)నది దా, రయముడిగెను ముసిఁడిచౌండరాయనికి శివా.
తనుఁ గని మ్రొక్కినఁ "దీర్ఘా", యని పలికినపిదపఁ జచ్చె నాఁటది[5]తగునే
యనఁ బ్రాణమువడసెను హా, రనిదయతో ముసిఁడిచౌ[ం]డరాయఁడురుద్రా.
తనలంజయునుం జిక్కియు(ఁ), దన[6]లంజియబంధుజనులు దానును జనఁడే,
జనులెల్ల(ఁ)జూడ మలహణు, నిను సంస్తుతిచేసి దేవ నీపురమునకున్. [౮౦
పెలయఁగ[7]నాఁబోతులుఁదప, సులుమృతులైన[8]యెదురరాఁగ(ఁ)జూచుచు(ఁ)బ్రా
బులువడయఁడె నీదయ నా, రలకప్పుడె ముసిఁడిచౌ[ం]డరాయఁడురుద్రా.
పెనిమిటి శివభక్తుఁడు గా(ఁ), డని యొల్లక రోసి నిన్ను నడిగిన రాత్రిన్
జనఁ బడసెఁగాదె శంకర, గొనకొనఁ [9]బుంస్త్వమ్ము నాఁడుఁగూఁతురు నీచేన్.
కెంబాగి బోగిదేవని, వెంబడిఁ జని వచ్చి వీడువీరంబుల లిం
గంబులు వడి [10]విప్రులు లీ, లం బొగడఁగ నిట్టినత్సలత్వము గలదే. ౮౧౮
విన్నపముసలిదియంబలి, మున్ననినివేద్యంబు సూపి మ్రొక్కుచు నీకున్
సన్నుతభక్తిని మాదర, చెన్నయ నీకరుణ [11]ముక్తి చేకొనఁడె శివా. ౮౧౯
కూడి జగమెల్ల నోపక, [12]యోడినశివభక్తిమహిమ యుత్కృష్టముగా
[13]నేడర బంకయ చూడఁగ, దేడర దాసయకుఁ దలుపు [14]డెఱవదె రుద్రా.
శంకర నీకింకరుఁ డ, భ్రంకషముగ నేత్రవహ్ని(ఁ) బరదైవములన్
బొంక [15]మడఁగింపఁడే భువి, శంకరదాసయ్య నీప్రసాదమున శివా. ౮౨౧
[16]కడవఁగ నేరక మ్రొక్కిన, నడు [17]మప్పుడు వ్రస్సిపడ జినప్రతిమ మహిన్
బడియందు వైజకవ్వకుఁ, బొడసూప వెలింగమూర్తి(ఁ) [18]బురహరదయతోన్.
కడిచేసి పెట్టఁగాఁ గొని, నడిసనఁ గటకమున సురియచముఁడయగారిన్
గడు(ఁ) గరుణించి [19]జగమ్ములు, గెడఁగూడి నుతింప నారగింపవె రుద్రా.

---

1. నాలిదప్పుడు. 2. నరుదెల్లంజూడదరము. 3. యయుంబ్బర. 4. ముక్తుండే. 5. గన్నై యనంయనంబ్రాణముదడసె. 6. లంజయు. 7, నాబొంతులు. 8. యెదురాంగ, 9. బుస్వత్వ మాంఁడుం. 10. విపులిలం. 11. భక్తి. 12. యాడిన. 13. నేడరబకయం. 14. డెలవెలె. 15. మడిగింప్పం. 16. కడవంగననేరక. 17. మప్పుడుస్సిపడజిన. 18. బురహరు. 19. జగ్గములు.

5*

తా ముందరఁ [1]జవి నూచిన, యామాంసము నీకుఁ బెట్టి యతిశయభక్తిన్
వ్యామోహంబున నీవయ, గా ముక్తికిఁ జనఁడె [2]యె(ఱు)కగన్నప్పఁ డజా.
[3]భావనయభక్తి నీకును, భూవినుతుఁడు మేలుకబ్బములు సెప్పి మహా
దేవ తన[4]వృష్టి శివలో, కావాప్తిం బడిసెఁ గాదె యంబన నీచేన్. ౨౨౫
ఇమ్ముల [5]విపినమ్ముల ని, త్యమ్మును శివలోకమునకుఁ దడయక చనవే
నమ్మిన నీభక్తుం డగు, జొమ్మయ [6]చంపినమృగములు చోద్యముగ శివా.
స్థిరభక్తియుక్తిఁ దృణమున, నరుదుగఁ[దా]నిలిచి భక్తుఁ డనుదయుఁ గంచిం
గరికాలచోడ[7]నృపతికిఁ, గురియింపవె పసిఁడివాన గోరినభంగిన్. ౨౨౭
అవిరతదృఢభక్తిం గే, శవరాజు శిరంబున[ందు] సన్నిహితుఁడ వై
భువి లింగమూర్తి సేకొని, యవతారము చేయవే మహామహిమ శివా. ౨౨౮
పూసి వడి నేడురినాళుల, పీనుఁగునకు వీరభక్తిఁ [9]బ్రీతాత్ముఁడవై
ప్రాణం బొసఁగితిగాదె ద, యానిరతిం గదిరి రేమగార్యునకు శివా. ౨౨౯
నీపురమునకు[న్]శివ నీ, ధూపా[న]సరమున ఘంటతోడనె భక్తి
వ్యాపారంబున నోహిళుఁ, [10]డాపొయె ననంగఁ బోవఁడయ్యెనె రుద్రా.
అనమేశుఁణ శివభక్తుం, డనమశ్రేష్ఠుఁ డని పలికి యన్యులతోడన్
బొనపోరై బండారువు, బసవఁడు వినమెత్తి త్రావి బ్రతుకఁడె రుద్రా.
వసుధ నుమేశుఁడె దైవము, ప్రసాదము పవిత్ర మీశుభక్తులె కులజుల్
పొసపో రని బండారువు, బసవన విస మెత్తి త్రావి బ్రదుకఁడె రుద్రా. ౨౩౨
కుసుమశరారి శివలిం, గసమేతులు దక్కఁ బొందఁ గాదని నిర్యా
ల్యనుఖం బని బండారువు, బసవన విసమెత్తి త్రావి బ్రతుకఁడె రుద్రా. ౨౩౩
అలపూరివీరభక్తికి, నలి నెంతయు మెచ్చి పాండ్యనాయకు[కడకి]
మ్ముల నీవ వచ్చి పీఠము, వెలయఁగఁ జేకొంటి కాదె విష్ణునరేణ్యా. ౨౩౪
స్థిరభక్తి నీకుఁ బొడుచు(ఁ), బురహర తనచేతితాళములతోడనె చె
ప్పెర మీ(ఁ)దికి నెగసి భవ, త్పురమునకు[ను]శంకరుండు పోవఁడె రుద్రా.
కొడుకని చేకొని నిన్నును, నాఁడ[మరి] ప్రీతి బెజ్జమహాదేవి మహిన్
గడకొని యాంశిసభక్తికి, నోఁబని యాయమను [11]ముక్తియొసఁగవె రుద్రా.

1. జని. 2. యఱుఁగన్నప్ప. 3. భావనియనిక్తి. 4. ద్రిష్టు. 5. విపినముల.
6. చపిన. 7. నృపుఘం. 8. నాగ్ల. 9. ప్రీతాత్ముండై. 10. దాపాయె. 11. భక్తి.

తన[1]గుజ్జము సతులును బరి, జనులునుఁ దనతోడ రాఁగ శాశ్వతభక్తిన్
జనియె భవత్పురమునకు[ను], [2]గొనకొనఁగఁ గొవరారపాలఘూర్జరుఁడు శివా.
గుడివడుగు దాఁచి కుంచియ, పొడసూపక తలుపు వెట్టిపోయిన నీవ
ప్పుడె తలుపు దె(ఱ)చి భక్తికిఁ, బొడసూపవె కిన్నెరునకుఁ బురసంహారా.
కడుఁగడు రౌద్రంబున జ[త], పడుమదకరి(ఁ)జంపి యపుడ [3]పడయుఁడె భువి ను
క్కుడఁగియు బిజ్జలుఁ డడుగుడు, మడివలుమాచయ్య భక్తి [4]మహిలోఁ గలదే.
చోడని[5]యేనుఁగుఁ జంపుచు(ఁ), జోడనిశివభక్తిమహిమచొప్పడ నీచే
రూఢిగఁ గ్రమ్మ(ఱ)ఁబడయుఁడె, [6]యోడకయిఱుదత్తుఁడనఁగ నొకభక్తుఁడజా.
రావీధి యేచి యెక్కిన, మావంతునిఁ జంపి వచ్చు[7]మదకరి దనపై
[రా] వె(ఱ)చిమగుడఁ బా(ఱ)దె, బావురి[8]బ్రహ్మయకు నీప్రభావమున శివా.
భూతలమున నిది యంతయు, [9]నూతన మని పొగడ నేడునూ(ఱే)ండ్లు మనం
డే తనరుభక్తిఁ ద్రిపురా, రాతీ సకలేశు మాదిరాజయ్య శివా. ౨౨౨.
[10]ఎడపక పూజాంతమునన్, [11]చిడిముడిపడి ఘుర్ఘురములు సెలఁగఁగ నీ వె
ప్పుడు మెచ్చి భక్తి కాడుదు, వడిఁ జేమరచక్రవర్తి వాయింప శివా. ౨౨౩
నమ్మినభక్తుఁడుఁ గన్నడ, [12]బమ్మయసద్భక్తిమహిమ పరికింపఁగ లో
కమ్ములఁ జోద్యముగాదె య, ధర్మంబును ధర్మమయ్యెఁ దత్త్వాతీతా.
పనువడి మ(ఱి)యు ననేకులు, ధర బాణమయూరకాళిదాసాదిమహా
పురుషులు [13]దృష్టప్రత్యయ, వరములు నినుఁగొలిచి కనిరి వరభక్తి శివా.
వలయునని దేవ[14]కొంద(ఱ), నెలకొని పేర్కొంటిఁ గాక నీచేత వర [illegible]కున్.
మ్ములు వెలయఁగఁ బడసినభ, క్తులకొలఁదెఱుఁగుదుననఁగఁ గొలఁదియె నా

భక్తిమహిమ.

[15]మహిలోఁ గేవలభక్తివి, రహితములై చేయఁబడికరంబును దుఃఖా
[16]వహమై దక్షుఁడు సేసిన, విహితక్రియ [17]లెట్టు లట్లవిఫలంబు లగున్.
నీపదభక్తుఁడు సేసిన, [పాపంబు]ంబుణ్యమగు[18]నభక్తులు సేయన్
[19]బాపమగుఁ బుణ్యమైన ను, మాపతి [20]నీతలఁపె వేదమార్గం బయ్యెన్.
మొల్లల వైచినలక్ష్మీ, వల్లభ[సుతుఁ] [21]గాల్పవే యవారితవృత్తిన్
[22]మొల్లమిగ ఱాల వైచిన, యల్లగణాధిపున కీవె యపవర్గ మజా. ౨౨౪

1. గుజము. 2. గొరకొనఁగ. 3. పడయండె. 4. మహిమంగలదే. 5. యెనుగం. 6. వోడక. 7. మదకరిందనపై. 8. బ్రహ్మయ్యకుని. 9. నూంతన. 10. యడప. 11. చిమణిగ. 12. బ్రంహ్మాను. 13. దంష్ట్ర. 14. కొందరు. 15. కావునం. 16. వహమయ్యె. 17. లెట్లట్లవిభవంబులగున్. 18. ను. 19. బాపమగుపుణ్య. 20. నీవలపె. 21. గొల్పవె. 22. మొల్లమురిఱల.

కావున సకలక్రియలును, గేవలభక్తిప్రయుక్తికిని సరిగామిఁ

గేవలభక్తియ మేలని, గోవిందవరేణ్య [1]వరదుఁ గొలువవె శంభుఁ. ౨౫౨

వనజాసనవనజోదర, సనకాదుల కెఱుఁగరానిశాశ్వతమహిమన్

దనరినభక్తికి శంభుఁడు, నానఁగ(ఁ) గడు మెచ్చి భక్తునొద్దన యుండున్.

ఈనిచ్చలుఁ గొనియాడెడు, నానావిధము లగునిత్యనైమిత్తికక

ర్మానుష్ఠానము లొల్లఁడు, దా నెప్పుడుఁ గూర్చు శివుఁడు దనభక్తునకున్.

ఫలములు గుఱితిడి శివపూ, జలు చెప్పెడిచదువు లెల్ల శాశ్వతపదవిన్

వెలసిన కేవలభక్తి, [2]స్థలముల వర్ణించి చదువ [3]దద్దయుఁ దగునే. ౨౫౩

శ్రీలింగదేవుభక్తుల, కాలక్ష్మీశాబ్జసంభవాదులపదవుల్

తూలాయమానములు స, ల్లీల శివానందసుఖవిలీనుల యగుటన్. ౨౫౪

కేవలము శివుఁడుఁ దనకుం, [4]గావలె నని గోరునట్టిఘనుఁ డెవ్వండే

గేవల మాతఁడ తనకుం, [4]గావలె నని కోరు నట్టికాంక్షను శివుఁడున్. ౨౫౫

ఈవిధి విధినిషేధము[లు]గల, చదువులకును స్వామిభృత్యసంబంధమునం

బొదలిన కేవలభక్తికి, నొదసినకూటంబు గలదె యూహింపంగన్. ౨౫౬

ఫలియించు విధినిషేధం, బులవలనను బుణ్యపాపములుఁ దత్కర్మం

బుల నగు నమ్మ్యో[5]లోకం, బులు భోగాంతమున మఱియుఁ [6]బుట్టుక కలుగున్.

కావున[ను] విధినిషేధవి, భావనుఁడై యుభయకర్మఫలవిరహితుఁడై

కేవలనిష్ఠ[ం] గొలుచుట, భావింపఁగ శుద్ధభక్తిపథము ధరిత్రిన్. ౨౫౭

పరమేశ్వరుఁ డగుశంభుఁడ, శరణం బని భక్తి [7]నమ్మి శంకరుఁ గొలువన్

దొరకొను భృత్యాచారము, సరియే పెఱమంత్రతంత్రజాలము లెల్లన్.

[8]విధి వే(ఱ)కలదె భక్తియ, [8]విధి విధిసహితముగ భక్తి[9]విరహితుఁడై తా

[8]విధియించియశ్వమేధము, [8]విధిపుత్త్రుఁడు దక్షుఁడైనవిధ[10]మెఱుఁగరొకో.

[11]పృథువిధినిషేధలోక, [12]ప్రథితోభయకర్మరాశిఁ బ్రాపించెన్ నీ

[13]పథవర్తిని తేపాయము, యథాతథా''యనుటఁ జేసి యంబారమణా.

[14]శివునకుఁ దనువును మనువును, శివభక్తులకును ధనంబుఁ జిత్తప్రీతిన్

భువి నిచ్చి యెల్లవారికి, శివుఁడను నేసనక యునికి శివభక్తి యగున్. ౨౫౯

---

1. వరుదు. 2. స్థళములు. 3. గద్దయు. 4. గావలనని. 5. నయ్యోలోకంబుల. 6. బుట్టుగ. 7. నమి. 8. విది. 9. విరహితుండెతా. 10. యఱుంగరకా. 11. పృదు. 12. ప్రది. 13. పప. 14. దీనికిముందు ''శివునురులక్షనునవనువులునసుందనువునుమనవును' అను నసంపూర్ణానర్థకవాక్యమొండు గలదు.

వెలుపలఁ గడిగిన లోపల(ఁ), గలచిత్తమలంబు వోవఁగానేర్చునె ని
చ్చలుభావశుద్ధిఁ గడుని, ర్మలమతి శివుఁగొలువవలయు మానుగ భక్తిన్.
కత్తిఁ గొని కోసి దేహము, జొత్తిల్లఁగఁ గడిగినను విశుద్ధం బగునే
రిత్తలు దక్కినశుద్ధుల్, చిత్తంబున శుద్ధి వలయు శివుఁ బూజింపన్. ౪౬౪
ఒడలఁ గలయవయవంబులు, [1]గడిగిన మఱివానిలోనఁ గడునిండిన చేఁ
దుడుగునె దేహము వెలుపల(ఁ), గడిగిన నదిచిత్తశుద్ధికారణ మగునే. ౪౬౫
అంతర్గతచిత్తంబ, త్యంతము దుష్ట మగునేని యది [2]మఱి ఘట[3]దృ
ష్టాంతగతి శుద్ధి యగునె న్ని, రంతరబహుపుణ్యతీర్థయాత్రాదులచేన్. ౪౬౬
సకలజగత్పతి యగుశివు, నికి భక్తులు [4]పేరు నాఁగ నెగడిన పుణ్యా
ధికులం దొండొకదుర్గుణ, శకలంబులు వెదకుపాపజాతులు గలరే. ౪౬౭
ఆతఁడు స్వరూపసుందరుఁ, డాతఁడె సౌభాగ్యవంతుఁ డాతఁడు గుణవి
ఖ్యాతయశోనిధి నీకుమ, హాతాత్పర్యమున భక్తుఁ డగువాఁడు శివా. ౪౬౮
ఆతఁడ జగత్పవిత్రుం, డాతఁడ [5]సంపత్సమృద్ధుఁ డాతఁడ యాహో
గ్యాతిశయాఢ్యుఁడు నీకు మ, హాతాత్పర్యమున భక్తుఁ డగువాఁడు శివా.
శివ[6]సంస్కారవిహీనుం, డవుమానవుఁ డంత్యజునకు నంత్యజుఁ డరయన్
శివసంస్కారనియుక్తుం, డవుమానవుఁ డగ్రజునకు నగ్రజుఁ డరయన్. ౪౭౦
మాలలఁ గులజులఁ జేయును, బోలఁగ శివభక్తు లైన భువి నెఱుఁగరె మా
నీలగ్రీవుఁడు గులజుల, మాలలఁగాఁ జేయు భక్తిమది లేకున్నన్. ౪౭౧
చెన్నయ మాలఁడు గాఁడే, మున్ను మహాదేవుఁ గొలిచి ముక్తుం డయ్యెన్
జన్నమున శివుని దక్షుఁడు, మన్నింపమిఁ జేసి [7]పచ్చిమాలం డయ్యెన్. ౪౭౨
వేయేమి దొల్లి ముక్తికి(ఁ), బోయిరె విద్యలు[ను]వంశములు గలవారల్
బోయయు [8]సాలీఁడును మా, కాయజహరుఁ గొలిచిముక్తిఁ గాంచిరె గాదే.
వారనియమనియమములకు, ఘోరవ్రతములకు శివుఁడు గూర్పఁడు శివనిం
దారతి విని తను విడిచిన, [9]గౌరీసతిభక్తియుక్తిఁ గనికూర్చుక్రియన్. ౪౭౪
జపములకుం దపములకును, నుపవాసంబులకుఁ గూర్పఁ [10]దుగ్రుఁడు నిందా
కుపితమతిఁ దన్ను విడిచిన, యుపమన్యుసభక్తియుక్తి కొడఁబడుపగిదిన్. ౪౭౫
కన్ను వడిఁ బుచ్చి పూన్చిన, వెన్నునిభక్తికి వరంబు వెదచల్లుక్రియన్
గన్నులు దె(అ)వకముందర, మిన్నక కూర్చున్న శివుఁడు మెచ్చునె వారిన్.

---

1. వెలుపలగడిగిన. 2. మటి. 3. దృష్టాంతర. 4. పేరుపేరునాంగ. 5. సముండ్డుడా.
6. సంసార. 7. పచ్చ. 8. సాలీనుండు. 9. గౌరిపతి. 10. దుగ్రూరుండునిందా.

తనతండ్రిఁ దునిమి భక్తిం, దనరినచండీశ్వరునకుఁ దనయెంగిలి యి
చ్చినక్రియ శివుఁ[1]డిచ్చెనె పెఱ, జనులకుఁ గేవల[2]పదాన్యజంతులకునెందుఁన్.

మన్నించుఁ బ్రీతి నాదర, [3]చెన్నయభక్తియ [4]మనమునఁ జేకొనెఁ[5]గాదే
మిన్నక యంటనిముట్టని, చెన్న(ఁ)టివ్రతములకు నేల శివుఁ డెడఁగూర్చున్.

[6]ప్రీతిమెయి వీరచోడన, భాతిగఁ గడియెత్తి వె(ఱ)చి పనుచుఁడును రజ
న్యూనతకి యని తొలఁగెనె కృప, కేతనుఁ డాపులగ మారగించెడిచోటన్.

ఉన్నతభక్తి శిరంబులు, పన్నుగ శివుఁ బూన్చి కరుణ వడసినభంగిన్
ము న్నేవిధులం గొలిచియుఁ, జన్నదశానను౦డు వడయఁజాలెనె చెపుమా.

తొల్లి శివుఁ గడనఁబలికిన, కల్లరిఁ దనతండ్రిఁ దునిమి కడుభక్తిమెయిన్
దెల్లమిగ ముక్తుఁ డయ్యెను, గొల్లఁడు గాఁడయ్య కాటకోటఁడు రుద్రా.

మును నవిసూచినకన్న, ప్పనియెంగిలి యారగించి భక్తిప్రధానం
బని కరుణించెను శంకరుఁ, డని విందుము విధులలోన నది యేవిధియో.

మ(ఱి)శివుఁడు భక్తిఁ గొడుకుం, ద(ఱి)గినచిఱుతొండనంబి దనవాఁడనుఁ[7]గా
కె(ఱు)ఁగక యేటికిఁ గారులు, మొఱిగెడునీమంత్రతంత్రములు సేకొనునే.

కడుభక్తి నంబి పిలిచిన, నొడఁబడి యేయునినభంగి నొండొకవిధులన్
నొడువులు సెప్పిన [8]వ్రేళులు, మిడిచిన శివుఁ డట్టివారి మెచ్చునె చెపుఁడా.

ఆగమచర్యల కంత, ర్యాగబహిర్యాగవిధుల కభ్యాసముహా
[9]యోగమ్ములకుం బోయెనె, భోగన్నకు శివుఁడు వలచిపోయినభంగిన్.

అధ్యాత్మజులకుఁ బె(ఱ)మూ, ర్తిధ్యానంబులకు నితరదేవార్చనకున్
విధ్యుక్తక్రియలకు సా, న్నిధ్యముగునె శివుఁడు [10]బాణునికిఁ గాక భువిన్.

నిష్ఠురభక్తి హలాయుధు, నిష్ఠకు వలచినవిధమున నీదగుకర్మా
నుష్ఠానములకు బిలబిలి, నిష్ఠలకును శివుఁడు వలచునే తలపోయన్. ౮౬౭

[11]మరి విను మొరులవిధులకుం, గురియించెనె మెచ్చి లోకగురుఁ డీశుఁడు మా
కరికాలచోడనరపతి, గురుభక్తికిఁ బసిఁడివాన గురియించుక్రియన్. ౮౬౮

[12]స్నానములకు దానములకు, మానములకు హోమములకు మదిఁ జేకొనఁడీ
శానుఁడు నమ్మినభక్తికి, మానక* ౮౬౯

1. డిచ్చిన. 2. పదాన. 3. చెన్నయ్య. 4. మనమునను౯. 5. గారే. 6. ప్రీతినై. 7. గాకెఱుంగక. 8. వేళ్లు. 9. యోగముల. 10. మాణునను. 11. మరువినువారు. 12. స్థానములకు.
* శ్రీగురవేనమో శ్రీగురవేనమస్తే గురుమూర్తిఁ ప్రథితగుణాయ । శ్రీశంభవే నమో శ్రీశంభవే నమస్తే శంభుసంచారచేతనాయ । శ్రీశ్రీజాయనమో — అని మూలమందుఁ జివరనున్నది. చివర పద్యము పూర్తిగ లేదు.

లఘు టీక.

(ఛందలియంకెలు శివతత్త్వసారమందలి కందపద్యములసంఖ్యలను దెలుపును.)

౫. నీమూర్త్యాత్ముల - శివుని యష్టమూర్తులను.

౧౪. షట్త్రింశత్పర్వోపరిగత - ముప్పదియాఱుమెట్లకుఁ బై నున్న. శైవసంప్రదాయము నందు, తత్త్వములు ౩౬. ఇవి యొకదానిపైనొకటి యుండును గనుక పర్వము (మెట్టు) లనఁబడెను. చివరది (నిర్వాణసోమ) రూపము. ౩౬ తత్త్వములు:—పృథివి, ప్రకృతి, బుద్ధి, అహంకారము, మనస్సు, శ్రోత్రము, త్వక్కు, చక్షువు, జిహ్వ, ఘ్రాణము, వాక్కు, పాణి, పాదము, పాయువు, గుహ్యము, శబ్దము, స్పర్శము, రసము, గంధము, ఆకాశము, వాయువు, వహ్ని, జలము, మాయ, కాలము, నియతి, కల, విద్య, రాగము, పురుష, సదాశివ, ఈశ్వర, శుద్ధవిద్య, రూపము.

౧౫. దీనియర్థము చింత్యము. ఈతీరున దీనియర్థము కల్పింపవచ్చును. బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశ్వర, సదాశివు లనునైదుగురిని సాధారణముగఁ బంచకర్త లనివాడుదురు. (చూడు సంఖ్యార్థనామప్రకాశిక). మొదటి యిద్దఱైన బ్రహ్మ విష్ణువులకంటెఁ దరువాతివైన రుద్ర మహేశ్వర సదాశివరూపములు మూఁడును అధికమైనవి. ఈముగ్గురే నియామకారులు, ఆదిజగత్కర్తలు, ఆద్యులు, అతిమహిమలు. మూఁడని అనుహత్తుగాఁ జెప్పినప్పుడు తత్త్వము లనియు, ముప్వురని మహత్తుగఁ జెప్పినప్పుడు దైవములనియు నన్వయించుకొనవలయును. ఇంతియకాని ముప్వురనఁగ బ్రహ్మ విష్ణు మహేశ్వరు లనఁబడు త్రిమూర్తు లని యర్థముచేసికొనుటకు వీలులేదు. ఏలయన బ్రహ్మవిష్ణువులు కర్తలు కారని ౪౯, ౫౦ పద్యములలో గ్రంథకర్తయే చెప్పియున్నాఁడు.

౨౩. i. అతద్గుణసంవిజ్ఞానబహువ్రీహిమాన్ప - మాన్పఁబడునది పాశము, గనుక ఈసామాన్యశబ్దము దానికి విశేషణముగ నుండవలయును. బద్ధపశు అనునది యిట్టి సమాస మని నాతాత్పర్యము. బద్ధాః పశవః ఏనసః అని విగ్రహము. ఇది పాశమునకు విశేషణము. లేదా ఇట్టివియే మఱి కొన్ని విశేషణముల నూహించుకొనవచ్చును.

అజ్ఞానితషష్ఠీతత్పురుషానూనసమాసము - పశూనాంపతిః పశుపతిః (షష్ఠీతత్పురుషము). పశుపతేరిదం పాశుపతం (పశుపతి + అణ్). పాశుపతవ్రతముచేత బద్ధపశుత్వవిశిష్టమైన ఐహిక పాశము తెగునని భావము.

ii. సోమనాథభాష్యము (౧౮౮ ప్రకరణము) నందుఁ గొందఱు "పశుపతి" శబ్దమునే బహువ్రీహిసమాసముగఁ జెప్పెద రది తప్పు; షష్ఠీతత్పురుషసమాసార్థమే నిజము, అని చెప్పఁబడి యున్నది. కావున, పశవః, పతయః, యస్య, అనఁగా పశువులనఁబడు నితరదేవతలే శివునికిఁ బతులు అని వైష్ణవాదులు విపరీతార్థము చేసియుందురు. దానిని షష్ఠీతత్పురుషమే మాన్పును. అని యీపద్యమున కొక యర్థము చెప్పవచ్చును.

౨౭. బ్రహ్మోక్త - వేదములలోఁ జెప్పఁబడిన.

౩౨. ప్రమితి - యథార్థజ్ఞానము.

౩౫. శబ్దంబున - ఉపనిషద్వాక్యములవలన.

౪౩. మజిగెండి - మజిమణి.

VEMANA ANDHRA BHASHA
శ్రీ వేమన
ఆంధ్ర భాషా నిలయము

౪౬. పానలు - సందేహము.

౫౪. గతశిఖాగాయత్రీయజ్ఞోపవీతనాస్తికులు - జుట్టును, గాయత్రీమంత్రమును, జందెమును వదలిననాస్తికులైనవా రని భావము. ఇది యద్వైతసన్న్యాసులను వెక్కిరించుట. లింగధారులలో సన్న్యాసులు లేరు.

౬౨. ఐశ్వర్యాద్వైతము - ఈశ్వరత్వమునకు సంబంధించిన అద్వైతము. తనకుసాటివాఁడు లేనందునఁ గలిగిన యనన్యభావము. అంతఱుఁ దాను ఈశ్వరుఁ డగుటవలనను, తనకు సమానుఁడు కాని యధికుఁడు గాని లేనందునను, ఒక్కఁడు అని చెప్పఁబడెనేకాని జీవుఁడు ఈశ్వరుఁడు ఒక్కఁడను నర్థమందు కా దని భావము.

౬౬. మాయూవాదులముందఱ - మా (శైవులైన) అ (ప్రఖ్యాతులైన) వాదులయెదుట.

౭౪. తత్త్వాధిపతీ - దీనిని 'తత్త్వాధిపతి' యని దిద్దవలయును.

౯౪. పతి - యజమానుఁడు; సన్నిభ - సమానుఁడు; అధిక - ఎక్కువైనవాఁడు.

౯౬. నివృత్త్యాదికళాపంచకము - నివృత్తి, ప్రతిష్ఠ, విద్య, శాంతి, శాంత్యతీతము అనునవి శైవులకళాపంచకము. (సంఖ్యార్థనామప్రకాశిక.)

౧౦౫. వరుసన యనలేదు - వరుస తప్పకుండ నొకరితరువాత మఱియొకరు ముక్తికిఁ బోవలయు నన్ననియమము లేదు.

౧౧౪. 'మద్భక్తశ్చ శ్వపచో' యని మూలపాఠ ముండవచ్చును. పాలకురికి సోమనాథుని చతుర్వేదసారమునందు 'శ్వపచోపి మమప్రియో' (శివపురాణము), 'శ్వపచోలింగపూజకో' (స్కాందము), 'శ్వపచోపి మునిశ్రేష్ఠో యస్తు లింగార్చనే' అనిపురాణవచనము లుదాహరింపఁబడినవి. (౭౩-వ పద్యము).

౧౧౯. భూతిశాసనసరుఁడై - 'భూతిశాసనసనుఁడై' యని యుండవలయును.

౧౨౧. అవిచారంబున - వెనుక ముందు చూడక, త్వరగ.

౧౩౩. వలచిన - సువాసనకొట్టిన.

౧౩౭. శివభక్తులనావారే - దీనిని 'శివభక్తులునావారే' అనిదిద్దవలెను.

౧౩౯. వరవుడు - దాసి.

౧౪౪. [శిష్యుఁడు] ఆదట (మొదట) [తన] గురుఁడు [తనకు] కఱపినవెరవున (విధముగ) చని (నడచుకొని, ఆచరించి), మీఁద (తరువాత) [ఆశిష్యునకు] భక్తి (శివభక్తి- ఎక్కుడుభక్తి) వేడించిన (పట్టుపడఁగా) [నతఁడు; తను (గురుపగుతనను)] గడచిచేసినన్ (భక్తియే ప్రధానముగ నెంచి గురువునాజ్ఞప్రకారము చేయక యన్యవిధముగ గొప్పభక్తుఁడై తనభక్తిని గనఁబఱిచినయెడల) అగ్గురుఁడు [ఆశిష్యునిమీఁదఁ గోపింపక తనశిష్యుఁ డంతవాఁ డాయెనని సంతోషించి] పరవశుండై భక్తుండన్నన్ మఱవవలయును.

౧౫౦. అనుదేహా - ప్రతిదేహా.

౧౬౩. వక్కండు - కృశింపఁడు, తగ్గఁడు.

౧౭౧. 'నమేభక్తాః ప్రణశ్యంతి' యనఁగ - దీనినిట్లు దిద్దవలెను. "నమేభక్తః ప్రణశ్యతి' యనఁగ."

౧౬౭. "బత్తళి" యనుకర్ణాటశబ్దము లేకుండ నీపద్యము నిట్లు దిద్దవచ్చును. క. క్షుత్తృష్ణాది[సమస్త]వి। పత్తులు జలతపన[శీత]బాధాది. ఇత్యాది.

౧౮౮. పుచ్చిన - పెఱికిన.

౧౯౪. శ్వపచునకుఁ గీడు=శ్వపచునకుఁ గ్రిందివాఁడు, మాలవానికంటెఁ దక్కువవాఁడు.

౧౯౫. పలమెత్తు ప్రత్తికిఁ గుల మంతయు నమ్ముడుపోయినకథ యేశైవపురాణమందైనను గలదేమో. పెరియపురాణములో - నొక భక్తుని కౌపీనముతో రాజు వైశ్వర్యమును గుటుంబమును నెత్తూఁగలేకపోయె నని కథ కలదు. దీనికి దాని కేమైన సంబంధము గలదా.

౧౯౬. ప్రువ్వులు = పురుగులు.

౧౯౮. కొన్నిటినాళ్లల్ - కొన్నినాళ్లు మట్టుకు. స్వల్పకాలమువఱకే యని భావము. మెతయలక్రియ "మెఱియలక్రియ" నని దిద్దుకొనవలయును. మెఱియ యనఁగా గుఱ్ఱాయి. దినవారములు చేయునపు డొక ఱాతియందుఁ బ్రేతనారోపించి దానిమీఁద నీళ్లు పోసి పువ్వులు దర్భలు మొదలయినవివేసి, దానికే పిండములు పెట్టెదరు. ఆరాతివైభవము పదిదినములే. పిదప నుండదు. మీసముమీఁది మెరుకుల మెరపుల్ - ఎట్లు క్షణభంగురములో - కొంచెముకాలము మీసముమీఁద నుండి తరువాత భోజనముచేసినవాఁడు ముఖము కడుగఁగనే జాఱిపోవునట్లే శివునికృపలేని వైభవము లని భావము. ఇందు దృష్టాంతములు రెండు.

౧౯౯. పుట్టననిచచ్చిచాననిపుట్టెడు = పుట్టినవి పుట్టినట్టుగనె లెక్క లేకుండఁ జచ్చుచున్నటువంటివి యని యర్థము స్ఫురించుచున్నది. ఈప్రయోగము చింత్యము. పుట్టనని చచ్చి, చానని పుట్టెడు - పురుగులు చచ్చునపుడు మరలఁ బుట్ట నని యనుకొనును. పుట్టునప్పుడు చావ నని తలఁచును. అనఁగాఁ బురుగులకు బ్రదికియున్నపుడు తమకొక్కప్పుడు తప్పక చావు గల దన్న జ్ఞానముండదు. చచ్చునపుడు పునర్జన్మ మున్నదను జ్ఞాన ముండదు. ఇట్లువి యేవిధమైన జ్ఞానము లేక మరలమరలఁ బుట్టుచుఁ జచ్చుచు నుండును. అట్లే శివభక్తిలేని మనుజులు మరల మరల జన్మమెత్తుచు ముక్తికి దూరముగ నుందురు.

పుట్టుఁగని చచ్చి, చాఁగని పుట్టెడు - అనికాని, పుట్టఁగనెచచ్చి, చాఁగనెపుట్టి - అనికాని దిద్దవచ్చును. పుట్టిన కొలఁదికాలముననె చచ్చి చచ్చినకొలఁదికాలముననె పుట్టు నని యర్థము.

౨౦౦. రాజులు రట్టళ్లు = రాజులు రెడ్లు. 'రట్టడి'పదమునకు వాఙ్మయమునందుఁ బ్రచారము లేకపోయినను శాసనములలో నీశబ్దము విశేషముగఁ గానఁబడుచున్నది. రట్టడి, రడ్డి, రెడ్డి యని యీపదముయొక్క రూపవికాస మని తోఁచుచున్నది.

౨౦౨. మంత్రేయేనిక్ = బ్రతుకందలఁచితి రేని. మనుధాతువు.

౨౦౪. ఆలరి = దుశ్శీలుఁడు.

౨౧౦. జటిలాత్ముఁడు ధరియించు గోత్రము నెల్లం = ఇది తాటాకుగ్రంథములోనిపాఠము. జటిలాత్ముఁ డుద్ధరించు గోత్రము నెల్లం' అని యుండవలెను.

౨౧౫. అతగుల్ (బలహీనులు). శివుని కవిలియక్ (కవిలెకట్టును) ఎక్కుదురయ్యా - అని నాల్గవపాదమున కన్వయము.

౨౧౭. మహేశ్వనిర్మాల్యో - "మహేశ్వరనిర్మాల్యో" అని యుండవలయును.

౨౨౮. స్వార్థ పరార్థ శివార్చన - ధనము తీసికొని గుళ్లలోఁ బూజారులు చేయుపూజ పరార్థశివార్చనము.

౨౨౯. దీనిఁజే - అనఁగ ౨౨౮-వ ౨౨౭-వ పద్యములలోఁ జెప్పఁబడిన విషయమును.

౨౨౯. ఒక్క గురువుచే శైవదీక్షఁ బొందినవా రందఱును నతని కుమారులవంటివారు; కావున శివపూజాదిశైవకృతులందు (కార్యములందు) వా రందఱును సోదరులు; ఆగురువునకు నౌరసపుత్త్రుఁడు కలఁడేని యాతఁడు శైవదీక్ష నొందనిది గురుపుత్త్రుఁ డయినంతమాత్రమున నితరదీక్షితులతో సమానుఁడు కాఁడు. సమానుఁ డై శివపూజాదిశైవకార్యములు చేయుటకు నాతఁడు దీక్షపొందవలసియుండును. అని దీనిభావము తోఁచుచున్నది.

౨౩౨. పురుషేచ్ఛకు - పురుషుని యిచ్ఛకు ననుకూలముగ.

౨౮౩. ఎయిదఁడు - పొందలేఁడు.

౨౯౦. బడరుఁడు - సందర్భమువలన నీపదమునకు దేవుఁడు లేక శివుఁ డని యర్థము స్ఫురించుచున్నది. నన్నెచోడుని కుమారసంభవమునందు నీశబ్దము గానవచ్చుచున్నది.

"క. తొడవులు చివికిన యెమ్ములు। గుడిముట్టు గపాల మిల్లు గుడిముడి యెద్దు। ఒక్కడు గట్టువలువుఁ దోలగు। బడరునకై నవయ నేమిప్రాశయము వచ్చెఁ." (ఆ. ౭. ౭౦.) సందర్భమునుబట్టి చూడఁగా శివతత్త్వసార పద్యమునందువలెనే యిచ్చటను 'బడరుఁడు' అను పదమునకు దేవుఁడు, శివుఁడు నను నర్థము సరిపోవుచున్నది. శ్రీయుత రామకృష్ణకవిగా రీపదమునకు "దరిద్రుఁడు" అనియర్థము వ్రాసినారు. అందు కేయాధారమును గనఁబడదు. శివతత్త్వసార మందలి యీ పద్యమందును గుమారసంభవమునందలి పై పద్యమునందును శివుఁడు అను నర్థమున బడరుఁడు శబ్దము సరిపోవుచున్నందున ౧౦-౧౧-వ శతాబ్దములందు, ఈ యర్థమునందే యీ పదము వాడఁబడుచుండెనని తోఁచుచున్నది. శాసనములందును భటార పదమొకటి శివుఁడను నర్థమందుఁ గానవచ్చుచున్నది. అఱవమునందు "పడారన్" అనుపదము పాములవాఁడు, పాములను వశపఱచుకొనువాఁడు నను నర్థమం దున్నది. అందుండియే యీపదము పుట్టినదేమో.

౨౯౯. ఇందు 'అనాఁడు' అనునర్థమునందు 'అన్నఁడు' అనురూపము వాడఁబడినది. ఈ రూప మిప్పటివ్యవహారభాషయందుఁ గలదు. కాని, గ్రాంథికభాషలోఁ గానరాదు. ఏనాఁడు ఎన్నఁడు ననురూపములు కలవు గాని 'అనాఁటికి అన్నఁడు, ఈనాఁటికి' ఇన్నఁడు నను రూపములు కానరావు.

ఈపద్యమున కిట్లన్వయము చేసికొనవలయును. [శివ!] [భక్తుఁడు] నిన్నెఱుఁగుచుఁ దన్నెఱుఁగని యన్నఁడు శివయోగమున్నఁ డనఁబడు; శివా! నిన్నును దన్నును నెఱింగెడి యన్నఁడు యోగమున్నఁ డనఁబడును; లేదా యన్యార్థమున "శివయోగమున్నఁ డనఁబడుఁడు" అని సవరింపవచ్చును.—[illegible] సోమనాథుని చెన్నమల్లు సీసములలోని యీ క్రిందిపద్యము చూడఁదగును.

సీ. నిన్ను కర్త వటన్న సిద్ధ్యంబు [illegible], [illegible] నన్ను సుధాకర జ్ఞానగమ్యుఁడు
[illegible] సందు [illegible] యప్పుడు

నిన్ను సేవింగిన నెట్టన శరణుండు, తన్ను సేవింగినఁ దాఘసుండు
నీవు తా నన్నను నిజము లింగైక్యుఁడు, తాను నీ వన్న నద్వైతవాది
కానఁ గాయకర్మగతిమతిశుద్ధ మై, తన్యభావములను దన్ను మఱచి
లింగగతిఁ జరించు లింగ లింగైక్యులఁ, జేర్పవయ్య నన్నుఁ జెన్నమల్లు.

౨౭౦. అష్టాంగయోగము ప్రసిద్ధమె. షడంగయోగము పాశుపతులకు విశేషము. పాశుపతసూత్రమునం దిట్లు చెప్పఁబడి యున్నది:—'హసిత, గీత, నృత్య, హుడుక్కార, నమస్కార, జప్య, షడంగోపహారేణ ఉపతిష్ఠేత' (సర్వదర్శనసంగ్రహము, నకులీశదర్శనము).

౨౭౧. శివయోగాఖ్యులే - అని దిద్దవలయును.

౨౮౪. పశుసంతతి - పశుత్వమునకు సంబంధించిన సంతతి; శైవులు కానిసంతానము. శైవగురువులసొత్తు వారిపుత్రులలో శైవు లైనవారికిఁ జెందవలయునే గాని శైవులుకానికొమాళ్లకుఁ జెందఁగూడ దను భావము గానవచ్చుచున్నది.

౨౯౫. పాదలి - అధముఁడు. ఈశబ్దము శబ్దరత్నాకరమున 'పాదలి' యని యున్నది. అందుకుఁ బ్రమాణము గౌరనరచితనవనాథోపాఖ్యానమునందలి "పాపపు విప్రుని పనికిఁ గామున్న, తాపికాఁ డైనపాదలిమంచవడీఁడు" (భా. 3.) అను ద్విపద యీఁబడినది. కాని యిందలి 'లి'కారము ప్రాసస్థానమందుఁ గాని యతిస్థానమందుఁగాని లేదు. శివతత్త్వసార మందలి పద్యమున 'టి' కారము ప్రాసస్థానమునం దున్నది. కావున 'పాదటి' రూపమే సాధు వని యెంచవలయును.

౨౯౩. ముద్దటు లడచిన - పిడుకలు చఱచిన, పెండ్రుకలు వాదికొనిన - చిప్పదీసికొన్న.

౨౯౪. అతకడచిన - అతిక్రమించిన, అగౌరవించిన; ఈయర్థమందె 'అతకరించు' అను ధాతువు కలదు.

౩౧౧. తారాజ్యేష్ఠుని - నక్షత్రములలో శ్రేష్ఠుని.

౩౨౦. నిర్వృతికి - సుఖమునకు.

౩౨౨. సమసుప్తినాథ-కల్పాంతరమం దందఱును బోయెడు నిద్ర సమసుప్తి, దానికధిపతి.

౩౪౧. ప్రేయక్ - ప్రేయుక్ అనిదిద్దవలయును.

౩౪౬. జతలు - దీనిని 'జతులు' అని దిద్దవలయును. జతి, గతి యనునవి నాట్యసంగీతశాస్త్రములలోని పదములు "జతి" యనఁగా నాట్యయోగ్యతగల శబ్దసంతతి. (శబ్దరత్నాకరము) ఇది సంస్కృత యతిశబ్దమునుండి పుట్టినది. 'యతి' యనఁగా వాద్యాంగప్రబంధవిశేషము. 'గతి' యొక గమనవిశేషము.

౩౭౬. నావె - అనవె.

౪౦౨. అతిమెల్పడ - అఱుమెల్పడ ననిదిద్ది మెడమీఁదినుండి పడునట్లుగా నని యర్థము చేసికొనవచ్చును.

౪౧౪. 'దీర్ఘా' యని - దీర్ఘాయు అని. ఇచ్చటి యనుకరణసంబంధమైన యుత్వసంధి చింత్యము. లేదా, 'దీర్ఘా' యనునది పెద్దసంస్కృతవాక్యమందలి మొదటి రెండక్షరములే యని తలఁపవలయును.

౮౩౬. బెజ్జమహాదేవి - ఈమెనామ మీరూపముతోనే పెక్కు శైవగ్రంథములలోఁ గాన వచ్చును. “మఱియును విను బెజ్జమహాదేవి యనఁగఁ । గఱకంఠశ్రీపావకమలాంతరంగ” (బసవపురాణము ఆ. 3.)

౮౩౧-౩౨. పొసపోశై బండారువు బసవన - పొసపోఁని బండారువు బసవన - ఈరెండు చోట్లులను 'పొసపరి యాబండారువు బసవన' యని యుండవలయునేమో. 'పొసపరి' అనఁగాఁ బట్టుపట్టి, ప్రతినచేసి యని సందర్భమును బట్టి యర్థ మిచ్చుచున్నది. బసవపురాణమునందు నీ పద ప్రయోగము గలదు. “పొసపరి పూన్కిసరోవ్యగలఁ దనిరి । భసితం బలంచని పాతకులార [ఆ. ౫.] “బసవయ్య యంత్రము లన్నుటఁ జేసి । పొసపరి మాతోడఁ బోరుచున్నారు” [ఆ. ౨.]

ద్వి. దేవరదాసయ్య భావజాంతకుఁడు, శైవంబునను జైనలోకంబునూకె
పొసపరివట్టిల్లుపొట్లు చెన్నయును, పసతులేఁబ్బార్యను ప్రత్యక్షపించె.

పండితారాధ్య. వా. ప్ర. పుట ౨౦౯.

౮౩౧ లో “బొసహోశై” యని మూలములో నున్నది.

౮౫౧. దీనియర్థము చింత్యము.

---

౩౫. తోఁచుచుండు - తోఁచుచుండె నని సవరింపవలయును.

౪౯. భువనభిన్నభావ - భువిని భిన్నభావ అని సవరింపవచ్చును.

౭౭. హరునికివి - హర నీకివి యనఁదగును.